శ్రీహయగ్రీవాయనమః.

శ్రీరామాయణభారతకథాద్వయసారాంశమగుటం జేసితదుభయగ్రంథ
పఠనాదిఫలప్రదాయకంబును-సంస్కృతాంధ్రపదగుంభితమగుటవలనతదు
భయభాషావ్యుత్పత్తికిముఖ్యసాధకంబును- సంస్కృతాంధ్రపండితజనానందా
నుసంధాయకంబునునత్యంతచమత్కారపదలాలిత్యరసాలంకారాదిశోభితంబునునగునట్లు-
శ్రీమత్సకలకవివర్యాంగీకార్యకవిత్వవైభవపింగళియమరయార్యతనూభవసూరయనామధేయ
కవిచూడామణిచేతరచియింపఁబడిన
రాఘవపాండవీయమనెడునీయాంధ్రశ్లేషకావ్యము

నందవరవంశమౌక్తికీభూతముద్దరాజగణపయామాత్యపెదరామపండితవిరచిత
రాఘవపాండవీయాదర్శాఖ్యానవ్యాఖ్యానసహితంబుగ
శ్రీభారద్వాజకులాబ్ధిచంద్రరామకృష్ణమాచార్యసాహాయ్యప్రవర్ధమానప్రమోదుండును
శ్రీహయగ్రీవభగవచ్చరణసేవాసమాసాదిత
మనీషాసమాలోచితసంస్కృతాంధ్రగ్రంథతత్త్వార్థుండునునగు
సరస్వతి-తిరువేంగడాచార్యులచేత
లేఖకప్రమాదాదిజనితదోషంబులులేకుండునట్లుపరిష్కరింపఁబడి

వ్యాఖ్యానమందలిమూలపదమునకుముందు(§)వ్యాఖ్యానపదమునకుముందు (-)తాత్పర్యావబో
ధకవాక్యములకుముందు(•)వ్యాకరణాదివిషయములకుబ్రాకెట్ల (❖) నిఘంటువులకుముందు
(ని)నిఘంటుశ్లోకాదులతుదలయందు(❖)అమర-విశ్వ-రత్నమాలా-వైజయంత్యాదినిఘం
టుశ్లోకములతుదయందు(అ-వి-ర-వై) రామాయణార్థమునకుముందు(రా)
భారతార్థమునకుముందు(భా)ఇత్యాదిచిహ్నములతోఁజేర్చి
చెన్నపట్టణపుచాకలపేటతిరువట్టూరుసత్రంబునలా౨౨- సంఖ్యగలగృహమందుంచఁబడియున్న-
సరస్వతీనిలయమనెడుస్వకీయముద్రాక్షరశాలయందు
అచ్చుకూర్పించి
పింగళనామసం॥ భాద్రపదశుద్ధసప్తమీబుధవారంబునఁబ్రకటింపఁబడెను
౧౮౫౭సం॥ ఆగష్టునెల౨౬ తేది



శ్రీహయగ్రీవాయనమః.



రాఘవపాండవీయము-సవ్యాఖ్యానము.



అవతరణిక.

మూ-౧-శా. శ్రీతోఁబుట్టిసుధామధుద్రవముతోఁజెన్నొందుపుష్పంబుశో। భాతారుణ్యమెలర్పఁ
గాముడుచుపంపాహేమకూటాశ్రయఖ్యాతబ్రహ్మముఁబ్రోచుఁగావుతవిరూపాక్షా
హ్వయంబాకువీ।టితిమ్మప్రభువేంకటాద్రిహృదయాటీకంబులోకంబులన్॥

వ్యాఖ్యానకర్త రచియించినపద్యములు.

శా॥ శ్రీలీలాజలజంబుఁజేకొనిదరస్మేరాస్యఁడైగోపికా।జాలంబచ్యుతవార్ధిఁదేలఁగనిజేచ్ఛన్నైజసౌందర్యధు।ర్యాలోకద్యుతిధారతన్మకుళనవ్యాకోచతస్సేయుగో।పాలస్వామిమనోహరాకృతిమదిన్భావించిసేవించెదన్॥ చ॥ అమరయసూరయార్యరచితాంచితరాఘవపాండవీయకా।వ్యమహితమాధురీమదుభయార్థవిబోధికటీకఁజేసెదం।గమలనివాసినీచరణకాంచననూపురశింజితార్భటి।న్సమమతిసంస్కృతాంధ్రకృతిసాధనలక్షణలక్షితంబుగన్॥

టీక§శ్రీతోన్-లక్ష్మితోడ§పుట్టి-జనించి§సుధామధుద్రవముతోన్-సుధా-అమృతమనెడి§మధు-పూఁదేనెయొక్క§ద్రవముతోన్-తడితోడ§చెన్నొందుపుష్పంబు§చెన్నొందు-ప్రకాశించునట్టి§పుష్పంబు-పువ్వును§శోభాతారుణ్యము-తరుణకాంతి§ఎలర్పఁగాన్-ఒప్పఁగా§ముడుచుపంపాహేమకూటాశ్రయఖ్యాతబ్రహ్మము-ముడుచు-జడలయందుఁదాల్చుకొన్నట్టి§పంపా-పంపాసరస్తీరమందున్న§హేమకూట-హేమకూటపర్వతమనెడు§ఆశ్రయ-ఉనికియందు§ఖ్యాత-పేర్కొనిన§బ్రహ్మము-కర్త. అనఁగాబాలచంద్రునిశిరమునందుఁదాల్చినదనిభావము§విరూపాక్షాహ్వయంబు-విరూపాక్షనామముగలది§ఆకువీటితిమ్మప్రభు-ఆకువీటి-ఆకువీడనుపత్తనమునకుఱేఁడైన§తిమ్మప్రభు-తిమ్మరాజుకొమరుఁడయిన§వేంకటాద్రి-పెదవేంకటాద్రిప్రభువుయొక్క§హృదయ-ఉల్లమునందు§ఆటీకంబు-వర్తించునది. బ్రహ్మశబ్దమునకువిశేషణములు§లోకంబులన్-జనకోటులను§ప్రోచుఁగావుతన్-రక్షించుఁగాత.

౨-శా. శ్రీచన్గొండలురెండునండగొనివాసింజేర్చుచున్భక్తిసా।మీచీన్యామలపెద్దవేంక
టనృపోన్మీలన్మనశ్చాతక।వ్యాచిక్రీంసకుఁగైవసంబయిసదోదంచత్కృపావృష్టిస।
ధ్రీచీనంబగుకృష్ణమేఘముజగత్ప్రీతింగడుంజేయాతన్

§శ్రీ-లక్ష్మీదేవియొక్క§చన్గొండలు-స్తనములనెడుపర్వతములను§రెండున్-రెంటిని§అండగొని-ఆశ్రయించి§వాసిన్-ఆధిక్యముచేత§పేర్చుచున్-ప్రసిద్ధికెక్కుచు§భక్తి-భక్తియొక్క§సామీచీన్య-కొమరుచేత. అనఁగానిష్కలంకభక్తిచేననుట§అమల-పవిత్రుఁడయిన§పెదవేంకటనృప-పెద్దవేంకటాద్రిప్రభువుయొక్క§ఉన్మీలత్-వికాసముపొందుచున్న§మనః-డెందమనెడి§చాతక-వానకోయిలయొక్క§వ్యాచిక్రీంసకున్-గమనేచ్ఛకు. అనఁగానుదకమునుగోరిసంచరించుటకు§కైవసంబయి-అధీనమ్మై§సదా-ఎల్లప్పుడు§ఉదంచత్-అడరుచున్న§కృపా-దయారసమనెడి§వృష్టి-వర్షము

తోడ§సధ్రీచీనంబగు-కూడివర్తించునట్టి§కృష్ణమేఘము-కృష్ణుఁడనుకార్మొయిలు. శ్లిష్టరూపకము§జగత్-లోకముయొక్క-§ప్రీతిన్-ఇష్టమును§కడున్-మిక్కిలి§చేయుతన్-ఒనర్చుఁగాత.

౩ - శా. లోకత్రాణరతిందదాదిమమహీలోకప్రవేశోత్కభా। షాక్లిప్తప్రథమద్వితీయప
దగుంజన్మంజుమంజీరగ। ర్గాకల్పామలరామభారతకథాసర్గంబులన్నిర్మించు వా। ల్మీకి
వ్యాసులఁగొల్చెదందదుభయశ్లేషార్థసంసిద్ధికిన్॥

§లోకత్రాణరతిన్-లోక-జనులయొక్క§త్రాణ-ప్రోపునందుఁగల§రతిన్-ఆశచేత. ఇదివాల్మీకివ్యాసులయందన్వయము§తత్-ఆట్టి§ఆదిమ-తొలుతటిదైన. ఇది ప్రవేశమునకు విశేషణము§మహీలోక-భూలోకముఁగూర్చి§ప్రవేశ-చొచ్చుటయందు§ఉత్క-ఉత్సాహముగల§భాషా-సరస్వతీదేవిచేత§క్లిప్త-తొడుగఁబడినవియైన§ప్రథమద్వితీయ-కుడియెడమలైన§పద-పాదములయందు§గుంజత్-అవ్యక్తముగ మ్రోయుచున్న§మంజు-వినసొంపైన§మంజీర-అందెలయొక్క§గర్గాకల్ప-రొదతోడఁగించిదూనసమానములయిన§అమల-స్వచ్ఛములయిన§రామ-రామునియొక్క§భారత-భగతవంశపురాజులయొక్క-యు§కథా-చరిత్రములయొక్క. అనఁగా రామాయణభారతములనుట§సర్గంబులన్-నిర్మాణములచేత§నిర్మించు-పేర్చునట్టి§వాల్మీకివ్యాసులన్-వాల్మీకిమునివ్యాసమునులను§తదుభయ-ఆరామాయణభారతముల రెంటియొక్క§శ్లేషార్థ-కూడికయగునర్థముయొక్క§సంసిద్ధికిన్-నెఱవేరుటకొఱకు§కొలిచెదన్-సేవించెదను

౪ - ఉ. ఏయెడనర్థగౌరవసమృద్ధియుశబ్దవిశుద్ధియుంచిరం। బై యనవద్యతం బరఁగనంధ్రవచ
స్థ్సితిభారతంబురా।మాయణమున్రచించినమహాత్ములనాత్మఁదలంచెదన్జగ। ద్గేయు
లనన్నపార్యునిఁదిక్కసుధీమణినెఱ్ఱసత్కవిన్॥

§ఏయెడన్-ఎల్లెడలను§అర్థ-శబ్దార్థములయొక్క§గౌరవసమృద్ధియున్-గురుత్వాతిశయమును§శబ్ద-పదములయొక్క§విశుద్ధియున్-సౌష్ఠవమును§చిరంబై-స్థిరమై§అనవద్యతన్-నిర్దుష్టమగుటచేత§పరఁగన్-ఒప్పునట్లుగా§అంధ్రవచః-తెనుఁగుపదములయొక్క§స్థితిన్-ఉనికిచేత. అనఁగాఁ దెనుఁగుననుట§భారతంబు-భారతమును-రామాయణమున్-రామాయణమును§రచించిన-ఒనర్చిన§మహాత్ములన్-పూజ్యులయిన§జగద్గేయులన్-లోకస్తుత్యులయిన§నన్నపార్యునిన్-నన్నయభట్టారకుని§తిక్కసుధీమణిన్-తిక్కనకవిని§ఎఱ్ఱసత్కవిన్-ఎఱ్ఱాప్రెగడను. ఈముగ్వురిని§ఆత్మన్-హృదయమునందు§తలంచెదన్-ధ్యానించెదను. ఉత్తరరామాయణమును రామాయణమును జేసినవారు తిక్కనెఱ్ఱాప్రెగడలు.

౫ - క. ఈవిధినభీష్టసిద్ధికి। దైవతకవినుతియొనర్చితప్పొప్పమదిన్। భావిం
చి దిద్దకుండను। దేవానాంప్రియులమ్రొక్కి తెలతుఁగుకవులన్॥

§ఈవిధిన్-ఈక్రమమున§అభీష్టసిద్ధికిన్-నాకోర్కి నెఱవేరుటకు§దైవత-దేవతలయొక్క-యు§కవి-కవులయొక్క-యు§నుతి-స్తోత్రమును§ఒనర్చి-కావించి§తప్పు-దోషమును§ఒప్పు-నిర్దోషమును§మదిన్-తమహృదయములందు-భావించి-ఎంచి§దిద్దకుండన్-సరిపఱుపకుండునట్లు§దేవానాంప్రియులన్-మూర్ఖులకు§మ్రొక్కి-నమస్కరించి§సుకవులన్-మవ్క-వులకు§తెలతున్-నమస్కారము చేతును

౬ - వ. అనికుకవులొకనిమిత్తంబునం బ్రార్థనీయులగుటంజేసితత్ప్రార్థనంబునుంగొంత
నడపినవాఁడనై యెద్దియేనియు నొక్క భవ్యకావ్యంబు నవ్యప్రకారంబున రచి
యించుటకు నుదంచితకుతూహలుండనైయుండు సమయంబున

§అని-ఇటని§కుకవులు-కుత్సితకవులు§ఒకనిమిత్తంబునన్-ఒక కారణముచేత§ప్రార్థనీయులగుటం జేసి-కొనియాడఁదగినవారగుటచేత§తత్-ఆకుకవులయొక్క§ప్రార్థనంబును-వేఁడికోలును§కొంత-కొంచెము§నడపినవాఁడనై-ప్రవర్తిలఁజేసినవాఁడనై§ఎద్దియేనియు-దేనినైన§ఒక్క భవ్యకావ్యంబు-ఒక మనోజ్ఞమైన ప్రబంధమును§నవ్యప్రకారంబున-వింతతెఱంగున§రచియించుటకు-ఒనర్చుటకు§ఉదంచితకుతూహలుండనై-సోత్సుకుండనై§ఉండుసమయంబున-ఉన్నవే

ళి § ఈమీఁదనొకటరెండుపద్యములువిడఁబడియవిప్రత్యంతరములయందునుగానఁబడమిచేనిటఁజేర్పఁబడినవయ్యెగాని తానఁగథాసందర్భము తప్పినదిగాదు. . . . .

౭. సీ. ఏమహీవరుతాతయిమ్మభూవరుఁడుసత్కీర్తిగంగాజన్మకృతిమహాద్రి। యేవిభుతండ్రి నానావిధపౌరుషస్థిర
వృత్తిమీసాలతిమ్మశౌరి। యేనృపోత్తముతల్లిమానితపరమసాధ్వీగుణంబులప్రోఁకతిమ్మమాంబ। యేధీరుననుజన్ము
లిద్ధదానత్యాగభద్రుండుచినవేంకటాద్రినృపుఁడు। ఘనులువేంకటరాయవేంకటవరదులు। ననఁబ్రసిద్ధు
లుముగురట్టియాకువీటి। పురవరాంకుండు త్రిభువనపూర్ణకీర్తి। యతులతేజుండు పెదవేంకటాద్రివిభుఁడు॥

§ ఏమహీవరు - ఏభూపతియొక్క § తాత-పితామహుఁడు§ సత్కీర్తి-మంచియశమనెడు§ గంగా- ప్రాయేటియొక్క§ జన్మ-పుట్టువుయొక్క§ కృతి- ఒనర్పునకు§ మహాద్రి-గట్టులఱేఁడైన§ ఇమ్మభూవరుఁడు-ఇమ్మరాజో§ ఏవిభు-ఏప్రభువుయొక్క§ తండ్రి-జనకుఁడు§ నానావిధ- పెక్కుభంగులయిన§ పౌరుష- మగఁటిమిలచేత§ స్థిర-తిరమైన§ వృత్తి- వ్యాపారముగల§ మీసాలతిమ్మశౌరి-మీసాలతిమ్మరాజో§ ఏనృపోత్తము-ఏరాజశ్రేష్ఠునియొక్క§ తల్లి-జనని§ మానిత-మన్నింపఁబడిన§ పరమ- శ్రేష్ఠములైన§ సాధ్వీగుణంబుల-పాతివ్రత్యగుణములకు§ ప్రోఁక-రాసియయిన§ తిమ్మమాంబ-తిమ్మాంబయో§ ఏధీరు-ఏధృతిమంతునియొక్క§ అనుజన్ములు-తమ్ములు§ ఇద్ధ-ప్రకాశింపఁబడిన§ దాన - త్యాగముచేతను§ త్యాగ-త్యాగభావముచేతను. అనఁగాఁబరిపాలనాదులనుట§ భద్రుండు-మంగళకరుఁడైన § చినవేంకటాద్రినృపుఁడు-చిన్నవేంకటాద్రిరాజును§ ఘనులు-అధికులయిన§ వేంకటరాయ- వేంకటరాయనృపుఁడును§ వేంకటవరద-వేంకటవరదప్రభువును§ అనన్- అనఁగా§ ప్రసిద్ధులు-ఖ్యాతికెక్కినవారు§ ముగురు-ఈముగ్గురో§ అట్టి-అటువంటి§ ఆకువీటి - ఆకువీడను§ పుర-పట్టణమునకు§ వర-ఱేఁడనెడు§ అంకుండు-చిహ్నముగలవాఁడు§ త్రిభువన-ముల్లోకములయందు§ పూర్ణ-నిండిన§ కీర్తి-యశముగలవాఁడు§ అతుల-ఈడులేని§ తేజుండు-పరాక్రమముగలవాఁడు§ పెదవేంకటాద్రివిభుఁడు-పెదవేంకటాద్రిరాజు

౮-వ. నిజాస్థానంబునసంగీతసాహిత్యాదివివిధవిద్యాప్రసంగంబులం బ్రవర్తిల్లుచు

§ నిజ-తనయొక్క § ఆస్థానంబునన్-కొలువుకూటమునందు § సంగీత-గానము § సాహితీ- సాహిత్యము § ఆది- మొదలుగాఁగల § వివిధ - అనేకవిధములయిన § విద్యా - విద్యలయొక్క § ప్రసంగంబులన్ - ప్రసక్తుల చేత § ప్రవర్తిల్లుచున్ -ఉన్నవాఁడగుచు

౯-సీ. శోభితాపస్తంబసూత్రు గౌతమగోత్రు సుచరిత్రుఁ బింగళిసూరసుకవిపౌత్రు నన్నపరతిభావనదౌహిత్రు న
మరధీమణికినబ్బమకుఁబుత్రు। ననుజన్ములైనట్టియమలనమెఱనార్యులతిభక్తి సేయఁగనలరువాని। సత్కావ్య
రచనావిశారదుండగువానిసూరననామవిశ్రుతునినన్నుఁ। బ్రియముసంధిలంగఁబిలిపించిబహువస్త్ర।భూ
షణాదిదానములఁగరంబు।సంతసంబొనర్చి యెంతయుగారవ। మెసఁగమధురఫణితినిట్టులనియె।❋❋❋❋

§ శోభిత - ప్రకాశింపఁబడిన. ప్రసిద్ధినొందినదనుట § ఆపస్తంబసూత్రున్-ఆపస్తంబమనుసూత్రముగలవాని § గౌతమగోత్రున్- గౌతములగోత్రముగలవాని§ సుచరిత్రున్-మంచినడకగలవాని § పింగళిసూరసుకవిపౌత్రున్-పింగళిసూరనకవియొక్కమనమఁడైనవాని § నన్నపరతిభావన § నన్నపరతిభావనలకు § దౌహిత్రున్- కూఁతురికొడుకైనవాని § అమరధీమణికిన్-అమరయకవికిని § అబ్బమకున్-అబ్బమ్మకును§ పుత్రున్- తనయుఁడైనవాని§ అనుజన్ములైనట్టి-తమ్ములైన § అమలనమెఱనార్యులు- అమలనమెఱ్ఱనకవులు § భక్తిసేయఁగన్-భక్తియొనర్పఁగా § అలరువానిన్- ఒప్పెడువాని.మహిమఁజెందువానిననుట § సత్కావ్య-మంచికావ్యములయొక్క. అనఁగాదోషరహితములైరసాదిప్రయుక్తములైనవియనుట § రచనా-కూర్పునందు § విశారదుండగువానిన్-నేర్పరియైనవాని § సూరననామ- సూరనయనుపేర § విశ్రుతునిన్- ప్రసిద్ధికెక్కినవాని . నన్నున్-నను § క్రిందటివెల్లదీనికివిశేషణములు § ప్రియము- ప్రీతి § సంధిలంగన్-తనరఁగా § పిలిపించి-పిలువనంపి § బహు-అనేకములైన § వస్త్ర -చేలములు§ భూషణ-సొమ్ములు § ఆది- ఇవిమొదలుగాఁగలవానియొక్క § దానములన్-ఈవులచేత § కరంబు-మిక్కిలి § సంతసంబొనర్చి-సంతోషపెట్టి§ ఎం

తయున్-చాల § గౌరవమెనఁగన్-ఘనతమీఱఁగా § మధురఫణితిన్ - ఇంపగు తెఱఁగున § ఇట్టులు-ఈమీఁదఁ జెప్పఁబో యెడి ప్రకారమున § అనిర్యేన్-పల్కెను . . . .

౧౦-శా, రెండర్థంబులపద్య మొక్కటియు నిర్మింపంగ శక్యంబుగా। కుండుం దద్గతిఁ గావ్య మెల్లన
గు నేనో హోయనం జేయదే । పాండిత్యంబుననందునుం దెనుఁగుకబ్బం బద్భుతం
బందు న్దక్షుం డెవ్వఁడిల రామభారతకథ ల్జోడింప భాషాకృతిన్ ❖❖❖❖❖❖

§ రెండర్థంబులపద్యము-ద్వ్యర్థియగుపద్యము § ఒక్కటియున్-ఒండేనియు § నిర్మింపంగన్-కూర్చుటకు § శక్యం బుగాకుండున్ - తరముగాకుండును . అట్లుండఁగా § తద్గతి - ఆరెండర్థములుగలపద్యముచొప్పున § కావ్యమెల్లనగునే ని-ఒక ప్రబంధము కడముట్ట నిర్మితమాయెనేని . ఆకావ్యమనుట సిద్ధార్థము-అది యుకర్త § ఓహో యనం జేయదే - ఆశ్చర్యపడి మెచ్చుకొనునట్లు చేయఁజాలదా § పాండిత్యంబుననందును- రెండర్థములకావ్యమును జేయునట్టి యానేర్పునందును § తెనుఁగుకబ్బంబు-ఆంధ్రకావ్యము. అనఁగా నాంధ్రకావ్యముచేతననుట § అద్భుతంబందు - అగుదండుగు . పెద్దలనికర్త § భాషాకృతిన్-వాగ్రూపమున* కావ్యస్వరూపముగననుట § రామభారతకథల్ - రామాయణభారతములను § జోడింప - జంటించుటకు-అనఁగా నారెండర్థములను నొక్కటిగాఁ జెప్పుటకు § ఇలన్ - ఈభూమియందు § దక్షుండు- సమర్థుఁడు § ఎవ్వఁడు-ఏకవి . కలఁడని శేషము-కావున-నీకంటె నెవఁడు లేఁడని భావము

౧౧ - ఉ, భీమన తొల్లి చెప్పె నను పెద్దలమాటయె కాని యందు నొం। డేమియు నేయెడన్ని
లుచు టెవ్వరుఁ గానర టుండనిమ్ము నా। నామహిత ప్రబంధరచనాఘనవిశ్రుతి
నీకుఁ గల్గుట న్నామదిఁ దద్ద్వయార్థకృతినైపుణియుం గలదంచు నెంచెదన్ ❖❖

§ తొల్లి-మునుపు § భీమన-భీమనయనుకవి . రెండర్థములకావ్యమునని తెచ్చుకొనునది § చెప్పెను-వచించెను* రచించె ననుట § అను-అనునట్టి § పెద్దలమాటయె కాని-వృద్ధులవాక్యమే గాని . రెండర్థములకావ్యము నొకటిని భీమన చేసినట్టు పెద్దలు వాడుకొనుచున్నారని భావము § అందున్-ఆకావ్యమునందు § ఒండు-ఒకటి § ఏమియున్-ఏదియు . ఒకపద్యమునైననుట § నేయెడన్-ఎచ్చోటను § నిలుచుట-వర్తించుటను § ఎవ్వరు-ఏవారును § కానరు-ఎఱుఁగరు § అటుండనిమ్ము-ఆవార్తయట్లుండని . ఇటనిది యనాదరోక్తి-ఇఁక నేమనఁగా § నానా-పెక్కులైన § మహిత-పూజ్యములైన § ప్రబంధ-కావ్యములయొక్క § రచనా-ఒనర్పుచేత § ఘన-అధికమైన § విశ్రుతి ఖ్యాతి § నీకు § కల్గుటన్-లభించుటచేత . ఇది హేతువు § తత్-క్రిందటఁ జెప్పిన § ద్వయార్థ-రెండర్థముల ప్రబంధముయొక్క § కృతి-కూర్పునందుఁగల § నైపుణియున్- నేర్పును § కలదంచు-నీకుఁగలదని § నామది-నాహృదయమునందు § ఎంచెద-తలఁచెదను

౧౨ - క, చాటుప్రబంధరచనా। పాటవకలితుఁడవు శబ్దపరిచితియందున్
మేటివి దీని న్దెనుఁగున। బాటించి రచింపనీవ ప్రౌఢుఁడవరయన్

§ చాటుప్రబంధ-సంఖ్యాకాసంఖ్యాకాదిభేదప్రశస్తకృతులయొక్క § రచనా-ఒనర్పునందుఁగల § పాటవ-నైపుణ్యముతోడ § కలితుఁడవు-కూడుకొన్నవాఁడవు § శబ్దపరిచితియందు - శబ్దపరిజ్ఞానమునందును . సాహిత్యమందనుట § మేటివి-సమర్థుఁడవు* కావున § అరయన్-విచారించిచూడఁగా § దీనిన్-ఈరెండర్థములకావ్యమును § తెనుఁగునన్-ఆంధ్రమునందు § పాటించి-కైకొని § రచింప- ఒనర్చుటకు § నీవ-నీవే § ప్రౌఢుఁడవు-జాణవు

౧౩ - ఉ. దక్షతయింతగల్మి విశదంబుగఁ గాంచియు నీమది న్ఫలా। పేక్ష ఘనంబుగామిని
చియిట్టనఁ గొంకెద నీకు నోలలా। రక్షణభక్తిశీల రచియించుట యుక్తము కాదె
శ్రీవిరూ। పాక్షునకంకితంబుగ శుభార్థము రాఘవపాండవీయమున్ ॥ ❖

§ దక్షత-కౌశలము § ఇంతకల్మి-ఇంతమాత్రము కలిగియుండుటను § విశదంబుగన్ - తెల్లముగ § కాంచియున్ - తెలిసియు § నీమదిన్-నీయుల్లమందు § ఫలాపేక్ష-ప్రయోజనాసక్తి § ఘనంబుగామిన్ - గొప్ప కాకపోవుటచేత . నీకుఁ గృతి జెప్పి

దానఫలమును బొందుట గొప్పయను బుద్ధిలేమి హేతువుచేతనని భావము. ఇది యిట్లున్నన్ - ఈకృతి చేయుమనుటకు కొంకెదను జంకెదను. అటువలదు గాని ఓలలాటేక్షణభక్తిశీల - ఈశ్వరభక్తిని రతుండైన వాఁడా. ఇది హేతుగర్భ విశేషణము. శ్రీవిరూపాక్షునకున్ - విరూపాక్షస్వామికి అంకితంబుగన్ - పేరొనఁబడినదిగా. శ్రీవిరూపాక్షుని పేరననుటకు భావార్థము - మేలు గలుగుటకొఱకు రాఘవపాండవీయమున్ - రాఘవపాండవీయమను గ్రంథమును రచియించుట - ఒనర్చుటకు నీకున్ - నీకు ఇష్టము కాదె - అభీష్టమే కదా. ఫలాపేక్ష చేనొనర్పనిష్టము లేనివాఁడవైనను భగవదంకితముగఁ జేయనిచ్ఛగలవాఁడవు కావున శ్రీవిరూపాక్షుని పేర నీద్వ్యర్థకృతి నొనర్పుమని తాత్పర్యము.

౧౩ - వ. అనిసవినయభక్తికంబులగు మధురభాషణంబుల నిజాభిలాషంబు తెలియ నెఱింగించిన నేనునుం
దదీయంబులగు నతిమాత్ర గౌరవసంభావనావిశేషంబులచేతం బ్రీతచేతస్కుండనై యునికిం జే
సి శక్యాశక్య విచారంబు లేక యంగీకార భంగీతరంగితంబగు నంతరంగంబుతో నతని నభివీక్షించి॥

అని - ఇట్లని సవినయభక్తికంబులు - వినయభక్తిసహితములు అగు - అగునట్టి మధురభాషణంబులన్ - తియ్యని మాటలచే నిజాభిలాషంబు తెలియన్ - తనకోర్కి రీతిని ఎఱింగించినన్ - తెలిపించినను తదీయంబులు - అతనివి అగు - అగునట్టి అతిమాత్రగౌరవ - ఎంతయు గారవముతోఁ గూడిన సంభావనావిశేషంబుల చేతన్ - వింతలగు మన్ననలచే కృతకృత్యుండనై - పూనుకొన్న వాఁడనై ఉనికిం జేసి - ఉండుటచేత శక్యాశక్యవిచారంబు - కాఁదగు గాఁదగదను చింత లేక అంగీకార భంగీ - ఒప్పికోలు విధముచే తరంగితంబగు - పెనుపఁబడినట్టి అంతరంగంబుతోన్ - చిత్తముతో అతని - ఆరాజును అభివీక్షించి - చూచి ఇట్లంటినని శేషము.

౧౪ - ఉ. రాఘవపాండవీయకథ రమ్యముగా నొక కావ్యసృష్టి నా।హా ఘటియింపఁ గావశ
మెయాంధ్రకవీంద్రులకైనఁ దావక।శ్లాఘనపూర్వకోక్తి యవిలంఘ్యము గావు
నఁ గోవిదానుకంపాఘనబుద్ధిఁ జూపెదఁ జమత్కృతిమత్కృతిమత్కృతిత్వమున్

ఆంధ్రకవీంద్రులకైనన్ - ఆంధ్రకవిశ్రేష్ఠులకేనియు రాఘవపాండవీయకథ - రామాయణభారతముల కథ రమ్యముగాన్ - ఒప్పిదముగా ఒక కావ్యసృష్టిన్ - ఒక ప్రబంధనిర్మాణముచే ఆహా - ఔరా. ఆశ్చర్యవాచకము ఘటియింపఁగాన్ - కూర్చుటకు వశమె - వశ్యమా. రాఘవభారతార్థములు రెండు కలిగియుండునట్లుగా నొక కావ్యము నిర్మింపఁ గూడునా యనుట. అట్లైనను తావక - నీదగు శ్లాఘనపూర్వక - పొగడుకోలు మున్నుగాఁ గల ఉక్తి - మాట అవిలంఘ్యము - దాటఁ దగనిది కావునన్ - ఆకారణముచే కోవిద - విద్వాంసుల యొక్క కృపా - కరుణచే ఘన - అతిశయముఁ బొందిన బుద్ధిన్ - మతిచేత. పండితోత్తముల కృపాతిశయమువలన నాబుద్ధికి నిట్టి మహాకావ్యనిర్మాణము నందుఁ జొట్టి గలిగెం గాని నుఱి యొకటి గాదనుట చమత్కృతిమత్ - చమత్కారము గల కృతిన్ - ప్రబంధరచనయందు మత్కృతిత్వమున్ - నా కౌశలమును చూపెదన్ - కనుపఱచెదను. • • • • • • • • • • • •

౧౫ - వ. మఱియు నతనిచేత ననేకవిధసత్కారసంభావనాసంభృతసమ్మదుండనై.

అని - ఇటనన్ మఱియున్ అతనిచేతన్ - ఆపెదవేంకటాద్రి ప్రభువుచే అనేకవిధ - నానాప్రకారములు అయిన సత్కారసంభావనా - దానసమ్మానములచే సంభృత - వహింపఁబడిన సమ్మదుండనై - సంతోషము గలవాఁడనై.

౧౬ - సీ. ఆంధ్రభాషాసంస్కృతాభిభాషా శ్లేష యొక్కొకచోట నొక్కొక్కచోట। నుచితశబ్దశ్లేష యొక్కొక్కచోట
నర్థశ్లేష యొక్కొక తఱిని ముఖ్య।గౌణవృత్తిశ్లేషఘటన యొక్కొకతఱి నర్థాన్వయము వేఱె యగుచు నునికి।శబ్దా
న్వయవిభేదసంగతి యొక్కొకతఱినివి యొక్కొక తఱిని రెండు।మూడుఁ గూడుటయును సముజ్జ్వలముగాఁగ। నా
కుఁ దోఁచినగతిఁ జెక్కుఁ బోకలమర। రామభారతకథలు పర్యాయదృష్టిఁ। జూచు సుమనుల కేర్పడ నాచరింతు॥

ఒక్కొకచోటన్ - ఒక్కొకయెడ ఆంధ్రభాషాసంస్కృతాభిభాషాశ్లేష - ఆంధ్రగీర్వాణముల యొక్క కూడికయు ఒక్కొక్కచోట ఉచిత - తగునైన శబ్దశ్లేష - శబ్దముల కూడికయు ఒక్కొక్కచోట అర్థశ్లేష - అర్థముల కూడికయు ఒక్కొకతఱిన్ - ఒక్కొక్కవేళ ముఖ్యగౌణ - ప్రధానాప్రధానములైన వృత్తి - ప్రవృత్తులు గల శ్లేష - కూడిక యొక్కను

టన-కూర్పునకు ఒక్కొకతటికి అర్థాన్వయము-అర్థముల చేరికకు వేఱైయగుచున్-భిన్నమగుచునకు ఉనికి - ఉండుటయును ఒక్కొక్కతటికి శబ్దాన్వయ-శబ్దముల చేర్పుటయొక్క విభేదసంగతి-వేఱుపాటునకు ఒక్కొక్కతటికి ఇవి- ఈ క్రిందటఁ జెప్పిన శ్లేషాదులకు రెండుమూఁడు- రెండు- లేక మూఁడుగానికి కూడుట- చేగుటయును పటియునకు సముజ్జ్వలముగన్ - ఒప్పునట్టుగా ననుటకు నాకు తోఁచినగతిన్-స్ఫురించునట్టివిధమున పెక్కుపోకలు-పలుమార్గములకు అపూర్వ-పర్వడఁగా రామభారతకథలు-రామాయణభారతములను పర్యాయదృష్టిన్-పర్యాయక్రమమునకు చూచు సుమతులకున్-పరికించునట్టిధీమంతులకు పర్వడన్- రామభారతకథలు వేరు వేర నేర్పడునట్లు ఆచరింతును-గదియింతును. కృతిననిసంబంధము. .....

౧౮ - క. ఒకకథవినియెడిగతి వే। ఱొకకథపై దృష్టియిడిన నొకయర్థముఁదో
పకపోవుఁగాన నేకా । ర్థకావ్య మెట్లట్ల వినఁగఁదగు నొకటొకటిన్

ఒకకథ-ఒక్కకతను వినియెడితఱిన్ - ఆకర్ణించునట్టి వేళ వేఱొకకథపైన్- మఱియొకకథమీఁద దృష్టియిడినన్- చూడ్కియుంచినను తలంపుంచినననుటకు ఒకయర్థమును- ఒకయర్థమే నియ్యది తోఁపకపోవుఁగానన్- స్ఫురింపకపోనుగనుక ఏకార్థకావ్యము-ఒకయర్థముగల కావ్యము ఎట్లు-ఏప్రకారమో అట్లు-ఆప్రకారమే ఒకటొకటిన్- ఒక్కొక్కయర్థమునుగా వినఁగఁదగున్ - ఆకర్ణింపవలయును. . . . . ❋

౧౯ - గీ. ప్రభువుసత్కారఋణమిందుఁ బాయననియు। శ్రీవిరూపాక్షు సేవావిశేషమనియు
సుజనులిందుగుణాంశంబు చూతురనియుఁ । జలిపితి నసాధ్యకృతికిట్లు సాహసంబు

ప్రభువు-పెదవేంకటాద్రిరాజుయొక్క సత్కార-సమ్మానమనెడు ఋణము-అప్పు ఇందున్- ఈకావ్యనిర్మాణమునందు పాయుననుచున్-తీఱుననుచును శ్రీవిరూపాక్షు- శ్రీవిరూపాక్షదేవునియొక్క సేవా-భజనవలననైన విశేషము- శ్రైష్ఠ్యమును కలుగుననిశేషముకు అనియును సుజనులు-పెద్దలు ఇందున్-ఈకావ్యమునందు గుణాంశంబు-మేలగుపటునేర్పు చూతురనియున్- కాంతురనియు అసాధ్య-నెఱవేర్పఁదగని కృతికిన్-ప్రబంధనిర్మాణమునకు ఇట్లు - ఈలాగున సాహసంబు- తెగువను చలిపితిన్- చేసితిని. సలువు-అనునీ క్రియాపదమీ రాఘవపాండవీయ ప్రాచీనలిఖితప్రతులయందంతటఁ జాదిగా వ్రాయఁబడియున్నదిగాని తదాదియని నిర్ధారణచేయుట కాకరములేదు - ఇప్పటివాడుక సాంగాఁగనుపడుచున్నయది. ... ...

౨౦-వ. అనియిట్లు కృతోత్సాహుండనగుచు నేతత్ప్రబంధనిబంధనారంభంబునకుఁ బ్రేరకుండైన సకలాంతర్యామి హేమకూటాధ్యక్షుండు శ్రీవిరూపాక్షుండు నిర్విఘ్న పరిసమాప్తిప్రచయగమనంబులకుం దానకలండతనిసంకల్పానుసారంబున నెట్లుగావలయునట్లగుంగాక నాకు భారంబేమియని తలంపున నిశ్చింతుండనై కడంగి దీనికిఁ బ్రత్యక్షనియామకుండైన పెదవేంకటాద్రిమహీవల్లభు వంశక్రమంబభివర్ణించెద. ❋❋❋

అనియిట్లు కృత-చేయఁబడిన ఉత్సాహుండగుచున్-పూనికగలవాఁడనై ఏతత్ప్రబంధ-ఈకావ్యముయొక్క నిబంధనారంభంబునకు-నిర్మాణప్రారంభమునకు ప్రేరకుండైన-పురికొల్పువాఁడగునట్టి సకలాంతర్యామి-సర్వజనహృదయాంతర్వర్తియైన హేమకూటాధ్యక్షుండు- హేమకూటాచలేంద్రుఁడగు శ్రీవిరూపాక్షుండు-శ్రీవిరూపాక్షస్వామియే నిర్విఘ్న- చెఱుపులేకుండునట్లు పరిసమాప్తి-ముగియుటయొక్క ప్రచయగమనంబులకున్- వేగిరపురాకలకు అనఁగా విఘ్నములేక వేగముగియుటకు తానన్-తానే శ్రీవిరూపాక్షుఁడేయనుటకు కలండు-ఉన్నాఁడు అతని-ఆవిరూపాక్షస్వామియొక్క సంకల్పానుసారంబునన్-ఎన్నిక వెంబడిని ఎట్లు-పరీక్ష కావలయున్-కావలెనో అట్లు-అరీతి అగుంగాక-ఔఁగాత నాకు భారంబు-బరువు ఏమి యనుతలంపునన్-ఏమియున్నదను భావముచే నిశ్చింతుండనై- వగపులేనివాఁడనై కడంగి-యత్నపడి దీనికిన్- ఈ ప్రబంధనిర్మాణమునకు ప్రత్యక్ష-ఎదటనుండునట్టి నియామకుండు-కట్టడకాఁడు ఐన పెదవేంకటాద్రిమహీవల్లభుని- పెద్దవేంకటాద్రిరాజుయొక్క వంశ-కులముయొక్క క్రమంబు-వరుసను అభివర్ణించెదన్-ఉగ్గడించెదను. . . . .

౨౧ - శా. శ్రీశోభాఘనుఁడిమ్మభూవరుఁడు లక్ష్మీనాథకల్పద్రుబా। హాశాఖాఫలమైనవంశము
నమూర్త్యామోదమున్బ్రోలెస। ర్వాశాపూరితకీర్తివాసనలతోనావిర్భవించెన్ధా।త్రీ
శోత్తంసితభవ్యశాసనకళాహేతుప్రతాపాఢ్యుఁడై। ❖❖❖❖❖❖❖❖❖❖

§ శ్రీశోభా సంపద్విలాసముచేత § ఘనుఁడు-అధికుఁడైన§ఇమ్మభూవరుఁడు-ఇమ్మరాజు§లక్ష్మీనాథ-శ్రీమన్నారాయణుఁడనెడు§కల్పద్రు-కల్పవృక్షముయొక్క§బాహా-బాహువనెడు§శాఖా-కొమ్మయందుఁగల§ఫలమైనవంశమునన్-పం[illegible]వకులమునందు. అనఁగా క్షత్రియకులమునం దనుట§ధరిత్రీశ-రాజులచేత § ఉత్తంసిత-శిరోభూషణముగాఁ జేయఁబడిన దై§భవ్య-ఒప్పిదము నైన. యుక్తమైన దనుట§శాసనకళా-శిక్షావిధికి§హేతు-కారణమైన§ప్రతాప-పరాక్రమముచేత§ఆఢ్యుఁడై-సంపన్నుఁడయి. అతని పరాక్రమమునకు వెఱచి రాజులందఱతనియాజ్ఞను శిరముచే వహించుచుండిరి - అనఁగా రాజులందఱతనికి లోఁబడిరని భావము§మూర్త్యామోదముఁబోలెన్-మూర్తివంతమైన వాసనావిశేషమువలె§సర్వాశా-ఎల్లదిక్కులయందు§పూరిత-నిండింపఁబడిన§కీర్తి-యశమనెడు§వాసనలతోన్-గంధములతోడ§ఆవిర్భవించెను-జనించెను

౨౨ - తే.గీ. ఆకువీటిపురీశాసనాంకుఁడగుచు। సకలసంగ్రామకేళినిశ్శంకుఁడగుచు
ననిశపూజితశేషపర్యంకుఁడగుచు। నతఁడు సొంపొందు యువతీమీనాంకుఁడగుచు

§ ఆకువీటిపురీశాసన-ఆకువీటిపురప్రభువనెడు§ అంకుఁడగుచు - పేరుగలవాఁడగుచున్§సకలసంగ్రామకేళి-సమస్తయుద్ధక్రీడలయందు§నిశ్శంకుఁడగుచు - జంకులేనివాఁడగుచున్§ అనిశ-నిరంతరమున్§పూజిత-అర్చింపఁబడిన§ శేషపర్యంకుఁడగుచున్-అనంతుఁడు శయ్యగాఁగల విష్ణుమూర్తిగలవాఁడగుచున్§యువతీమీనాంకుఁడగుచున్ - మానినీమన్మథుఁడగుచున్§అతఁడు-ఆయిమ్మభూపతి§సొంపొందున్-ఇంపొందెను ... ...

౨౩ - క. కౌండిన్యగోత్రజలధివి। ధుండాతఁడు గాంచె వరసుతున్ భావమహీ
మండలపతిఁ గదనబలో। ద్దండుని లక్ష్మాంబయనెడు తనసతియందున్

§ కౌండిన్యగోత్రమనెడు§జలధి-సముద్రమునకు§విధుండు-చంద్రుఁడయిన§ అతఁడు-ఆయిమ్మభూపతి§లక్ష్మాంబయనెడు§తనసతియందు - తనభార్యయందు § కదనబలోద్దండుని - యుద్ధమునందలి బలిమిచేత భయంకరుఁడైనవాని § భావమహీమండలపతిన్-భావరాజును§వరసుతున్- శ్రేష్ఠుఁడైనపుత్రునిఁగా§కాంచెన్-కనెను••••••••••••••••••••

౨౪ - స్రగ్ధర. ఆలక్ష్మాంబాకుమారుం డమలయశుఁడు భావావనీశుండు సాధ్వీం। బోలాంబన్బెం
డ్లియై యొప్పంగఁ గనియె సుతున్ భూపరీరంభలీలా। శీలస్థూలంభవిష్ణుస్థిరభుజబల
లక్ష్మీవిశేషప్రయుక్తో। ద్వేలాశాదంతిశుండావిలసనలఘిమావేశునిమ్మక్షితీశున్

§ ఆలక్ష్మాంబాకుమారుండు-ఆలక్ష్మమపుత్రుఁడయిన§ అమలయశుఁడు నిర్మలకీర్తిగలవాఁడైన§ భావావనీశుండు-భావరాజు§ సాధ్విన్-పతివ్రతయైన§పోలాంబన్-పోలమను§పెండ్లియై-వివాహమయి§ ఒప్పంగన్-తగునట్టుగా§భూ-భూదేవియొక్క§పరీరంభ-కౌఁగిలింతయందుఁగల. భూమివహనమనుట§లీలా-వేడుకయే§శీల-స్వభావముగాఁగల§స్థూలంభవిష్ణు-తోరముగాఁగల. వృద్ధిఁబొందుచున్నదనుట§స్థిర-నిల్కడయైన§భుజబల-బాహుబలముయొక్క§ లక్ష్మీవిశేష-సమృద్ధ్యతిశయముచేత§ప్రయుక్త-ప్రయోగింపఁబడిన. కలుగఁజేయఁబడిన దనుట§ఉద్వేలాశా-దిగంతములయందున్న§దంతి-దంతావళములయొక్క§శుండా-తుండములయొక్క § విలసన-విజృంభణమునకొఱకైన§లఘిమావేశున్-లఘుత్వప్రవేశముగలవాని§ఇమ్మక్షితీశున్-ఇమ్మభూపతిని§సుతున్-పుత్రునిఁగా§కనియెన్-కాంచెను

౨౫ - క. రాజమహేంద్రవరాధిపు। రీజైత్రవిచిత్రములఁ బరిభ్రాజితుఁడై
యాజిఘనుఁడాయిమ్మ। మహీజాని ప్రసిద్ధిగాంచె నెంతయు మహిమన్

§ రాజమహేంద్రవరనామ- అధిపురీ-పట్టణశ్రేష్ఠముయొక్క§జైత్ర-జయశీలములయిన§విచిత్రములన్-వింతపనులచేత§పరిభ్రాజితుఁడై-ప్రకాశింపఁజేసినవాఁడై§ఆజిఘనుఁడు-రణశూరుఁడు మని§ఆయిమ్మమహీజాని- ఆయిమ్మ

రాజున్నెంత యుమహిమగల - మిక్కిలి ప్రభావముచేత § ప్రసిద్ధిగాంచెన్ - ప్రఖ్యాతిఁజెందెను

౨౬ - తే - గీ, ఆమహీలోకవిభునియర్ధాంగలక్ష్మి। యయినకసవమ్మయనసూయయగుటనార్య
యగుటసుప్రసిద్ధమవేరెయడుగనేల। వినుతికెక్కు పాతివ్రత్యవిలసనంబు

§ ఆమహీలోకవిభుని - ఆయిమ్మభూపతిని యొక్క § అర్ధాంగలక్ష్మి - అర్ధశరీరలక్ష్మి § ఐన - అయినట్టి ● అనఁగా భార్య యైన § కసవమ్మ - కసవాంబ § అనసూయ - అనసూయాదేవియు - అసూయలేనిదియు § అగుటన్ - అవుటచేతను § ఆర్య - పార్వతీదేవియు - కులీనయు § అగుటన్ - అవుటచేతను § సుప్రసిద్ధము - తేఁటతెల్లమై § వినుతికెక్కు - ప్రఖ్యాతినొందిన § పాతివ్రత్యవిలసనంబు - పతివ్రతామహిమము § వేరె - ప్రత్యేకముగా § అడుగనేల - విచారింపనేమిటికి

౨౭ - క. ఆయిమ్మడిధాత్రీతల। నాయకునకుఁగసవమకును నందనులధిక
శ్రీయుతులిద్దఱు సుజనవి। ధేయులు బొమ్మప్రభుండు తిమ్మవిభుండున్

ఆయిమ్మడిధాత్రీతలనాయకునకున్ - అయిమ్మభూపతికిని § కసవమకును - కసవాంబకును § అధికశ్రీయుతులు - ఘనలక్ష్మీసమన్వితులు § సుజనవిధేయులు - సజ్జనులకడఁగినవారు § బొమ్మప్రభుండు - బొమ్మరాజును § తిమ్మవిభుండు - తిమ్మరాజునను ● గా § ఇద్దఱు - ఇరువురైన § నందనులు - సుతులు ● కలరని శేషము వ॥ వారిలోన॥ టీ॥ ఆయిరువురిలోపల

౨౮ - ఉ. పావనమూర్తి యై విజయభైరవపద్మిరుదాంకుఁడై దశా। శావనితాలలాటతటచందన
చిత్రకభావభాగ్యశ। శ్రీవిభవాభిరాముఁడయి జృంభితదానవిహారుఁడై ధరి। త్రీవ
లయంబునన్ వెలసెఁదిమ్మనృపాలుఁడు ధర్మశీలుఁడై॥ ❋❋❋❋❋❋❋❋❋❋❋

§ పావనమూర్తియై - నిర్మలదేహుఁడై ● సౌందర్యవంతుఁడైయనుట § విజయభైరవపద్మిరుదాంకుఁడై - విజయభైరవుఁడను మేటిబిరుదుగలవాఁడై § దశ - పదియైన § ఆశా - దిక్కులనెడు § వనితా - కాంతలయొక్క § లలాటతట - అళికప్రదేశములయందుఁగల § చందనచిత్రకభావ - గంధపుబొట్టగుటను § భాక్ - పొందిన § యశశ్శ్రీవిభవ - కీర్తివైభవముచేత § అభిరాముఁడయి - ఒప్పినవాఁడై ● అనఁగా శుభ్రకీర్తి యెల్లదిశలవ్యాపించినదనిభావము § జృంభితదానవిహారుఁడై - ప్రశస్తత్యాగపరుఁడయి § ధర్మశీలుఁడై - పుణ్యస్వభావుఁడయి § తిమ్మనృపాలుఁడు - తిమ్మరాజు § ధరిత్రీవలయంబున - భూతలమునందు § వెలసెన్ - ప్రకాశించెను

౨౯ - క. ఉభయకులసిద్ధిఁదనరెడు। నభినవగుణములఁ బ్రసిద్ధియగు తిమ్మాంబన్
విభవమునఁబెండ్లియాడెను। త్రిభువనవిభుఁడాకువీటితిమ్మవిభుఁడొగిన్

§ త్రిభువన - ముల్లోకములయందు వ్యాపించిన § విభుఁడు - ప్రతాపముగల § ఆకువీడు - ఆకువీడను పట్టణమునకు రాజైన § తిమ్మవిభుఁడు - తిమ్మరాజు § ఒగిన్ - క్రమమున ● వయఃప్రాప్తియందనుట § ఉభయకుల - పుట్టినమెట్టినయింటివారివంగసములయొక్క § సిద్ధిన్ - నిల్కడచేత § తనరెడు - ఒప్పునట్టి § అభినవగుణములన్ - క్రొత్తలైనసద్గుణములచేత § ప్రసిదియగు - ప్రసిద్ధురాలయిన ● పాతివ్రత్యాదిసద్గుణమహిమచే నుభయకులోద్ధారకురాలైనదనుట § తిమ్మాంబన్ - తిమ్మమ్మను § విభవమునన్ - వైభవమున § పెండ్లియాడెను - వివాహమయ్యెను

3౦ - చ, పటుబలశాలితిమ్మనరపాలుఁడు పుత్రులఁగాంచె విక్రమో। న్నటుఁ బెదవేంకటా
ద్రిఁ బ్రతిపక్షహరుం జినవేంకటునన్నగు। ద్విటపిసమానదానఘను వేంకటరాయని
భవ్యతేజు వేం।కటవరదున్ బృథప్రణుతిగాంచిన తిమ్మమయందుఁ బెంపుగన్। ❋❋

§ పటుబలశాలి - గట్టిబల్మిగల § తిమ్మనరపాలుఁడు - తిమ్మభూపతి § బుధప్రణుతిగాంచిన - పెద్దలస్తోత్రముసుఁబొందిన § తిమ్మమయందు - తిమ్మాంబయందు § పెంపుగన్ - వృద్ధిగా § విక్రమోన్నటు - పరాక్రమోద్దండుఁడైన § పెదవేంకటాద్రి - పెద్దవేంకటాద్రియనునాతని § ప్రతిపక్షహరున్ - శత్రుసంహారకుఁడయిన § చినవేంకటున్ - చిన్నవేంకటాద్రియనునాతని § మరుద్విటపిసమాన - కల్పవృక్షముతోసాటియైన § దాన - ఈవిచేత § ఘను - గొప్పవాఁడైన ● అనఁగాఁ బ్రసిద్ధిఁబొంది

నగు వేంకటరాయని - వేంకట్రాయఁ డనునాతనికి § భవ్యతేజుఁడు - ప్రతాపశాలియైన § వేంకటవరదుఁడు - వేంకటవరదుఁడను నాతనికిని ఈ నలువురకును § పుత్రులు - సుతులను గాంచెను. వ॥ అందు మూఁటి॥ ఆనలువురియందు.

౩౧ - తే - గీ. అమరవరభూమిభృన్మస్తకములఁ గ్రిందు। వఱుచు నిజపాదకటకసత్ప్రౌఢిచేత
విమలధృతిఁ గేశవ ప్రాయణమున వెలయు। వేంకటాద్రియ యనఁబిన వేంకటాద్రి

§ అమరవరభూమిభృత్ - దేవనగమైన మేరుపర్వతముయొక్క § మస్తకములన్ - శిఖరములను § క్రిందువఱుచు - తక్కువఁజేయుచున్న § నిజ - తనయొక్క § పాదకటక - నితంబప్రదేశముయొక్క § సత్ప్రౌఢిచేత - ఔన్నత్యముచేతనని యనుట. మేరుపర్వతమునకంటె మించినదని తాత్పర్యము. అర్థాంతరము § అమరన్ - ఒప్పఁగా § వరభూమిభృత్ - రాజశ్రేష్ఠులయొక్క § మస్తకములన్ - తలలను § క్రిందువఱుచు - క్రిందుగాఁ జేయుచున్న. వందికొనఁ జేయుచున్న యనుట § నిజ - తనయొక్క § పాద - చరణములయందున్న § కటక - నూపురములచేతనైన § సత్ప్రౌఢిచేత - స్తోత్రచేతననుట. దిన వేంకటాద్రియెక్కుడు కడిమిచే బిరుదుగాఁ బాదములఁ దాల్చినయందియలఁ జూచి శత్రురాజులు నూతాడక తలలువంచుకొందురని తాత్పర్యము § విమల - నిర్మలమైన § ధృతిన్ - ధైర్యముచేతను § కేశవ - వేంకటేశ్వరునికి - ప్రాయణమున - ఉనికియగుటచేతను. దిన వేంకటాద్రి వేంకటేశ్వరుని నిరంతరభక్తిచే ధ్యానించుచుండుటవలన వేంకటేశ్వరస్వామియుఁ జిన వేంకటాద్రి హృదయమందే వాసము చేయుచుండెనని తాత్పర్యము. అర్థాంతరమున అదు § వేంకటాద్రియయన్ - వేంకటాచలమే యనునట్టుగా § చిన వేంకటాద్రి - చిన్న వేంకటాద్రిరాజు § వెలయున్ - ఒప్పును,

౩౨ - చ, తమయుని మోఘవిక్రముసద్వ యుబు ప్రతాపమున్సురూ। పమునవికారభావమును
ప్రాభవశక్తియు నిత్యదానశీ। లముఁ దగ నొక్కటొక్కటికి లంకృతిఁ జేయఁగఁ దాల్చి శో
భిలు। నృపములత నాకువీటిపురి వేంకటరాయఁడతిప్రసిద్ధుఁడై॥ ❖❖❖❖❖❖❖❖❖❖

§ ఆకువీటిపుర - ఆకువీటిపట్టణమునకధిపతియైన § వేంకటరాయఁడు - వేంకటరాయఁడను రాజు § తమయున్ - సయిరణను § అమోఘ - వెుక్కవోని § విక్రమము - బీరమును § సద్వినయంబు - మంచిన మ్రతను § ప్రతాపమును - వేఁడిమిని § సురూపమును - చక్కఁదనమును § అవికారభావమును - వెక్కురుఁదనము లేమిని § ప్రాభవశక్తియు - దొరతనపు రీవిని § నిత్య - ఎడతెగని § దానశీలము - ఈగినడకను § తగన్ - తగునట్టు § ఒక్కటి - ఒకగుణము § ఒక్కటికిన్ - మఱియొకగుణమునకు § అలంకృతిన్ - సింగారమును § చేయఁగన్ - ఒనర్చునట్లుగా. ఒకటిచే నొకటి ప్రకాశింపఁగా ననుట § తాల్చి - ధరించి. అనఁగా సీగుణములుగలవాఁడై § అతిప్రసిద్ధుఁడై. ఇట్టి సద్గుణములుగలవాఁడు కనుకనే మిక్కిలి ఖ్యాతిని జెందినాఁడనిసంబంధము § విమలతన్ - నిష్కల్మషత్వముచేత. పాపకృత్యములు చేయనివాఁడనుట § శోభిలున్ - ప్రకాశించును.

౩౩ - క. వేంకటవరదుఁడు వెలయుని। రంకుశవితరణనిరూఢప్రజ్ఞనురణని
శ్శంకిత ప్రాభవమున నక। లంకితకీర్తిప్రతాపలక్ష్ములమహిమన్

§ వేంకటవరదుఁడు - వేంకటవరదరాజు § నిరంకుశ - అడ్డపాటులేని § వితరణ - చాగమునందు § నిరూఢ - తీర్పుగల § ప్రజ్ఞను - బుద్ధిచేతను § రణ - కయ్యముచేత § నిశ్శంకిత - జంకులేనిదిగాఁ జేయఁబడిన § ప్రాభవమునన్ - పలుబడిచేతను. అనఁగా జక్కఁగా యుద్ధము చేయువాఁడనుట § అకలంకిత - కలఁకలేనిదిగాఁ జేయఁబడిన § కీర్తి ప్రతాపలక్ష్ముల - పొగడు వేఁడిమలసిరులయొక్క § మహిమన్ - ఎక్కువచేతను § వెలయున్ - ప్రకాశించును

౩౪ - తే - గీ, ఇట్టియన్వయపరిశుద్ధి యింపుమీఱ। శ్రీవిరూపాక్షభక్తివిశేషవిమల
హృదయుఁడగుచు సంగీతసాహిత్యనిత్య। సరసగోష్ఠీవినోదైకనిరతుఁడగుచు

§ ఇట్టి - ఈపూర్వోక్తమయినట్టి § అన్వయ - వంశముయొక్క § పరిశుద్ధి - గరగరిక § ఇంపుమీఱన్ - ముద్దు చెలఁగఁగా. ఇతపరిపుష్టమి § శ్రీవిరూపాక్ష - శ్రీవిరూపాక్షస్వామియందుఁగల § భక్తివిశేష - భక్త్యతిశయముచేత § విమల - కసటువాసిన § హృదయుఁడగుచున్ - ఉల్లముగలవాఁడగుచును § సంగీత - పాటచేతను § సాహిత్య - చదువుచేతను § నిత్య - నిచ్చలును § సరస - తె

విపంలతోడనగు § గోష్ఠి - కూటువయందైన § వినోదైక - వేడుక యొకటనే § నిరతుఁడగుచున్ - ఇచ్ఛకలవాఁడగుచును • కర్తృక్రియలు పై పద్యమున.

౩౪ - క. వడిగలగ నాననీగిని । విడిముడిపసఁ బ్రాభవమున విజయనగరిలోఁ
గడు నెన్న నేర్పఁగల మే । ల్నడకల పెదవేంకటాద్రినరవరుఁ డొప్పున్

§ వడిగలతనానన్ - శౌర్యముచేతను § ఈగిని - త్యాగముచేతను § విడిముడిపసన్ - ధనసంపత్తిచేతను § ప్రాభవమునన్ - ప్రభుత్వముచేతను § విజయనగరిలోన్ - విజయనగరములో § కడున్ - మిక్కిలి § ఎన్నన్ - గణించుటకును § ఏర్పన్ - ఇవియని యేర్పఱచుటకును § కల - కలిగినట్టి • తగినవనుట § మేల్నడకల - మేటివర్తనలుకల § పెదవేంకటాద్రినరవరుఁడు - పెద్దవేంకటాద్రిరాజు § ఒప్పున్ - ప్రకాశించును.

౩౫ - చ. విడువక యాకువీటి పెదవేంకటభూపతిసత్ప్రతాపముం । గడుఁ దెలుపైన కీర్తియు జగం
బులనన్నిటి మించి ముంచిన । న్జడధిశయుండు సంతసిలు నాదు విరాణ్మయమూర్తి కబ్బె
ని । ప్పుడు నవకుంకుమంబు తెలిపూవులపూజయు నంచు నాత్మలోన్ ॥

§ ఆకువీటి - ఆకువీటిపట్టణప్రభువైన § పెదవేంకటభూపతి - పెద్దవేంకటాద్రిరాజుయొక్క § సత్ప్రతాపమున్ - ఉజ్జ్వలమైన పరాక్రమమును § కడు - మిక్కిలి § తెలుపైన § తెల్లనైనట్టి § కీర్తియు - యశమును • ఈ రెండు కర్తలు § జగంబులనన్నిటిన్ - లోకములనెల్లను § మించి - అతిక్రమించి § ముంచినన్ - ముణుఁగఁజేసినను * కీర్తిప్రతాపప్రవాహము - జలప్రళయమువలె లోకములనెల్ల ముంచెననుట § జడధిశయుండు - సముద్రశాయియైన నారాయణుఁడు § ఇప్పుడు - ఈవేళ § నాదు - నాయొక్క § విరాణ్మయ - విరాడ్రూపమైన § మూర్తికి - దేహమునకు • ప్రళయమున హరి విరాణ్మూర్తియై సముద్రములోఁ బవళించుట శాస్త్రసిద్ధము § నవ - క్రొత్తయైన § కుంకుమంబు - కుంకుమపుఁబూతయు § తెలి - తెల్లనైన § పూవుల - పుష్పములచేనయిన § పూజయున్ - అర్చనయు § అబ్బెనంచు - కలిగెననుచు § ఆత్మలోన్ - హృదయమున § సంతసిలు - ఆనందించును. ••••

౩౬ - ఉ. చేకొని యాకువీటిపురి శ్రీపెదవేంకటుఁ జెంది యాత్మలో । నేకలసద్గుణం
బుమహి యెన్న ననేకలసద్గుణాప్తిచేఁ । గైకొని శేషభోగములకల్మి దలంప
దశేషభోగలీ । లాకలనంబుచేతఁ గరుల న్గిరుల న్మఱి చెప్ప నేటికిన్ ॥

§ మహి - భూమిదేవి § ఆకువీటివిభు - ఆకువీటిపురాధీశ్వరుఁడైన § శ్రీపెదవేంకటున్ - పెదవేంకటాద్రిరాజును § చేకొని - వరియించి § చెంది - కూడి • పాలింపఁబడినదై యనుట § ఆత్మలో - హృదయమునందు § అనేకల - ఏకలము గాని వానియొక్క § సద్గుణాప్తిచే - సుగుణప్రాప్తిచేత • హేతువు § ఏకల - వరాహముయొక్క § సద్గుణంబు - సుగుణమును § ఎన్నదు - గణింపదు • రసికశిఖామణియైన పెదవేంకటాద్రినిఁ గూడి యాతని గుణముల మరిగినది గనుక మృగముయొక్క గుణములను మెచ్చనిదాయెననుట § అనేక - పెక్కులయినట్టి § లసత్ - ప్రకాశింపుచున్న § గుణ - గుణములుగల వస్తువుయొక్క § ఆప్తిచేన్ - ప్రాప్తిచేత § ఏక - ఒకటైనట్టి § లసద్గుణంబును • ఎన్నదనియర్థాంతరము § అశేషభోగ - శేషభోగములు కాని వానియొక్క § లీలాకలనంబుచేత - విలాసానుభవముచే • ఇదియు హేతువు § శేష - ఆదిశేషునియొక్క § భోగముల - పడగలయొక్క § కల్మి - విలాససంపదను § తలఁపదు - ఎన్నడు • పెదవేంకటాద్రి లీలలను గన్నది కాన సర్పక్రీడను మెచ్చనిదయ్యెననుట § అశేష - సమస్తములైన § భోగ - సుఖానుభవములయొక్క § లీలాకలనంబుచేత - విలాసక్రియచేత § శేష - కొద్దియైన - భోగములకల్మి నితలంపదని యర్థాంతరము § మఱి - ఇంక § కరులన్ - అష్టదిగ్గజములను § గిరులన్ - సప్తకులపర్వతములను § చెప్పనేటికిన్ - వాకొననేల • కేవలభగవదంశసంభూతములైన వరాహాదిశేషులే యిట్టులైనచో నితరములఁ జెప్పనేలయని తాత్పర్యము

౩౭ - తే. ఈకరణిధాత్రి వెలసిన యాకువీటి । తిమ్మరాహుత్తతనయుఁడు తీగకీర్తి
వరుఁడు పెదవేంకటాద్రిభూవరుఁడు సేయు । సేవలింపుగఁ గైకొన్న దైవమునకు

§ ఈకరణి - ఈవిధముగ § ధాత్రిన్ - భూమియందు § వెలసిన - ఒప్పిన § ఆకువీటి - ఆకువీటిపురాధ్యక్షుఁడైన § తిమ్మరాహుత్త - తి

ను-రాజాగ్రణియొక్క § తనయుఁడు-కొమరుఁడైనట్టి § త్రిలోకమునతిక్రమించినట్టి కీర్తి-యశముగలవాఁడు § ఘనుఁడు-నధికుఁడైనట్టి పెదవేంకటాద్రిభూపుఁడు-పెద్దవేంకటాద్రిరాజు చేయు-ఒనర్చునట్టి సేవలు-వందనములు § ఇంపుగా-ఇష్టముగ § కైకొని-గ్రహించి § దైవమునకు-నాయిష్టదేవతకు ....

౩౯-క. లోకైకస్తుత్యునకు ని । రాకృతనతజనజనుర్జరామృత్యునకున్
త్రైకాల్యసత్యునకుఁ బా । కాకృతగిరిరాజపత్యునకు నిత్యునకున్

§ లోక-జనులచేత § ఏక-ముఖ్యముగ § స్తుత్యునకున్-స్తోత్రముచేయఁదగినవానికి § నిరాకృత-పోఁగొట్టఁబడిన. ఇది జనురాదిశబ్దమునకు విశేషణము § నతజన-అభివాదకులయొక్క § జనుర్జరామృత్యునకున్-పుట్టువుముదిమిచావులుగలవానికి § త్రైకాల్య-భూతభవిష్యద్వర్తమానకాలములమూఁటను § సత్యునకు-నిత్యుఁడయినవానికి § పాకాకృత-పెండ్లాడఁబడినట్టి § గిరిరాజపత్యునకున్-పార్వతిగలవానికి

౪౦-క. అధ్యాత్మతత్త్వవిద్యా । సాధ్యునకు సమస్తయోగిజనహృత్కమలా
రాధ్యునకుఁ గాలదిగనవ । రోధ్యునకధ్యుషితతిగ్మరుచిమధ్యునకున్

§ అధ్యాత్మతత్త్వవిద్యా-బ్రహ్మవిద్యచేత § సాధ్యునకు-సాధింపఁదగినవానికి. తెలియఁదగినవానికనుట. ఇతరవిద్యలచే నెట్టివారిచేతను సాధింపఁదగినవాఁడు గాఁడని భావము § సమస్త-ఎల్లరగు § యోగిజన-తపోవంతులయొక్క § హృత్కమల-మానసాబ్జములచేత § ఆరాధ్యునకున్-పూజింపఁదగినవానికి § కాల-కాలముచేతను § దిక్-దిక్కులచేతను § అనవరోధ్యునకు-అడ్డగింపఁబడఁదగనివానికి § అధ్యుషిత-ఉనికిచేయఁబడిన § తిగ్మరుచి-వేడివెలుంగుయొక్క § మధ్యునకున్-నడుముగలవానికి. త్రిమూర్తులును మార్తండమండలమధ్యవర్తులగుట వేదసిద్ధము

౪౧-క. శంకారుజాపహృత్యగ । దంకారునకచలితామృతప్రియముఖస
త్యంకారభక్తియుక్త్యక । లంకారచితార్యనుత్యలంకారునకున్

§ శంకా-భయమునెడు § రుజా-నొప్పియొక్క § అపహృతి-పోఁగొట్టుటయందు § అగదంకారునకు-వెజ్జగువానికి. ఆశ్రితులకు జననామలవలనఁ గలుగు భయమును బాచువాఁడని భావము § అచలిత-చలింపఁబడని-అనఁగా నెడవాయని. ముఖశబ్దమునకు విశేషణము § అమృత-సుధవలె § ప్రియ-ఇంపయిన § ముఖ-వాక్కులయొక్క. ఇటలతుణ్ణ § సత్యంకార-నిజమైన. అనఁగా నిశ్చలమైన § భక్తియొక్క § యుక్తి-కూడికచేత § అకలంక-కాలుష్యము లేకుండునట్టుగా § ఆరచిత-మించఁజేయఁబడిన § ఆర్య-పెద్దలయొక్క § నుతి-స్తోత్రములే § అలంకారునకున్-తొడవుగాఁగలవానికి. కేవలభక్తితోడ సుజనులు చేయు స్తోత్రమునకు సంతసించువాఁడని భావము

౪౨-క. ప్రార్థనపరసురసార్థహి । తార్థకృతత్రిపురదైత్యహాతికిన్ వేదాం
తార్థావనలీలాచరితార్థీకృతబహుమహర్షిహర్షితమతికిన్

§ ప్రార్థన-వేఁడుకోలునందు § పర-ఆసక్తులైన. అనఁగాఁ బ్రార్థించుచున్న § సురసార్థ-వేల్పుగుమికి § హిత-మేలైనట్టి § అర్థ-ప్రయోజనముకొఱకు § కృత-చేయఁబడినట్టి § త్రిపురదైత్య-త్రిపురాసురులయొక్క § హాతికిన్-చావుగలవానికి. అనఁగా దేవతలెల్లఁ బ్రార్థింపఁగా వారికొఱకుఁ ద్రిపురాసురులఁ జంపెనని భావము § వేదాంత-ఉపనిషత్తులయొక్క § అర్థముయొక్క § అవన-పాలనమునందుఁగల § లీలా-విలాసముచేత § చరితార్థీకృత-సార్థకములుగా నొనర్పఁబడినట్టి § బహు-అనేకులైనట్టి § మహర్షి-గొప్పఋషులయొక్క § హర్షిత-సంతసమందినట్టి § మతికిన్-మనస్సుగలవానికి. అనఁగా వేదాంతార్థానుసరణంబుగఁ దానటించి మహర్షులయెన్నికలను సఫలమొందించెనని భావము.

౪౩-క. దక్షమఖధ్వంసునకుం । జక్షూభవదనలకుముదసఖహంసునకున్
భిక్షాసరిరంసునకు । న్నీక్షాసఫలితమనోజవిజిఘాంసునకున్

§ దక్ష-దక్షప్రజాపతియొక్క § మఖ-జన్నమునకు § ధ్వంసునకున్-చెఱిపినవానికి § చక్షూభవత్-నేత్రములగుచు

న్నీ§అనల-అగ్నిదేవుఁడుసు§సుముదసఖ-కలుప ఱేఁడున§హంస-సూర్యుఁడునుగలవానికి§భిక్షా- భిక్షకొఱకుముందు§ గిరంసున వర్ణా-క్రీడించునిచ్ఛతోఁగూడుకొన్నవానికి• భిక్షాటనమూర్తికనుట§వీక్షా-చూపుచేత-సఫలిత-నెఱవేర్పఁబడినస§మనో జ-మన్మథునియొక్క§విజిఘాంసునకుర్ణా-చంపనిచ్ఛగలవానికి •మూడవకంటమన్మథునేర్చినవానికనుట...............

౪౪-క. పశ్యత్ఫాలునకతిదృ। గ్దృశ్యద్రష్ట్రాదిభేదధీజాలునకుర్ణా
వశ్యావిద్యునకుశమా। వశ్యాసాద్యునకునిత్యవైశద్యునకుర్ణా

§ పశ్యత్-చూచుచున్న§ ఫాలునకుర్ణా-నుదురుగలవానికి• నుదుటఁగన్నుగలవానికనుట§ అతిదృక్-చూడనతిక్రమిం చినవాఁడు§దృశ్య-చూడఁదగినవాఁడు§ద్రష్టృ-చూచువాఁడు§ఆది-ఇవిమొదలుగాఁగల § భేద-భిన్నమొందిన § ధీ-బు ద్ధులయొక్క§జాలునకుర్ణా-సమూహముగలవానికి •ధీశబ్దములనుదవుతముబుద్ధిబలంబునఁదన్నుఁజూడరానివాఁడనియుఁ జూడఁదగినవాఁడనియుఁదానెరులఁజూచువాఁడనియునిట్లుభిన్నభావంబులనిరూపణముచేయుదురనిభావము§వశ్య-లో నువచేసికొనఁదగిన § అవిద్యునకుర్ణా - మాయగలవానికి• మాయచేనందఱమోహింపఁజేసినమునీశ్వరుఁడట్టిమాయచే దామోహమడరించునని భావము§ శమ-ఓర్పుచేత•ఇదిదమాదులకుపలక్షణము§అవశ్య-ముఖ్యముగ§ ఆసాద్యునకు-పొం దఁదగినవానికి§శమదమాదిగుణములుగలవారికేలభ్యుఁడని భావము § నిత్య-మైన§ వైశద్యునకు-నిర్మలత్వముగలవానికి -

౪౫-క. దేవాసురనరతిర్య। క్స్థావరబహుజంతుపూర్ణసంఖ్యాతిగరా
జీవభవాండఫలావి। ర్భావాకరవపురుదుంబరద్రుమునకుర్ణా

§ దేవ-వేలుపులు§అసుర-రక్కసులు§నర-మానుసులు§తిర్యక్-పసిపులుంగులులోనగునవి§స్థావర- నిలువరములు ననేకము§బహు - పెక్కులయిన§జంతు- మేకాల్పులచేత§పూర్ణ-నిండిన§ సంఖ్యాతిగ-ఎన్నికకుమీఱిన §రాజీవభవాండ-త మ్మిచూలిగుడ్డులనెడి§ఫల -మఱ్ఱిపండ్లయొక్క§ఆవిర్భావ-పుట్టుకకు§ఆకర- ఇరవయిన§వపుః- మేననెడి § ఉదుంబరద్రు మునకుర్ణా -మఱ్ఱిమ్రానుగలవానికి•అనఁగానసంఖ్యాత చరాచరజంతుసంఘాతసంయుతబ్రహ్మాండభాండసహస్రంబులు వటఫలంబులు వటపుటంబునంబోలెఁదనగాత్రంబునతిమాత్రంబుగనుప్పతిలనొప్పువాఁడని భావము..................

౪౬-క. దీపితరాగశివాత। నూపుంభ్రేక్షునకునాకుపీటిపురాంక
శ్రీపెదవేంకటనృపధీ। రూపాంబకలక్ష్యునకువిరూపాక్షునకుర్ణా

§ దీపిత-ప్రజ్వలితమైన§ రాగ-అనురాగముగల•అనఁగాఁగామోద్రిక్తురాలైనదనుట§శివా-పార్వతీదేవియనె డు§తనూ-కాంతకు§పుంభ్రేక్షునకుర్ణా -మన్మథుఁడైనవానికి§ ఆకుపీటిపురము§ అంక-చిహ్నముగాఁగల§ శ్రీ-సంపద్విశిష్టుఁ డగు§పెదవేంకటనృప-పెద్దవేంకటాద్రిరాజుయొక్క§ధీరూప-బుద్ధిస్వరూపమయిన§అంబక-నేత్రములకు§లక్ష్యునకుర్ణా- విషయమైనవానికి• అనఁగాఁబెదవేంకటాద్రివాలాయమునీశ్వరునిదనహృదయమునధ్యానించుచుండునని భావము § వి రూపాక్షునకుర్ణా-ఇట్టివిరూపాక్షస్వామికి§మీఁదటికన్వయము...

౪౭-వ. సభక్తికసమర్పితంబుగానాయొనర్పంబూనినరాఘవపాండవీయంబునకుఁగథాప్రారంభంబెట్టిదనిన

§సభక్తిక-భక్తితోఁగూడుకొన్నట్టు§ సమర్పితంబుగార్ణా-ఒసఁగఁబడ్డదిగా § నా-నాయొక్క§ఒనర్పర్ణా-రచియిం చుటకు§పూనిన-కడఁగిన§రాఘవపాండవీయంబునకుర్ణా-రాఘవపాండవీయమనుగ్రంథమునకు§కథాప్రారంభంబు- కథారంభము§ఎట్టిదనినర్ణా-ఎటువంటిదనఁగా...


అవతరణిక ముగిసెను.





శ్రీహయగ్రీవాయనమః.

రాఘవపాండవీయము - సవ్యాఖ్యానము - ప్రథమాశ్వాసము.



కథాప్రారంభము.



౧-ఆ-గీ. వెలయు నఖిలభువనములలోన వారణ। నగరిపురమతల్లి నాఁ దనర్చి
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబలన యోధ్య నా। రాజవినుతిఁ గనిన రాజధాని

వ్యాఖ్యానప్రారంభము.

రాఘవార్థము ౼ అఖిలభువనములలోన్ - సకలజగత్తులలోపల॥ ని॥ విష్టపంభువనంజగత్ - అని యమరము ❋ అవారణ - అనర్గళమైన ౼ నగరిపు-ఇంద్రుని యొక్క ౼ రమ-సంపదను • అవారణపదము గమకువిశేషణము ౼ తల్లి-పోషించునది ౼ నాన్-అనఁగా॥ ఉ॥ శ్రీయన గౌరి నాఁ బరఁగు చెల్వలయని సోమయాజి ప్రయోగము ❋ తనర్చి - ప్రకాశించినదై ౼ రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబలఁగా ౼ ఇది యత్యుక్తి- ఇందుకు లక్షణము చంద్రాలోకమందు॥ శ్లో॥ అత్యుక్తిరద్భుతాతథ్యశౌర్యౌదార్యాదివర్ణనమ్। త్వయి దాతరి రాజేంద్ర యాచకాః కల్పశాఖినః- అని ❋ భువనములలోన వారణ- అనుచోట సంధి క- ఆంధ్రభాషాభూషణమందు॥ క॥ మానుగ విభక్తులందుం। బూనిన నురులులకు నచ్చు వోయినఁ బోవున్ అను లక్షణమువలన నుకారము లోపము ❋ రమతల్లియనుచోట॥ గీ॥ తుమనకారాంతరూప ప్రకాశితంబు। లై నపుంలింగములు దక్క నన్నిటికిని। బరఁగ సంబంధషష్ఠి పైఁ బ్రథమ యగును। దంతికన్నులు రమపల్లుతరువుకొమ్మ - అను లక్షణమువలన షష్ఠ్యర్థమందుఁ బ్రథమాంతరూపము ❋ అయోధ్య నాన్-అయోధ్యయనెడి పేరుగలదై ౼ రాజవినుతిఁ గనిన రాజధాని ౼ వెలయున్-సర్వోత్కృష్టమై వర్తించును॥ క॥ కృతిముఖమున దైవనమ। స్కృతి యొండె నభీష్టవస్తుకీర్తన మొండెన్। వితతాశీఃపద మొండెను। బ్రతిపాదింపఁగవలయు భద్రపేక్షన్-అను న్యాయమున వస్తునిర్దేశరూపమంగళము॥ క॥ శుభసుఖగురుత్రయ ధనకన। కభద్రమైశ్వర్యములఁ జేయుఁగవులకుఁ గావ్య। ప్రభులకుఁ గృతులకు మొదల। న్నభజసయనరతగణాళి నుల్లియ రేచా - అని ఛందమందుఁ జెప్పియున్నదిగనుక నాదియందు నగణప్రయోగము ❋ వెలయున్ అను నది శుభపదము-నకారమమృతబీజము. •••

భారతార్థము ౼ అఖిలభువనములలోన ౼ వారణనగరి-హస్తిపురము ౼ పురమతల్లి-పురశ్రేష్ఠమైనది ౼ నాన్-అనఁగా॥ స॥ మతల్లికా మచర్చికా ప్రకాండముద్ఘతల్లజౌ- ప్రశస్తవాచకాన్యమూని యని - అ❋ అవారణనగరిపురమతల్లి యనుచోట॥ క॥ పొసఁగం బల్కెడు నెడఁ బో। ల్పెసఁగిన ప్రథమాంతముల పయిం గదిసిక చటతపలను। గసడదవ ల్రోది వచ్చు కవిజనమిత్రా- అని యాంధ్రభాషాభూషణమందును॥ క॥ ప్రథమాంతవిభక్తుల పైఁ। గథితములగు కచటతపలు గసడదవలగుం। బృథివిని విగజడదబలగుఁ। బ్రథమపు సున్నలుగ నాంతపదముల మీఁదన్ - అని యనంతుని ఛందమందును జెప్పినలక్షణమువలన-పకారమునకు వకారము రావలసినందుకుఁ దాతంభట్లుగారు కవిలోకచింతామణియందు॥ క॥ భిన్నపదప్రథమల పై। నున్న పకారంబు వత్వమొందును వళులన్। మున్నిజరూపము ప్రాసము। నన్నవరూపంబు దాల్చు నాలీకాత్మా- అని విశేషవిధులుగాఁ జెప్పిరి॥ శా॥ ఆ వాలుంగనుదోయి యానగు మొగం బా గుబ్బపాలిండ్ల పెం। పా వేణీరుచి యాతనూవిలసనం బా యొప్పులేఁ జెప్పనౌ। గైవారంబుగఁ గాని యవ్యయడశికఃకంపంబుతోఁ గూడ నా। హా పుట్టింప దె పుష్పధన్వు నయ్యబ్జాక్షి నీక్షించిన నని పిల్లలమఱ్ఱి పినవీరభద్రయ్య గారి ప్రయోగమును॥ ఉ॥ భూసుతకీర్తి బ్రహ్మకుఁ దుఫుట్టఁగ దోడ నెపుట్టు నస్తవ జ్ఞానము నియుప మొకలయును కవిత్రయము వారి ప్రయోగములును వ్రాసినందువలనఁ బ్రథమాంతముమీఁది పకారమున

ఉవకారాదేశము (హ్ర)స్వస్థానమందు నిత్యముగా వచ్చును-యతిస్థానమందు రాదు - ఇతరత్ర యేదైనఁ జెప్పవచ్చునన్న ట్టాయెనుగనుక - వారణనగరిపురమతల్లియని చెప్పవచ్చును - కాఁగా నేసూరపరాజుగారి యీఁదటి పద్యముఁ దమసుపముఖ తసముదాటోపారిపఙ్క్తిరథుఁడని రాఘవార్థమందుఁ జెప్పినారు ✽ ప్రకృతము ॥ తనర్చు-ప్రకాశించినదై ॥ అయోధ్య - యుద్ధము చేయశక్యము గానిది • యోద్ధుః శక్యా-అయోధ్యా యనునర్థమందు ✽ ఋహలోర్ణ్యత్ ॥ తనుసూత్రమున ణ్యత్ప్రత్యయాంతము ✽ విదుఫులు మరుఁదెనుఁగగుసుక నాఁ-అనఁగా ॥ రాజ-విద్వేశ రాజులచేత నైన ॥ పినుటగనినక రాజధాని-సింహాసనస్థలమైనదిక వెలయును- క్రియ.

౨ - క. ఆపట్టణమే లెదుపృథి। వీపాలుఁడు భ్రుకుటిమాత్ర విముఖితసముదా
టోపారిపఙ్క్తిరథుఁడు । దీపించును దారనీతిధృత రాష్ట్రుఁడనన్

భా॥ భ్రుకుటిమాత్ర-బొమముడిచేత నే॥ని॥మాత్రం కార్త్స్న్యే వధారణేయని-అ✽ విముఖిత-పరాఙ్ముఖములుగాఁ జేయఁబడిన ✽ తత్కరోతితిణ్యం తాత్కర్మణి క్తః-అని క్తప్రత్యయాంతము॥ శ్లో॥ సువర్ణదండైకసితాతపత్రితజ్వలత్ప్రతాపావళికీర్తిమండలః అని నైషధము ✽ సముదాటోప-గర్వాతిశయముతోఁగూడినక అరి-శత్రువులయొక్క పఙ్క్తిశ్రేణులయొక్క రథుఁడు-రథములుగలవాఁడు • విముఖితపదముకు రథపఙ్క్తి విశేషణముక ఉదారనీతి-ఘనమైననీతిగలవాఁడు॥ని॥ ఉదారో దాతృమహతోః-అని-అ✽ ధృతరాష్ట్రుఁడు ద్దీపించును॥ రా॥ భ్రుకుటిమాత్ర విముఖితులైన సముదాటోపారులుగలవాఁడు ॥ పఙ్క్తిరథుఁడు-దశరథుఁడు॥ని॥ పఙ్క్తిస్స్యాద్దశమచ్ఛందోదశసంఖ్యావళీషుచ- అని విశ్వనిఘంటు ✽ ఉదారనీతిచేత ॥ ధృత-ధరింపఁబడిన ॥ రాష్ట్రుఁడు-దేశముగలవాఁడు ॥ అనన్-అనఁగా ॥ ఉద్దీపించును- క్రియ

౩ - చ. తెలివిన తిప్రగల్భుఁడసదృశ్బలుఁ డాతఁడు భీష్మచాపకౌ। శలమె సహాయమైయ
మరశత్రుల నేపడఁపన్వలంతియై । నిలుకడ నేలె విశ్వధరణి గనమిత్ర కులంబు వై
భవోజ్జ్వలతఁ దలిర్పఁ బౌరవసుసంతతి రాజులకెల్ల హెచ్చుగన్ ✽✽✽✽✽✽

రా॥ అసదృశ్బలుఁడు-సరిలేనిబలముగలవాఁడు॥ని॥సదృశస్సదృశస్సదృక్-ని-అ✽ ఆతఁడు-దశరథుఁడు ॥ భీష్మ-భయంకరమైన ॥ చాపకౌశలమె-వింటియందలి నేర్పే • ధనుర్విద్యయనుట ॥ సహాయమై ॥ అమరశత్రులన్-అసురులను ॥ పడఁపన్-కొంచెముపఱుచుచుండఁగా ॥ వలంతినై సమర్థుఁడై ॥ తనయొక్క ॥ మిత్రకులంబు సూర్యకులము॥ని॥ద్యుమణిస్తరణిర్మిత్రః-అని-అ✽ వైభవములయొక్క ॥ ఉజ్జ్వలతన్-అధిక్యముచేత • తల్పాగ్యయాంతము ॥ తలిర్పన్-ప్రకాశించునట్లుగా ॥ పౌర-పట్టణపు వారియొక్క ॥ వసు-ధనములయొక్క॥ని॥వసురత్నే ధనేపి చ యని-అ✽ సంతతి - సమూహముక రాజులకెల్లక హెచ్చుగన్-అధికమగునట్లుగాక విశ్వధరణిన్-సమస్తభూమిని॥ని॥విశ్వంకృత్స్నమ్ శేషమ్ని-అ✽ నిలుకడన్-వంశపారంపర్యముగా ॥ ఏలెను • రాజులయొక్క సంపదయును క్తసిద్ధము-ఇది కావ్యార్థాపత్త్యలంకారము॥ శ్లో॥ కైముత్యేనార్థసంసిద్ధిః కావ్యార్థాపత్తిరిష్యతేయని॥ భా॥ తెలివిన్ బుద్ధిచేత ॥ అతిప్రగల్భుఁడు - అసదృశ్బలుఁడు-దృష్టిబలసహితుఁడు కానివాఁడు ॥ ధృతరాష్ట్రుఁడు ॥ భీష్మునియొక్క చాపకౌశలమే సహాయమైయమరఁగా శత్రులను ॥ పడపన్ పట్టుపెట్టుటకు ॥ వలంతియై ॥ మిత్రకులంబు-బంధువులయొక్క కులము ॥ తలిర్ప ॥ పౌరవ-పూరుసంబంధమైన ॥ సుసంతతి-సత్కులమందుఁగల॥ని॥సంతతిర్గోత్ర జననకులానియని-అ✽ రాజులకెల్లన్-యయాతిభరతుఁడు మొదలయిన రాజులకందఱికిని ॥ హెచ్చుగ ॥ ఏలెను- క్రియ.

౪ - క. సుబలతనయగుణమహిమం। బ్రబలితనకు దారధర్మపాలనలీలన్
సొబగొందివ న్నెదేఁగా। విబుధస్తుతుఁడవ్విభుండు వెలసెన్నగణిన్

భా॥ సుబలతనయ-గాంధారిక గుణ-సౌశీల్యాదిగుణములయొక్క ॥ మహిమన్- మహిమచేత॥క॥ విసుతద్వితీయస ప్తమి । కినిమటి మూఁడవవిభక్తికినిన్ గానౌ। వినని౦పుపుట్టుపట్టున । నను వెటిఁగి ప్రబంధములఁ బరోయాంబు ధిశయనా

అనికపిలోకచింతామణియందు ॥ ప్రబలితసుస ॥ ఉదారధర్మ-స్మృత్యుక్తమైనభార్యాధర్మముయొక్క • పతివ్రతాచారముయొక్కయనుట॥ శ్లో ॥ ఆర్తార్తేముదితేహృష్టాప్రోషితేమలినాకృశా - మృతేమ్రియేతయాపత్యౌసాస్త్రీజ్ఞేయాపతివ్రతా యనిస్మృతి ॥ ని॥ధర్మఃపుణ్యేయమేన్యాయేస్వభావాచారయోఃక్రతౌయని - అ ✻ పాలనలీలచేత॥ శ్లో॥ ప్రదిత్సతస్స్వంపితురంధమాత్మనోనిశమ్యభర్తారమగాధసమ్మదా-అరుంధతీకీర్తిమసౌనిరుంధతీబబంధపట్టేనదృశౌపతివ్రతాయని బాలభాగవతమందుననుజెప్పియున్నదిగనుక ✻ సొబగొందిన - ఒప్పినదై ॥ వన్నెదేఁగా ॥ శ్లో ॥ అనసూలాంచిమలాంగింకుశలాంకులజాంసుశీలసంపన్నామ్ । పత్నీలకారాంభార్యాంపురుషగుణ్యాధికోలభతే యనిచెప్పవురుగనుక ✻ విబుధస్తుతుఁడు-పెద్దలచేతస్తోత్రముచేయఁబడినవాఁడు॥ని॥ విబుధఃపండితేదేవేయని-వి ✻ అవ్విభుఁడు. ఆధృతరాష్ట్రుఁడు ॥ వెలసెను.

రాజ ॥ సుబలత-బలిమి•బహువ్రీహిమీఁదితల్ప్రత్యయాంతము ॥ నయగుణమహిమచేతఁబ్రబలియుదారధర్మపాలనలీలచేతసొబగొందితనకువన్నెదేఁగా• ఈయర్థమునసుబలతయనునదికర్తృపదము ॥ విబుధ-దేవతలచే ॥ స్తుతుఁడు ॥ అవ్విభుఁడు-దశరథుఁడు ॥ వెలసెను ✻ అర్థాంతరము ॥ సుబలతన్-బలిమిచేతను ॥ అయగుణ-భాగ్యలక్షణములయొక్క ని॥ అయశ్శుభావహోవిధియని - అ ॥ ని॥ గుణఃప్రధానేతరభాగాదౌమౌర్వ్యాంసూదేవృకోదరేయని-వి ✻ మహిమచేతబ్రబలి ॥ ఉదారధర్మపాలన-మస్తనిగ్రహశిష్టానుగ్రహాదిధర్మములయొక్కసంరక్షణము ✻ న్యాసశ్రంధోయుచ్ఛాసియా ప్రత్యయాంతముగనుకఁబాలనాశబ్దము స్త్రీలింగము॥ఉ॥ పాండవసైన్యసంఘపరిపాలనసేయనితండయుంచుగ్ర।స్తుండభిషేకసంపదపశోభితుఁజేయఁగననిసోమయాజియు స్త్రీలింగముగాఁబ్రయోగించినాఁడు-ఇటువంటిశబ్దములుల్యుట్ప్రత్యయాంతములైనపుంనపుంసకలింగములునవునుగనుక రెండులింగములునుగలవనిముందునుజెలిసికొనునది ॥ వన్నెదేఁగా• ఈయర్థమునధర్మపాలనయనునదికర్తృపదము ॥ వెలసెను

౫-క. అనినీడులేనికడిమిం। దనరారునతిప్రతాపితదనుజుఁడతఁడు
ర్వనిగలనృపతులనందఱు। నరికరిగాఁపులుగఁజేసెనదృప్తస్ఫురణన్

తా॥ అనిన్-యుద్ధమునందు ॥ కడిమిన్-శౌర్యముచేత ॥ తనరారునట్టి ॥ అతిప్రతాపితదనుజుఁడు-మిక్కిలితపింపఁజేయఁబడినదనుజులుగలవాఁడు॥శ్లో॥ సకలసేయుగమూర్ధ్నిసహాయతాంరఘుపతర్గప్రతిపద్యమహారథః। స్వభుజవీర్యమవాపయదుచ్ఛ్రితంసురవధూరవధూతభయాశరైః-అనికాళిదాసుచెప్పినాఁడుగనుక ✻ అతఁడు-దశరథుఁడు ॥ నృపతులనందఱినరిగాఁపులుగఁజేసెను ॥ ఖా ॥ అతిప్రతాపి-అధికప్రతాపముగలట్టితసనుజుఁడు-ఆధృతరాష్ట్రునితమ్ముఁడైనపాండురాజు• కర్తృధారయము ॥ తనరాదనుక ॥ అతఁడు-ఆపాండురాజు ॥ నృపతులనరిగాఁపులుగఁజేసెననియన్వయము

౬-క. తానన్నమాటయింద్రుసా। నైనవలఁఘ్యముయిపేర్చునట్లుగనెంతేఁ
బూనికచెల్లింపుచుజగ। తీనుతవిక్రముఁడొనర్చెదిగ్విజయంబున్

తా॥ తానన్న-అన్నమాట-జ్యేష్ఠుఁడైనధృతరాష్ట్రునివాక్యము ॥ కడమ-రెంటికిసరి॥ రా ॥ తానన్నమాట-తానాడినమాట

౭-సీ. దృఢిఁగుంతిమద్రభూపతులనెయ్యపుఁగన్యకలననవాలుఁగూపులజయించి। యలరాజునతనుజయశ్రీలవరియించె
యువనసౌరాష్ట్రభూనాథులగెలిచె। ద్రవిడకళింగసాల్వవిదర్భవసుధాధిపతులనోడించికప్పములుగొనియెఁ।
జోళనేపాళపాంచాలకేరళమత్స్యవత్సభూపతులగర్వమడఁచె। శకయవనగంధరఘుర్జరకాశ్మీరసింధు। లాట
భూపాలముఖ్యులనోటువఱచె। జగతిఁగోసలకేకయమగధులతన। యలవరించినయాజ్ఞలోమెలఁగఁజేసె ✻ ✻

తా ॥ ధృతిన్-ధైర్యముచేత ॥ కుంతిమద్రదేశాధీశ్వరులను ॥ నెయ్యపుఁగన్యకలన - ఇంపైనకోమలీకమునసేయనుటకు ఈదిక్కున [illegible] కావ్యాలంకారమాడానిశియంతు।గీ।విశ్రుతులుహేమచంద్రత్రివిక్రమాదు।లొసఁగఁజూపిరిప్రాకృతంబునకుఁదోషానంద్రభాషయాఁప్రాకృతాహ్వయమెకానవలయుఁ [illegible] బులువరుసఁదెలియ ॥ వనల

కసిద్ధాంతరములు।పొడివినవర్ణములుదూలిపోఁబలుకఁగనర్థమై ప్రాకృతనిభమగు । నదితద్భవపదమునాఁగనభిమతమ య్యెనని చెప్పినలక్షణమువలన - కన్యకాశబ్దము ప్రాకృతమున * మనయానామ్ - అధోవర్తమానానాంమకారనకార యకారాణాంలోపస్స్యాత్తనికియ్యవడికిలోపమువచ్చి * శేషాదేశస్యాహోచో ఘోః-అదశిష్టస్యాచఃపగస్యసంయుక్తా దేశస్యాహరస్యహాలోద్విత్వంభవతియనినకారద్విత్వమునువచ్చియంత్యకకారములుప్తమైయుపర్యకారమునకుయకార శ్రవణమురాఁగా-కన్నయా-అనియుండును- ప్రాకృతాపభ్రంశరూపమైతద్భవమయ్యెనేనిఁదెనుఁగునఁగన్నియయ నవలెను-కన్యాశబ్దమేతద్భవమయ్యెనేనిగన్నెయనియుండునుగనుకబహువచనమందుఁగన్నియలుకన్నెలనవలెఁగాకభా రతార్థమందుఁగన్నెకలనికన్యకాశబ్దముమీఁదనంత్యకకారముయకారముగాకయేమద్వైత్వమువచ్చి తెనుఁగైయుండమ ఎట్టువిచారించినను-రెండర్థములకుసరిపోదనిసందేహింతురు-గ్రంథకర్తకన్నెకలననయనిమొత్తమునిలువఁజెప్పలేదు-అది లేఖదోషము॥గీ॥ పుడమిస్త్రీలింగశబ్దంబుకడకకార-మునకుతచ్ఛయకారంబుగనఁగఁగొన్ని - మొదలనెత్వంబునగుఁగి య్యవడియు నగును-జడ్డయగుచోటనైశాటచక్రశమన॥గీ॥వధునికకుఁజెల్లువదినియవదినెయునఁగ।వర్ణికకుఁజెల్లువన్నియ వన్నెవన్య - యనఁగనీరీతినతాక్షితఁబునకుఁజెల్లు- మంత్రియముదొడ్డమునైమువుత్యమనఁగ।ముక్తమేమహాక్షితము-అనిక విలోకచింతామణియందుఁజెప్పినలక్షణమువలనఁగన్యకాశబ్దముమీఁదఁదెనుఁగునఁగన్యయనికియ్యవడియుండనేచెప్పినా రు-కాఁగాభారతార్థమందుఁగన్యకలనని చెప్పవచ్చును॰తత్సమపదము§ప్రకృతము§ వాలుమూపులఁ-తీక్ష్ణబాణములచేత§ జయించి§అతను-విస్తారములయిన§జయశ్రీలనువరియించెను § కోసలకేకయమగధులయొక్క § తనయలఁ-కౌసల్యాకై కేయీసుమిత్రలను§వరించినయాజ్ఞలోమెలఁగఁజేసెను॰తనయులవరించికోసలకేకయమగధులనుదనయాజ్ఞలోమెలఁగఁ జేసెననియుఁజెప్పవచ్చును॥భా§కృతిఁ - సంతోషముచేత॥ని॥ధృతిర్యోగాంతరేధైర్యేధారణాధ్వరతుష్టిషు-అని.వి * కుంతిమద్రభూపతులయొక్క § నెయ్యపుఁగన్యకలఁ-కుంతీమాద్రులను§ననవాలుఁమూపులఁ-పుష్పబాణములచేత § జ యించి§అలరారు ఒప్పుచున్న §అతను-మన్మథునికి§జయశ్రీలఁ-జయశ్రీలయినవారిని§కన్యకలనువిశేషణము§ వరియిం చెఁ-వివాహమాడెను§కడమసమానార్థము§కోసలకేకయమగధులఁ-ఈదేశములరాజులను*తద్రాజస్యబహుషుతే నైవాస్త్రియామని-ఆప్రత్యయలోపము * తనయొక్క§అలవరించిన-నియమించిన॥క॥అచ్చుగఁబెరయచ్చులపై- యచ్చుయకారంబుఁదాల్చునజలాయిరావే - యిచ్చయపూర్వమునావిని - యచ్చెగునైయుండేనానుదాహరణంబులని యాంధ్రభాషాభూషణము * ఆజ్ఞలోమెలఁగఁజేసెను.

౮ - సీ, కొందఱుతనవార్తకోనసోఁకినంతనకొందఱువృత్తాంతగుణతకతనఁ। గొందఱుభేరినిర్ఘోషంబులాలించి
కొందఱుబలరజోబృందమరసి।కొందఱునాసీరకోలాహలంబుఁగొందఱుమణికేతుకోటివీక్షఁ।గొందఱు
కోదండగుణటంకృతులువినికొందఱుహయక్రియాకులతఁజెంది।కొందఱొకటిరెండేటులకోలఁదిగలిగి।వివి
ధదిగ్దేశనృపతులువిరిగిపాఱి।నవనియందునుయుద్ధవిహారమునకు।మాఱులేకయవిహరించెమనుజవిభుఁడు

భా॥రా॥ రెంటికిని సమానము § భేరినిర్ఘోషమనెడుచిహ్నఁదెనుఁగుసప్తమి.

౯ - మ, తలఁపంజొప్పడియొప్పెనప్పడుతమద్యజైత్రయాత్రాసముత్కలికారింఖదసం
ఖ్యసంఖ్యజయవత్కంఖాణరింఖావిశృంఖలసంఘాతధరాపరాగపటలాక్రాం
తంబుమిన్నెగనర్గళభేరీరవనిర్గళద్గగనరేఖాలేపపంకాకృతిఁ॥ * * * * * *

రా॥భా॥ రెండర్థములకుసమానము§తతి -ఆరాజుయొక్క§ఉద్యత్-ప్రకాశింపుచున్న§జైత్రయాత్రయందు§స ముత్కలికా- అధికోత్కంఠచేత॥ని॥ఉత్కంఠోత్కలికేసమేయని-అ * రింఖత్-సంచరింపుచున్న వై§ అసంఖ్యములై న§సంఖ్య- యుద్ధములయందు॥ని॥మృధమాస్కందనంసంఖ్యమని-అ * జయవత్-జయములుగలవియునైన § కంఖాణ- అశ్వవిశేషములయొక్క§రింఖా-గొరిసెలచేత§విశృంఖలమానట్టుగా§సంఘాత-త్రొక్కఁబడిన§ధరా- భూమియందుఁగల§

పరాగ-ధూళియొక్క § పటలముచేత § ఆక్రాంతంబు-ఆక్రమింపఁబడినదై నక్షమిన్నైగు-ఆకాశగంగ.క న్నుపసమున్నలన
గ్రహములైన ఖేచరవములచేత § నిండిత్-పగులుచున్న § గగన-ఆకాశముయొక్క § రేఖా-బటికెలకు § ఆత పాన్ని మై §
పఁక-బురదయొక్క § ఆకృతిన్-సామ్యముచేత § తలఁపన్-ఊహించుటకు § చొప్పడి-యుక్తమై § ఒప్పెను॥ శ్లో॥ సంబంధాతి
శక్తిస్స్యాద సంబంధే యోగకల్పనమ్। సౌధాగ్రాణి పురస్యాస్య స్పృశంతి విధుమండలమ్॥ సంబంధాతిశయోక్త్యలంకారము

౧౦-చ. తురగఖురాహతక్షితిజధూళిచయస్థగితాంబరంబుతో । నొరయుచుఁ దప్పకుండ
గజసముత్కరమున్ను మూడనొప్పెది । క్కరివరయూథముత్సరవిగాఢతఁ జేసిన
మస్తమైన యుద్ధరదనపైకి నెత్తుకొని తాల్చెడినో యనఁ జుండఁ జూపఁబుల్ ॥ ❋❋

భా॥ తా॥ రెంటికిసమము-సులభము.

౧౧-మ. జవవద్ఘోటకపాటితక్షితిరజస్సంక్రాంతి చేనింకుసిం । ధువులంగ్రన్న యనుదివ్యకీర్తి
పికీఁదోఁత్రోనించెఁదన్నాగముల్ । నవనిర్యన్మదనిర్ఝరౌఘమునఁ శుండాశీకరో
ర్ధ్వప్రవర్షవిధిం దానను జేసిసింధురముల ప్రఖ్యాతి గాంచెఁ గిరుల్ ॥ ❋❋❋

రా॥ భా § రెంటికిసమము § ఇంకు-ఇంకెను § సింధువులన్-సముద్రములను ఆకాశగంగను॥ నీ॥ దేశే నదవిశేషేఽబ్ధౌ
సింధుర్నా సరితి స్త్రియామ్-అని-అ❋ సేనాధూళి సర్వత్ర వ్యాపించి యాకాశగంగను సముద్రములను నింకించెనని యతి
శయోక్తి § నన్నాగముల్-ఆ సేనాగజములు § నవనిర్యన్మదనిర్ఝర-రౌఘములచేతను॥ ని॥ ప్రవాహో నిర్ఝరో ఝరః-అ
ని-అ॥ నీ॥ ఓఘో బృందేంభసాం రయే యని-అ❋ శుండా-తొండములయొక్క॥ ని॥ శుండా తు బలహస్తిన్యాం మదిరా కరిహ
స్తయోః-అని-వి❋ శీకర-జలకణములయొక్క § ఊర్ధ్వ-ప్రవర్షవిధిన్-పొడవుగాఁ జల్లుటచేతను § ఉర్వికిన్-భూమికి § ది
విక్-§ ఆకాశమునకును. క్రమాలంకారము॥ క॥ వ్యోశబ్దమునకు దివియును । భూశబ్దంబునకు భువియుఁ బూనఁగవలయున్ ।
నాశబ్దము నావయగు । న్యాసితరాజన్వదంబు రాజనఁ జెల్లునని తాతంభట్లు❋ క్రమ్మఱన్-తిరుగ § నించెను॥ క॥ స్థావరతిర్య
భూధరాధిప-హిమవంతునియొక్క కన్యకామణి-కుమారియైనపార్వతియొక్క పుణ్య-పవిత్రములైనట్టి పాదప యోజ-పాదపద్మములందున్న లాక్షా-లత్తుకచేత పధితవృద్ధిపొందఁబడినట్టి అరుణములైనట్టి గైరికద్యుతి-జేగురులకాంతి గలట్టి హేమకూటపర్వతమందు నగు లీలా-క్రీడావిలాసము అధికాదర-మిక్కిలి ఆదరముగలవాఁడా సాధు-సత్పురుషులచేత సాధిత-వశముగాఁజేసికొనఁబడినవాఁడా హైమవతీ-గౌరియొక్క అనుగుంజన-ప్రేమపురస్సరముగా నవ్వుకొనుటచేత ఆరాధిత-ప్రార్థింపఁబడినవాఁడవై స్మర-మన్మథునినిమిత్తమై మోదిత-పిడిపింపఁబడినట్టి ఆత్మ-తననిమిత్తమైనట్టి పురాతన-పూర్వకృతమైనట్టి అపకృతి-అపకారముయొక్క స్మృతీ-స్మరణగలవాఁడా పార్వతి ప్రార్థనవలన మన్మథునిఁ దిరుగ బ్రతికించినవాఁడనుట.

గద్యము. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్తాగసారస్వత సంపదానంద నందవర
కులక్షీరపారావారరాకాసుధాధామముగ్ధరాజగణపయామాత్య పెదరామధీమణిప్ర
ణీతంబైన రాఘవపాండవీయాదర్శంబునందుఁ దృతీయాశ్వాసము-సంపూర్ణము.



శ్రీహయగ్రీవాయనమః.

చతుర్థాశ్వాసము.

౧-క. శ్రీరుచిరతుంగభద్రాతీరాస్పదయాకువీటితిమ్మాగ్రతనూజాగాధితనిత్యదయాం
కూరపిరూపాతు హేమకూటాధ్యక్షా ॥ వ- అవధరింపుమక్కాలంబున।
౨-క. తనయేలికసానికడకుఁ। దనగుఘనైశ్వర్యరక్షితదనుజుఁడఘవ।
ర్తనుఁడే తెంచిన నప్పా।వనిపతిహితవృత్తినడఁగవతిఁ లెమిగులన్ ॥

ఘనైశ్వర్యమును రక్షి-రక్షించెడు వాఁడును దనుజుఁడు-సుభేష్టతమ్ముఁడయి రకీచకుఁడు ఏ తెంచిన అప్పావని-ప్రాపకమిగుల వడఁగివతిఁ లెక్-అణఁకువతో నుండెను॥ తాను తనయేలికసానికడకున్ - సీతవద్దికిని ఘనైశ్వర్యముచేత రక్షిత-రక్షింపఁబడిన దనుజుఁడు-రాక్షసులుగలవాఁడును అఘవర్తనుఁడు - పాపకర్ముఁడైన రావణుఁడు ఏతెంచినన్-రాఁగా పావని-పవనపుత్రుఁడైన హనుమంతుఁడు పతిహితవృత్తినడఁగివతిఁ లెను. పతిహితవృత్తమైన వానికిఁ దద్భార్య చిత్తశుద్ధిని శోధించెడుచోటనణఁగియుండుట ధర్మమేగనుక రావణునియొక్కయు నా సీతయొక్కయు సంభాషణప్రకారము వినఁ గోరి తొలఁగించుకొనకయుండెననుట-

వ-అప్పుడు ౩-చ. అతనుఁడు దత్సతిద్యుతిసహాయతనెంతయుఁ గ్రొవ్వియవ్విని।జితరిపునింద్ర
జిద్గురువిజృంభితవైభవు దేహసారత। జితశతకోటిసింహబలునిగ్గు సెడంగ
దుఁగాసిసేసెన।ద్భుతముగదా యొసంగు నెడఁబొల్లగు నెవ్వరియొట్టి పెంపులున్ ॥

తాను అతనుఁడు-మన్మథుఁడు దేహసారముచేత జిత-జయింపఁబడిన శతకోటిసింహములయొక్క బలముగలవానిని ఇంద్రజిద్గురున్-రావణుని గాసిచేసెను॥ ఘా ఇంద్రజిత్-గెలిచిన గురు-అధికమానట్టుగా విజృంభిత-విస్తరించినట్టి వైభవముగలవానిని దేహసారత జితమైనట్టి శతకోటిన్-వజ్రాయుధముగలవానిని సింహబలున్ - కీచకుని గాసిచేసెను ఈపద్యమునందర్థాంతరన్యాసము

౪-సీ, అట్లనంగుఁడునొంచినదుర్దాత్ముఁడుపౌతి ప్రత్యనిధినాసతీలలామ। ననుచితోక్తులుపెక్కులాడియనిందియు

దీని నెక్కైనసాధించినామ। ప్రాణంబుగక్షింపుఁడ నిమూత్తికలస్వసన్మానగాంభీర్యహీనత నెఱఁగుచుఁ। దావె ని
యును జెప్పఁదగునట్టిసద్బుద్ధులప్పని వారించి చెప్ప నేఱది। తనకుననుకూలమయిన చందంబునడపెఁ। బెచ్చు పెతి
గెడుతమకంబు పేర్మిఁ దాన। యాకేఁబలుమాఱుఁ జేరి సేనలప్పుల ఱది। యునుమనోజవికారవర్తనలుసలిపె॥

భా॥ అట్లనంగుఁడున్ అస్తురాత్ముండు - కీచకుఁడున్ పాతివ్రత్యనిధిన్ - ద్రౌపదిన్ నీని నెక్కైనన్ సాధించి - చేకూర్చిన్ నాదు ప్రాణంబురక్షింపుడఁని. ప్రాణశబ్దమునకు - ప్ర. ఉపసర్గముగనుకయుటికిని ల్లవి పైన నిమూత్తికలను స్వసన్ - అక్క - వైనను శోణము॥ ని॥ భగినీస్వసాయని - అ॥ సద్బుద్ధులు - మంచిబుద్ధులున్ అప్ప - అక్క - న్ ఆకెన్ - ఆ యమనున్ వికారవర్తనలు సలిపెను.

రా॥ అట్లనంగుఁడున్ అస్తురాత్ముండు - రావణుఁడున్ ఆ సతీలలామన్ - సీతన్ నిమూత్తికలను సన్మాన - అభిమానము యొక్క - ఆ ప్రయోజన గాంభీర్య - గాంభీర్యగుణము యొక్క - యొక్క హీనత చేతన్ అగుచుననుటన్ సద్బుద్ధులు - మంచిబుద్ధులను అప్పనిన్ - ఆ ప్రయోజనమున్ మనోజవికారవర్తనలుసలిపెను

వ- అప్పుడప్పతివ్రతాతిలకంబు

౫-సీ. ఓరిమూఢాత్మ మశ్చారిత్రనీత్రుల్లుటయ కానిబుద్ధినేమియు నెఱుఁగవు। బ్రతికెడుచందంబు భావింప వేపురు
నాకీశులైనగంధర్వవరులు। చదలి జపబహులతుశతసంఖ్యలైన రాక్షసయక్షముఖులెన్నకకసుమిగిలిన। మన్నాథ
దోర్బలాభ్యున్నతినడఁగ కమించఁజాలరుని గ్రహించిరేని। తప్పగా క్రమమిదెనీమదంబునడఁప। నున్నయడనీవు
మనసాసయుండె నేని। శరణుచొరుము తదంఘ్రితామరసములకు। దడయకిపుడిట్లు కృతమైనతప్పుగావ॥

రా॥ ఓరిమూఢాత్మ - న్ బ్రతికెడుచందంబున్ భావింపన్ - విచారించుకొనుటకు. పఱుంగవని క్రిందటికన్వయము - న్ వేపురు వేలసంఖ్యలైనన్ నాకీశులైనన్ - దేవేంద్రులైనఁగాని॥ భా॥ బ్రతికెడుచందబు భావింపున్ పపురు - అయిదుగురున్ నాకన్ ఈశులైన గంధర్వవరులు. కడమయేకార్థము సులభము

౬-వ. అనుమాటలువిని వాఁడనాదరముల్లాసంబున వెడనవ్వునివ్వటిల్లనవ్వనితనెఱింగనుంగొని। రెంటికిసరి

౭-ఉ- చేలపుగావె నీపు వెఱపించెదు పీరిని వారిఁజోలెద। నోర్నలిదాంగినాకునిలనోప
రురుద్రముఖానిలామరుల్। వాఁడుఁగుయుక్తులించులఁగలంకెదఁగాని తావక। భ్రూ
లతికాధనుస్సు ఖరదపూర్వవిజృంభణమన్మథోద్ధతిన్॥ రెంటికిసరి

౮-చ. వినుమిఁకఁ బెక్కులేలయలివేణి నిజంబుగనీకృపావలో। కనమిపుడబ్బకున్నఁ రతి
కాంతుని చేనిమిషంబునిల్వనో। పననిరసోద్ధతింబలుకఁ బావనియాసతివాఁ
డుబల్మిఁబట్టునోయనుశంకయప్పుడుగడుంబొడమ దనయాత్మలోపలన్॥

భా॥ వినుమన్ అలివేణి - ఓద్రౌపదీ పలుకన్ - పలుకఁగాన్ పావని - పవిత్రురాలయిన ఆసతి - ఆ ద్రౌపది న్ వాఁడు - కీచకుఁడున్ బల్మిఁ బట్టునను శంక పొడమన్ తనయాత్మలోపలను ముందరిపద్యమునకన్వయము॥ రా॥ వినుమన్ పలుకన్ పావని - పవనపుత్రుఁడైన హనుమంతుఁడున్ ఆసతిన్ - ఆసీతను బల్మిఁబట్టునో యనుశంకన్ తనయాత్మలోపలన్ అనుకొనెననుమాట

౯-క. తతభీమభుజబలంబున। నితనిమదంబడఁపకున్న నెంతయువిపరీ।
తతవచ్చుఁదప్పదిపుడన। మతిఁబూనిమరల్చెదమితమన్యుత్వరతన్॥

రా॥ భీమ - భయంకరమైనన్ అను - అనెడిన్ మతిన్ బూనిన్ అమితమన్యుత్వరతన్ - పెంచఁబడినరోషాతిశయము గలవాఁ డాటచేతన్ మరల్చెన్ - ఆతలంపు నుద్రిప్పుకొనియెను॥ భా॥ భీమ - భీముని యొక్క భుజబలంబున్ అను మతిన్ - అంగీకారమును న్ పూని న్ మితమైనన్ మన్యుత్వరతన్ - కోపముగలదానౌట చేతన్ మరల్చెన్ - కీచకునిదిసుగనంపెను న్ ఇప్పుడు అంగీకరించి భీముని చేత సంహారింపించెదననుట.

౧౦-క. అని వార్యమాణరోషం। బునవపనిజయుక్తిధార్ష్ట్యముదలిర్పఁగన।
మ్మనసిజవశుభులుమగుడిఁ। దనిదాఁ తెఱ నప లెనతని చేఁతకునంతన్

భా॥ తాని- ఈ ద్రౌపది మనస్సులోననుకొని వార్యమాణరోషంబునన్- రోషముచేతను ... మాత్రమైనను యుక్తిధార్ష్ట్యమున్- మాటలదిట్టతనము లేక యినుమడించియు నిజపవరున్- మహాశరుండైన వానిని నగడించియు అనిచి వేసిన ... డకేన్ - విచారపడెను॥ తా॥ అనివార్యమాణ- నివారింపశక్యముగాని రోషంబుచేత అవనిజ- సీత • కడగని • రావణుని దిట్టిపొమ్మనెననుట

౧౧-ఆ-గీ. సూపకారవృత్తిదీపింపవనాయుతి। యున్న వాసమాత్రిఁ జెన్నుదొరఁగు
నగ్గుణాభిరాముడగ్గరితదర్శ। నముయథోచితవిధినమరఁ జేసి

తా॥ పసు- లెస్సైన ఉపకారవృత్తి- ఉపకారవర్తనము దీపింప- ప్రకాశించునట్టుగా మారుతియున్- హనుమంతుఁడు నూతనమైన అసహ- అధికమైన ఆర్తిన్ -పీడచేత॥ ని॥ ఆర్తిః పీడాధనుష్కోట్యోః- అని- అ॥ చెన్నుదొరఁగు- అన్నగారైన అగ్గుణాభిరామున్- సీతను తద్దర్శనము చేసి॥ భా॥ సూపకారవృత్తి- వంటలవానిరీతిని మారుతియున్న- భీముడుండెడి వాసము- గృహమును గుణాభిరామ- ద్రౌపది దగ్గఱి తద్దర్శనమును

౧౨-వ. నిజవృత్తంబెల్ల నెఱింగించి తన రాకచందంబు వివరించి యిట్లనియె — రెంటికిసరి

౧౩-శా. కల్యాణీభవదీశ్వరాజ్ఞమహిమం గ్లైన్యరాఘాటబాహుళ్యోద్యుక్తజంతుఘో
రవనవాసోదన్వదుల్లంఘనా। కల్యాణాతిశయంబు నాకుఁ దన వాక్సంకోచనం బేల
ని। స్తుల్యత్వద్వరశక్తిగల్గ మునకెందున్లేవ సాధ్యార్థముల్॥ ❖❖❖❖❖❖❖❖❖

భా॥ కల్యాణీభవత్ -శుభమవుచున్నట్టి వనవాసము నెడిక ఉదన్వత్ -సముద్రముయొక్క దాటుటయ నెడి కల్యాణాతిశయంబు కల్గెనని క్రిందటి కన్వయము నాకు వాక్సంకోచనం బేల త్వత్ -నీయొక్క వర- శ్రేష్ఠమైన శక్తిసామర్థ్యము కల్గ అసాధ్య- సాధింపశక్యముగాని అర్థముల్ - ప్రయోజనములు లేవు॥ తా॥ కల్యాణీ* సంబుద్ధి భవదీశ్వర- నీపతియైన రాముని యొక్క ఆజ్ఞమహిమ చేతను రాఘాట- తడలేని బాహుళ్యముచేత నద్యుక్తములైన జంతువుల చేత ఘోరమైన వన- ఉదకమునకు॥ని॥ జీవనం భువనం వనమ్- అని- అ॥ వాస- స్థానమైన ఉదన్వత్ - సముద్రముయొక్క ఉల్లంఘనా- దాఁటుటయనెడి కల్యాణ- శుభముయొక్క అతిశయంబు నాకు• కల్గెనని యన్వయము॥ త్వద్వర- నీకుఁ బ్రియుఁడైన రాము

౧౪-క. అతిశీఘ్రమె తెగఁజూడుము। హతగుణు నీ ద్రోహినోర్చునది యేయకటా (నీయొక్క • కడమసరి
యతివభవత్ప్రియబాహూ। ద్ధతిదురహంకారులైన దస్యులచేఁతల్

తా॥ హతగుణున్- చెడ్డగుణముగల వానిని ఈ ద్రోహిన్- రావణుని తెగఁజూడుము- చావఁజూడుము అతివ• సంబుద్ధి భవత్ప్రియుని యొక్క బాహూద్ధత- భుజబలము దస్యుల- శత్రువుల యొక్క చేఁతలు- దుశ్చేష్టలను ఓర్చునది యే॥ భా॥ ఈపద్యమంతయును ద్రౌపది భీమునితోననెడుమాటగా ఈ ద్రోహిన్- కీచకుని తెగఁజూడుము- సంహరింపుము భవత్ప్రియ- నీప్రియుఁ డాలైన అతిప్రబాహూద్ధతి చేత దురహంకారులైన* కడమసరి. ....

౧౫-సీ॥ ఇది యొండు నాపలుకు- మది జేర్పు మాత్మబలఖ్యాతిసంపదల్లనరవద్రి। దృఢ నశ్వనీ ద్రోహిఁ జెకటాఱ్పు నీవా
గ్రవిసఁబడినప్పుడమనవిభుండు। మనతోడఁ గూడఁగ వచ్చు అనగణ్యసుహోవని రాజ్య సౌఖ్య సంచారములకు। జనుట
ధ్రువంబిడిసను యంబుగావున నీవంత వట్టును నెమ్మనమున। నలుపకోయ వార్యమానసత్వ ప్రతాప। థిర్య మేరమీఱి
యెవుకఁ దెగువకిపుడు। సారక తనువు వలయుఁ జుమ్ము లోలోనన। త్యంతమనస్య సంభ్రమాతిశయము॥ ❖❖❖❖❖

భా॥ ఆత్మ- నీయొక్క బలము చేతనయినట్టి ఖ్యాతిసంపదల్ - అధిక ప్రసిద్ధులు తనరన్ - ప్రకాశముగాఁగా ఈ ద్రోహిన్- ... తెగటార్చు- సంహరించునట్టి నీయొక్క వా ... విసఁబడినప్పుడు మనవిభుండు ధర్మరాజు సుహృత్ - ఘనము ... రాజ్య- సంపత్పౌర్యలయందు సౌఖ్య- ... హితమైన సంచారములకు జనుట ధ్రువంబు ... నిశ్చయము గావునన్ - మానము చేసుకొన్న కట్టడ ... ఎవ్వరికడప్పుక ఓయ వార్యమానసత్వ ప్రతాప ... అంశక్యముగాని మానసముండని ... యాధిక్యముగల వాఁడా లోలోనన్ - ...

లనియొక్క-సంభ్రమాతిశయమునుమనుమవలయుఁజుమ్ము॥ రా॥ సునవిభుఁడా-రాముఁడు రోషావిష్టుఁడైనవాఁడె డు వాగ్వినఁబడినట్టివాడవులు-తనయొక్క-బల-సేనలయొక్క-వ్యాసంగనలుతనగవద్విట్-ఈ ద్రోహి-రావణుని కి తెగటార్చును.అనియన్వయముఅవనీరాజ్యముయొక్క-సౌఖ్యసంచారములకుసమయంబు గావున-పదునాలుగేండ్లు కావచ్చెగనుక మాకుపరిత్యక్తఅవాగ్యమైనమానమునకుసతీవ్రత-పాతివ్రత్యముయొక్క అధిక్యమునుగలదానా మేతమిఘా తెగువకర్ణ-మరణసాహసమునకినుటక్ హాగకమున్యు-శోకరోషములయొక్క-॥ని॥ మాన్యదైన్యక్రోధుధి- అని-సంభ్రమ-తీవ్రతయొక్క-॥ని॥ సమానంవేగసంభ్రమా-అని-అతిశయము-ఆధిక్యమునా [illegible] యుననియన్వయము

౧౬-ఆ-గీ. తనను మిగుల నిచటఁబడయుఁగసంకేత।తంబగుసమయంబుతప్పకుండ
నేఁదిరిగియరిగెదనీవునావెంబడి।నడవవలయుఁ దాల్మిసడలనీక

రా॥ తగమున్సంకేతితంబగుసమయంబు-రాముఁడుమితి నెట్టినసమయముతప్పకుండఁదిరిగి నేనరిగెదనునీవు ఆ వెంబడిన్-నేఁజెప్పినప్రకారమునఁజెసువరకుఁజొరకయనుటతాల్మిసడలనీకనడవవలయును॥ భా॥ తగమున్సంకేతితంబగు- వచ్చెదనని వానితోఁజెప్పినసమయంబు-వేళ తప్పకుండనీవు తాల్మిసడలనీక-కోపములేక.కోపముగలిగినను నారోషమును విజృంభింపపరాక్రమముఁజూపిబయలుపడుదువుగనుక నావెంబడిన్-నావెంటనడవవలయున్-రావణసు

౧౭-ఆ-గీ. అనిపలికిభవద్వరాత్మకునామాట।యొప్పగుటకొకగుఱుతొసఁగుమనియె
నిచ్చెఁదత్పతిప్రహితమైననమ్మిక।యుంగరంబుసతికినుబ్బుమెఱయ

భా॥ అనిపలికి భవత్-నీయొక్క-వరమైనయాత్మకు నామాటయొప్పగుటకున్-నేఁజెప్పినమాటనమ్మబడుటనం దులకు ఒక్క గుఱుతొసఁగుమనియెన్-అడియాలమునిమ్మనియెను తత్పతి-ఆభీముని చేత ప్రహితమైన-ఇవ్వఁబడిన నమ్మికయున్-నమ్మకమునుకరంబు-మిక్కిలి సతికి-ద్రౌపదికి ఉబ్బు-సంతోషము మెఱయఁగా. ఇచ్చెనని క్రియ కన్వయము. గుఱుతిమ్మని ద్రౌపదియడిగినను భీముఁడిచ్చిననమ్మిక ద్రౌపదికి సంతోషము చేసెననుట॥ రా॥ అనిపలికి భవద్వర-నీపతియైన రామునియొక్క-ఆత్మకున్-మనమునకు నామాట-నేఁజెప్పినమాటకు ఒప్పగుటకున్-నమ్మికయగుటకు ఒకగుఱుతొసఁగుమనియెను-తత్పతి-ఆసీతాపతి చేత ప్రహితమైన-అంపఁబడిననమ్మిక-నమ్మకమునకైన ఉంగరంబు-ముద్రికను సతికిన్-సీతకు ఇచ్చెను.అనియెను-ఇచ్చెను.అను రెండుక్రియలకును హనుమంతుఁడే కర్త

౧౮-క. అనిలజుఁడధికతమస్థితి।నొనరెడితమి రామదుఃఖముడుపుటకునయం
బునఁదత్సతీశిరోమణి।గొనిచనఁగనియమితదర్పగురుసంభ్రముఁడై

రా॥ అనిలజుఁడు-హనుమంతుఁడు అధికతమ-మిక్కిలినధికమైన స్థితిన్-మర్యాదచేత.॥ని॥ మర్యాదాధారణా స్థితిః-అని-ఒనరెడితమిన్-వేడుకచేత రామునియొక్క-దుఃఖముడుపుటకు తత్సతీ-ఆసీతయొక్క-శిరోమణిని గొని చనఁగని-పోవువాఁడై అమితమైన దర్ప-గర్వము చేతనగురు-ఘనమైన సంభ్రమముగలవాఁడై. అరిగెననిమీఁదటిపద్య మునఁగ్రియ॥ భా॥ అనిలజుఁడు-భీముఁడు అధికమైన తమః-అంధకారముయొక్క స్థితిన్-నిలుకడచేత తమిన్-రాత్రి యందు॥ని॥ రజనీయామినీతమీ-అని-అ॥ రామ-ద్రౌపదియొక్క తత్సతీశిరోమణిన్-ఆపతివ్రతారత్నమైన ద్రౌపదిని నియమిత-అణఁపఁబడిన.కడమసరి

౧౯-క. పోరికిఁదివిరియరిగెబ।ల్బీరము చేవనవిఘాతలీల నెరపుచున్
ధీరతదనరఁగలంకా।ద్వారగతుండగుచుఁ బేర్చెవైరివధరతిన్

భా॥ బల్బీరము చేవను-అహంకారసారమును అవిఘాతలీల నెరపుచున్ కలంక-అపవాదమునకున్ అద్వార-ప్రవేశ హేతువు గానిద్వారముండు-గమనముగలవాఁడున్ అగుచు.గూఢగమనుఁడై యనుట. అపవాద మనఁగాఁ భీముని చేఁబాండవు లకుఁదెసుగవనవాస ప్రాప్తియై నెడియపవాదము-అదిప్రకాశగమనమైనచున్నను వైరివధమునందగుస్వరతిని - వేడుకను

పేర్చెన్ - పెంచెను॥ కాన్క బట్టి యీనము చేసిన వనపిహారిని - అశోకవనభంగక్రియను నెరపుచున్న తన [illegible] ద్వారమున నగరు తుండగుచున్ - పొందినవాఁడై యొకదమసరి

వ. ౧౦౫-౨౦-ఉత్సాహ. తనము చేనొకించుక యును నలముగా నమిన్నితాం। తమునిజాంగనాశ
నఫలదర్పకోపక్లృప్తసం। భ్రమముతోడఁదన్నుఁజెనకఁబరఁగు సింహబ
లులసాత్సమరహుతులలీల మెఱయఁజం పెఁజిత్రవధరతిన్॥ •❉❉❉

తా॥ తేనాఁ సంచేన్ - అజ్ఞానము చేతన్ తలముగా నమిన్ - స్వరూపమును దెలియమి చేతన్ నిజాంగ - తనా శరీరములయొక్క - నాశనము ఫలముగాఁ గలదైన - గర్వము చేతనున్ కోపము చేతనున్ క్లృప్త - చేయఁబడినసంభ్రమముతోడన్ - సంభ్రమము గలవారై చెనకఁబరఁగు సింహములయొక్క బలము వంటి బలముగలవారినైన సత్సమరమతులన్ - లెస్సయుద్ధ నేర్పుగల బుద్ధిగలవారైన రాతుసులను చంపెను॥ భావ తమము చేన్ - చీఁకటిచేత తలముగా నమిన్ - స్త్రీ పురుషుల స్వరూపము గాన రాకుండుట చేత "ని॥ అథస్స్వరూపయోర స్త్రీతలం స్యాత్తని - అ॥ నిజాంగనా - ద్రౌపదియందు అశను - అపేక్ష చేతను అఫల - నిష్ఫలమైనదైన కోపక్లృప్త - మున్మథకృతమైన సంభ్రమముతోడన్ - అధిక భ్రమముతోడఁగూడినదై తన్నుఁజెనకఁబరఁగు సింహబలుని సత్సమరమున్ అతులలీల చేత మెఱయ వంపెను॥ వ-తదనంతరంబున భీమును

౨౧-ఆ-గీ. శక్తిమత్తదనుజసంఘము నుకొంతమై। పొలిసెఁబవనపుత్త్రు భుజబలమున।
నతని కాంతకాగ్రహప్రేరణంబుచేఁ। గరము కీచకవర్గు కడఁకఁ జేసె॥

భా॥ శక్తిమత్ - బలిమిగలదైనదనుజసంఘము - కీచకుని యనుజసమూహము అక్రాంతమై - తీర్పులేనిదై అతని కాంతయగు - భీముని స్త్రీయైన ద్రౌపదికి కీచకుచేసిన పవనపుత్త్రు భుజబలమునన్ - భీముని బలము చేతన్ పొలిసెను॥ రా॥ శక్తి - బలిమి చేతను మత్త - మదించినదైన దనుజ - రాతుసులయొక్క సంఘము - సమూహము అక్రాంతమై అకుంఠితమై అడగాఁ గలదై పవనపుత్త్రు - హనుమంతునియొక్క భుజబలమునన్ - పరాక్రమము చేతన్ పొలిసెన్ - నుచ్చిపోయెను • అతనికి మాతా [illegible] సుచ్చెననుటను అంతక - యముని సంబంధమైన ఆగ్రహముయొక్క ప్రేరణంబుచే - యమప్రేరణచే అతనికిన్ - అహనుమంతునికి కీచకులు కడఁకఁ జేసి - కీచుచే సెదననుయత్నమున డపుటచేతం పొలిసెననియన్వయము

౨౨-తే-గీ. విబుధకంటకకీచకవిపినమునకు। దావవహ్నిగా నాత్మప్రతాపమహిమ। నె
ఱపె వాయుజుఁడన్యులకెఱుకపడక। యుండలోలోనఁ బొగడె బుధోత్కరంబు॥

తా॥ విబుధకంటక - రాతుసుల నెడిక కీచకవిపినమునకున్ - వెదురు టడవులకు॥ ని॥ వేణవః కీచకాః స్యుస్తే యే స్వనంత్యనిలోద్ధతాః - ఇతి - అ॥ దావవహ్నిగా వాయుజుఁడు ప్రతాపమహిమను నెఱపెను బుధోత్కరంబు - దేవసమూహము॥ ని॥ బృందారకా సురాబుధాః - ఇతి - వై॥ అన్యులకున్ - శత్రువులైన రాతుసులకు - ఎఱుకపడకుండ లోలోనఁ బొగడెను - శాపనభీతులుగనుక॥ భా॥ విబుధకంటక - సజ్జనద్వేషులైన కీచకులనెడి విపినమునకున్ - అడవికి దావాగ్నిభంగిని నాత్మప్రతాపమహిమను నెఱపెను వాయుజుఁడు అన్యులెఱుఁగకుండ లోలోన - రహస్యముగా నెఱపెను పోగడెను బుధో

౨౩-తే-గీ. తన్మహాద్భుతసంప్రవర్తనము జరిగె। నవ్వరములోన గూఢమైయంత నేఁడు। (త [illegible] బు
ముగిసె వచ్చె దానవరాజి మోదకాల। మనుచు సంతసమందె వాతాత్మజుండు॥

భా॥ తన్మహా [illegible] - ఆభీముని తోఁబుట్టులైన ధర్మరాజాదులయొక్క - యొక్క సంప్రవర్తనము - నడక ఆవ్వరములో నగరులో గూఢమై - ప్రచ్ఛన్నమై జరిగెను - నడచెను అంతను ఏఁడు - అజ్ఞాతవాససంవత్సరము ముగిసె - [illegible] గూఢమై - ప్రచ్ఛన్నమై జరిగెను నడచెను దానవ - [illegible] ముగియుటవలన - శ్రేష్ఠమైన అజి - యుద్ధము చేసినదైన మోదకాలము - సంతోషకాలము [illegible] వచ్చెను వాతాత్మజుండు - భీముఁడు సంతసమందెను అజ్ఞాతవాససంవత్సరము ముగిసెను కవిజృంభించియుద్ధము చేయుట [illegible] వాతాత్మజుఁడు - భీముఁడు సంతసమందెను [illegible] దానవ [illegible] చేసినవర్ని సంతోషపడెననుట॥ రా॥ తత్ - ఆ హనుమంతునియొక్క సహాః బలిమి [illegible]

న॥ని॥ ద్రవిణంతరస్సహోబలశౌర్యాణీయని-అ✽-పర-భయముయొక్క॥ని॥పరో స్త్రీయాంభయేశ్వభ్రేయని-అ✽-సంప్రవర్తనము - వృత్తాంతమునకు-అప్పరమములోను-లంకయందున్నలగూఢమై-ప్రసిద్ధమై-జరిగెనుకు-అంతకు దానవ-రాక్షసులయొక్క-రాజి-పఙ్క్తులయొక్క-మోదకాలము-సంతోషకాలమునకు-నేఁడు-ఈప్రొద్దుకు-ముగిసివచ్చెననుచు వాతాత్మజుండు-హనుమంతుఁడు-సంతసమందెను-సకలరాక్షసులను నేఁడే సంహరించెదననితలంచెను

౪౪-సీ. పృథఁజేయుతత్సత్వవార్తాశ్రుతుని స్లేశపడుచుఁ దత్సంగరభంగపరత। నుత్తమద్రవిణసంపత్తిపౌలస్త్యుండు

దుర్యోధనుఁడురోషదూషితుండు। తత్పురిలోపలధర్మజభీమసంక్రందనజయములకలిమియెంచి॥ జనులుమెచ్చ

గఁజేస్పశౌర్యాఢ్యునాహవకృతిసుశర్మబలోపచితధనుః ప్ర। ణాదతుల్యతాంబునిధి మేఘనాదుఁబనిచె। నతఁడు

నేగిహరిస్మ్రుతోగ్రాజిఁబట్టె। నవ్విరటుడాసి గెలుపునఁగ్రొవ్వుభటులు। దన్మహాగోగణాగ్రహాయౌద్ధత్యతనరవ

ర్యాకుతత్ -ఆహనుమంతునియొక్క-సత్వవార్తా-బలవృత్తాంతముయొక్క-శ్రుతిః- వినుటచేతకుతత్సంగర - ఆహనుమంతునియుద్ధముయొక్క-భంగపరతః- చెలుచుటకొఱకనుటకుఉత్తమమైనద్రవిణసంపత్తి-బలసంపత్తికలవాఁడుకురోధనుఁడు-పోరశక్యముగానివాఁడుకుపౌలస్త్యుండు-రావణుఁడుకుతత్పురిలోపల ధర్మజ-పింటపలనఁబుట్టిన భీమ-భయంకరములైనకుసంక్రందనజయముల- ఇంద్రజయములయొక్క- ఆహవకృతి-యుద్ధక్రియయందుకు సు-లేస్సైనకుశర్మ - సుఖముగలవానికిఅనాయాసముగయుద్ధములుసేయువానిననుటకుబలముచేతకు ఉపచిత-వృద్ధిఁబొందింపఁబడినకుధనుః ప్రణాదముచేతఁదులితమైనకుఅంబునిధిః-సముద్రముగలవాని మేఘనాధుః-ఇంద్రజిత్తునుకుపనిచెనుకుఅతఁడును-ఇంద్రజిత్తునుకుహరిః-హనుమంతునికునుతమైయుగ్రమునైనకుఆజిః-యుద్ధమందుకుపట్టుకొనెనుకుతత్ - ఆహనుమంతునియొక్క-మహాకుఆగః- అపరాధములయొక్క॥ని॥ఆగోపరాధోమంతుశ్చయని - అ✽గణ-సమూహముయొక్క-గ్రహాయౌద్ధత్యతత-ప్రాప్త్యతిశయముకునడవఁ-ప్రవర్తింపఁగాకుభటులు అటుడాసి - హనుమంతునియొద్దకుఁబోయికు నవ్విరి॥ ర్యాకుతత్ -ఆపాండవులయొక్క-సత్వ-సత్వముయొక్క-ఉనికియొక్క-యనుట వార్తా-వృత్తాంతముయొక్క-అశ్రుతిః-వినకుండుటచేతకుతత్సంగర-ఆపాండవప్రతిజ్ఞయొక్క॥ని॥ప్రతిజ్ఞాజిసంవిదాపస్సంగరః-అని - అ✽భంగ-చెఱుచుటయందుఁగలకుపరతః- తాత్పర్యముచేతకుఉత్తమద్రవిణ- శ్రేష్ఠద్రవ్యములయొక్క॥ని॥ద్రవిణంతుబలంధనస్మని-అ✽-సంపత్తిచేతకుపౌలస్త్యుండు-కుబేరునివంటివాఁడుకుదుర్యోధనుఁడుకుతత్పురిలోపల-మత్స్యనగరమందు ధర్మజకుభీమ-జసంక్రందనజ-అర్జునునియొక్క-యుక్కయముల-నకులసహదేవులయొక్క-యుక్కకలిమి-ఉండుటనుకుఎంచి-ఆహవ-యుద్ధమందుకుకృతిని-నేర్పరియైనవానికిసుశర్మనని-సుశర్మనునుకుధనుః- వింటియొక్క ప్రణాదగుణధ్వనిచేతకుతులిత-సరిపోల్పఁబడినకుఅంబునిధి-సముద్రునియొక్క-యుక్కమేఘములయొక్క-యుక్క నాద-ధ్వనిగలవాని • సుశర్మునకువిశేషణముకు పనిచెను-అంపెనుకుఅతఁడును-సుశర్మయుకుహరిత్ -దిక్కులయందుకునుత-స్తోత్రముచేయఁబడినకుఉగ్రాజిని-ఘనయుద్ధమందుకుడాసికిఅవ్విరటుః-ఆవిరాటరాజునుకుపట్టెను-పట్టుకొనెనుకుతత్ -ఆవిరటునియొక్క-మహాకుగోగణ- గోసమూహముయొక్క-గ్రహ-పట్టుటచేతనైనకుఉద్ధటతః-ఔద్ధత్యముచే నడవఁ-ప్రవర్తింపఁగా • పట్టెననియన్వయము • తనసేనవిరాటరాజుయొక్క-గోసమూహమునుబట్టుకపోఁగాఁ దానువిరటునిఁబట్టుకొనెననుట వ॥అంత

౪౫-ఉత్సాహ. సర్వపూజ్యమైనిజాజ్ఞజరుగనాతనింజటా। యుర్విఘాతయుపురణక్రియోగ్రతాసహాయుఁడై

పర్పుచువిడిపించెఁదద్విపక్షుమృత్యువాలము। న్నవ్వఁడగుచుశుష్కదీపితముగఁజేసి వేడ్కతోన్

భా॥ సర్వపూజ్య-సకలజనపూజ్యమైనకు ఐనిజ-యమపుత్రుఁడైనధర్మరాజుయొక్క-అజ్ఞకుఆనతిః-విరటునికుజటాయుర్విఘాతి-జటాసురవైరియగుభీముఁడు యను- నకులసహదేవులయొక్క-రణ-యుద్ధముయొక్క- క్రియయందుఁగలకుఉగ్రతా - ఉత్సాహమేకుసహాయముగాఁగలవాఁడైకుతత్ - ఆవిరటునియొక్క-విపక్ష-శత్రువులకుమృత్యువైనవాఁడు•భీమునికివిశేషణముకుఆలము-యుద్ధమునుశుష్మ- పరాక్రమముచేత॥ని॥ద్రవిణంతరస్సహోబలశౌర్యాణిస్థామశుష్మంచయని-అ✽-దీపితముగఁజేసికుఆతనివిడిపించెననిక్రిందికన్వయము॥ రా॥ సర్వపూజ్యమైన నిజాజ్ఞ-తనయా

జ్ఞానులకు ఆతనికిన్ - హనుమంతునకు జటాయువువలెనే - రావణునిచే అపహరణ-మరణరహితమైన క్రియా - ప్రయోజనము గల • చంపుటకర్హుడైన నిశ్శంక చేయుటయుండనట ఉత్కంఠితా - ఉత్సుకత్వమే సహాయము గలవాడై • బౌద్ధ్యముతోఁ గూడిన వాఁడనుట - అక్షవిపక్షములు - విపక్షులనెడు నిబ్బరపు హనుమంతుని యొక్క వాలము - తోఁక యుక్తమై - అగ్ని చేత॥ ని॥ బహిర్ణిర్భాస్కృష్టవర్త్మా - అని - అ॥ దీపితముగఁ జేసి పిలిపించెను

౨౭ - సీ॥ మహితధర్మనియమమాహాత్మ్యభూతనయానుగ్రహాభిసప్రాప్తుఁడగుచు। భూర్జన్ముఁడు వాయుసుతుఁ
డంతనిలకతి గాఢప్రవేశాకసంఘటనచోరక। లంకఁ బెంపెల్లడీల్పఁజేసెనిర్మలజయవైభవోదయసుహావాలహస్త।
చండహేతివిలాససరభసగ్రస్తసమస్తవిద్వేషిధామాఘుఁడగుచు। సత్యసల్పదర్పమునురపిపక్షుయూథపునిఁ
బట్టి బలకదంబకమునకు। సరకుగొనక ప్రబలసత్త్వసాహసములు। చూపఁజాలఁగ సంబుచోద్యపడగ॥ ✻✻✻✻✻

తాత్పర్యము: మాహాత్మ్యముగల భూతనయా - సీత యొక్క అనుగ్రహము చేత లభ్ధపడిన అంగముగల వాఁడౌచు
వాయుసుతుఁడు - హనుమంతుఁడు భూమికి వరకు నట్లు గాఢనిర్మలమైన జయవైభవోదయముగల హావాల
హస్త - పుచ్ఛమందున్న॥ ని॥ వాలహస్తశ్చ వాలధిః - అని - అ॥ చండహేతివిలాస - తీవ్రాగ్ని ప్రకాశము చేత సరభసగ్ర
స్త - శీఘ్రముగా దహింపఁబడిన సమస్తద్వేషులయొక్క ధామాఘుఁడగుచు - గృహసమూహములుగలవాఁడౌచు॥ ని॥
గృహదేహత్విట్ప్రభావాధామాని - అని - అ॥ దర్పము - తనగర్వము అమరవిపక్షయూథపుని - రావణుని పట్టి - రావణ
నిపుణుఁడై నయింద్రజిత్తును పరకుగొనక ప్రబలఁగా లంకఁ బెంపు నెల్లడీల్పఁజేసెనని యన్వయము

భాష్యము - హితమైన ధర్మ - యముని యొక్క నియమ - కట్టడ యొక్క మాహాత్మ్యము వలన భూత - పొందఁబడిన ✻ భూ
(ప్రాప్తౌ) - అని - ధాతువు ✻ నయ - నీతి యొక్క అనుగ్రహ - ఆనుకూల్యము చేత అభిసంప్రాప్తము పడఁబడిన అంగముగల వాఁ
డౌచు వాయుసుతుఁడు - భీముఁడు అంతనిలక - అవికటునివిడిపి - చినహాగ్రాననేనిలువకరప ఘటన చేసి నొర - వికటుని
యొక్క కలంకఁ బెంపెల్ల - విచారాతిశయమున తమును డీల్పఁజేసెను నైజ వైభవోదయము నమ్మనపహాత్ - అ
ధికమైన ఆ వాల - పాదయిన • స్థానమైన నటు॥ ని॥ స్యాద్వాలవాలమావాలమ్ • అని - అ॥ హాస్తమందున్న చండహేతివిలా
స - ఉగ్రాయుధవిలాసముచేత॥ ని॥ దేవకర్చిర్చిప్రశస్తంచవహ్నిజ్వాలాచహేతయః - అని - అ॥ సరభసవతాసట్టుగా గ్ర
స్త - గ్రమింపఁబడిన విద్వేషిధామాఘుఁడగుచు - శత్రుప్రతాపసమూహముగలవాఁడగుచు విపక్షయూథపుని - సుశర్మను
పట్టి - పట్టుకొని • కలంకఁ బెంపెల్లడీల్పఁజేసెనని క్రిందికన్వయము

౨౮-క, ఈగతిదక్షిణదిశయం। దాగోగ్రహదుష్టచేష్టునధిపప్రమదై
కాగారికునిర్ధామునిఁ। గాగర్వమడంచివిడిచె గాడ్పుకొడుకొగిన్

భాష్యము - ఈగతిన్ - ఈ ప్రకారముగా దక్షిణదిశయందు - ఆ - గోగ్రహదుష్టచేష్టుని - ఆ దక్షిణగోగ్రహము చేసినసుశర్మను
అధిప - విరాటుని యొక్క ప్రమదమునకు ఏకాగారికుని - దొంగయైనవాని॥ ని॥ చోరైకాగారికస్తేనదస్యుత
స్కరమోషకాః - అని - అ॥ నిర్ధామునిగా నిస్తేజస్కునిఁగా గర్వమడంచి విడిచెను గాడ్పుకొడుకు - భీముఁడు

తాత్పర్యము: ఈగతి దక్షిణదిశయందు • అన్నదిక్కులను గప్పులు వెదకఁబోయి నావంగను కనందులో దక్షిణపు దిక్కు - నం
నుటకు ఆగః - పాపము నెడ్డిగ్రహ - భూతావేశము చేత దుష్టమైన చేష్టగలవాని అధిప - రాముని యొక్క ప్రమదమ - సీతను
॥ని॥ ప్రమదా భామినీ కాంతా - అని - అ॥ ఏకాగారికుని - చోరుఁడైనవాని • సీతనపహరించిన వానిని [illegible]
హరిహితునిఁగా • లంకను గాల్చి గర్వమడంచి విడిచె గాడ్పుకొడుకు - హనుమంతుఁడు

౨౯- తే.గీ. ఇట్లు రిపు [illegible] కరబలోన్నతిఁ [illegible] చు। పవనజను భప్రవృత్తి [illegible]
[illegible] తోడ మొనరించినట్టి లెంకుని కి। హర్షమొదవంగ సప్రభుఁ [illegible]

తాత్పర్యము: అవనిజ - సీత యొక్క శుభప్రవృత్తి - సుఖవార్త చేసినప్పుడికి - లంకనుండి హర్షము నొదవఁగ - [illegible]
సంతోషము రాఁగా [illegible] ప్రభుఁడు - ప్రభాసించెను. క్రియ। భాష్యము [illegible]

వృత్తి-శుభప్రవర్తనము కంటెను గాక యుద్ధమును జేయుననుట యింత యనఁగా] సప్రభుండగుచు-ప్రభువుతోఁ గూడుకొ
నిపురికి మరలెను వ॥ అట్టిసమయంబున

౨౯-క. ఉత్తరగోగ్రహరిపుసుమా। హత్తరవార్తా ప్రచారమప్పురి ప్రజకున్
దత్తామోదంబై బల। వత్తరతాపమును మదినివర్తిలఁ జేసెన్

భా॥ ఉత్తరగోగ్రహరిపు-ఉత్తరగోగ్రహణము చేసినదుర్యోధనుని యొక్క-వార్తాప్రచారము-వృత్తాంతము-అప్పురి ప్రజకున్-ఆవిరాటరాజుపట్టణములోనుండు జనులకు-దత్త-ఇవ్వఁబడినదై-ఆమోదంబై-సంతోషరహితమైయు బలవత్తరతాపమును మదినివర్తిలఁ జేసెను. మనసుకలఁగఁ జేసెననుట॥ రా॥ ఉత్తర-ఉత్తరపుదిక్కునకుఁ బోవుచున్నట్టి ఉగ్ర-భయంకరుఁడైన హరిపు-వానరశ్రేష్ఠుఁడైన హనుమంతుని యొక్క-సుమహత్తర-మిక్కిలి గొప్పదైన వార్తాప్రచారము-ప్రసంగము అప్పురి ప్రజకున్-లంకలోని వారికి దత్తమైన-ఆమోదంబై-హర్షముగలదై॥ని॥ ఆమోదోహర్షగంధయోః అని-అ॥ తాపమును నివర్తిలఁ జేసెను-పోఁ జేసెను

౩౦-ఉ. ఆతతవేగయానమున నంతట నావిలసత్త్వుఁ డుండుగో। త్రాతనయాభిదర్శనవిధా
నముసంచితవృత్తియైసము। ద్యోతిలనేగ కాంచి రయమొప్పఁగఁ బల్కె నృపాలసూ
నుని। గూఢతరాఘు నుత్తరుఁ గురుస్ఫుటసంభ్రమచిత్తుఁ జేయుచున్॥

రా॥ ఆతతవేగ-అధికవేగముగల యానమున-గమనముచేత అనిలసత్త్వుండు-లెస్సబలిమిగలహనుమంతుఁడు గోత్రాతనయా-సీతయొక్క॥ని॥ గోత్రాకుః పృథివీపృథ్వీ-అ॥-అభిదర్శనవిధాన-సందర్శనవిధిచేతనైన ముత్-సంతోషముచేత అంచిత-ఒప్పిదమైన వృత్తియైన-వర్తనగలవాఁడై సముద్యోతిల-సముద్యోతించునట్టి నృపాలసూనుని-రాముని ఉత్త-మొత్తఁబడిన శోక-తాపముగలదై ఉరు-ఘనమునై స్ఫుటమైన సంభ్రమముగలచిత్తముగలవానిగాఁ జేయుచును బల్కెను॥ భా॥ ఆతతవేగయానమున-రథముచేత॥ని॥ యానంస్యాద్వాహనే-అ॥-వి॥ అవిల-అనూలమయిన సత్త్వులుండు-సత్త్వముగలవాఁడై గోత్రాత-గవాధ్యక్షుఁడు. కీలాలము పాగుపస్తైనముగలవాఁడనుట నయ-నీతిచేతనైన అభిదర్శనవిధానము. నయమనఁగా సామాది పాలనములయనుసరణము సందంచితమైన వృత్తియైన-నుడ్యదగలదై సముద్యోతిల-శోభిల్లఁగను పగరకాంచి-పాడగని నిర్ధూతతర-మిక్కిలి లేని అఘ-దుఃఖముగలవాని ఉత్తరుఁడనెడు విరాటపుత్రుని గురుస్ఫుట-మిక్కిలి ప్రకాశమైన సంభ్రమ-ఆగ్రహముగల॥ని॥ సమౌ సంవేగసంభ్రమౌ - అని - అ॥ చిత్తముగల వానిఁగాఁ జేయుచును పల్కెను

౩౧-సీ॥ వ్యథలెల్లఁ దీఱ దేవరమహామహిమ విలోకింపఁ గంటినస్తోకగుణతఁ। బరఁగు భూమిజనాధిపతనయాయకలం
కనున్నదిశాంతద్విషన్నికాయ। వెసమనమొదవులాలసమానకురుబలయత్నావగుర్ధంబులగుచుఁ జని। శాం
తాకులీభవత్ప్రాణవాయువులతో వనరెడు నేనునివ్వార్తఁ జెప్పఁ। బాయుతెంచితినని ప్రత్యభిజ్ఞానసమర్ప
ణమునఁ దనిమది తెలుపఁబడఁ। దానెఱిఁగినకొలఁది నానావిధ్రత్తాభి। ధానకథలొకింతదడవు నడపె॥

భా॥ దేవరమహామహిమను విలోకింపఁగంటిని భూమిజనాధిపతనయా సంబుద్ధి అకలంకవహనట్టుగాను మన్న-పోమొత్తఁబడినది శాంత-దిగంతములయందుఁగల ద్విషన్నికాయ శత్రుసమూహముగలవాఁడా. ఇది స్తోత్రరూపముగా యుద్ధమునకుఁ బురికొల్పుట. మనను మొదవులు-ఆవులు ఆలసమాన-మిక్కిలి యాఁబ్రకాశించుచున్న కురుబలయత్నములచేత నవగుర్ధంబులగుచున్నచన-పోఁగా నిశాంత-మిక్కిలి ఆకులీభవత్-తొట్రుపడుచున్న ప్రాణవాయువులతో వనరెడు-వనరుచున్న నేను ప్రత్యభిజ్ఞాన-గుఱుతులయొక్క సమర్పణమున తెలుపుటచే ననుట నానావిధములైన అరి-శత్రువులయొక్క వృత్త-పగనలయొక్క యభిధాన-పేళ్లయొక్క కథలు నడపెను. తానెఱిఁగినకొలఁదిని గురుబలముగాను ఉనికులు సెప్పెననుట॥ రా॥ దేవరయొక్క మహిమచేత భూమిజను-సీతను లోకింపఁగంటిని-చూచితిని॥ దృష్టా సీతేతి తత్త్వతః-అన్నాఁడు గనుకఁ గంటిననెడిపదము ముందుగాఁ జెప్పినాఁడు. ఆధి-మనోవ్యథయందు పతన-పాటుగలది. తన్న

గ్నియమునకు అయక - ఆయమునీతకు లంకను - లంకయందు శాంతద్వీపస్నికాయ - అణఁపఁబడినశత్రుపుంజము గలవాఁడా. సంబుద్ధి సన్ననము వెననును - వేగిరముగ ఒక పుటాలనను - ఒక వెడికోల అకే మానక ఉరు బల - బలవంతమైన యత్నము చే తనవరుద్ధంబులగుచుఁ జనక శాంత - జడలినవై అకునీభవత్ - వ్యాకులములౌచున్న ప్రాణవాయువులతోడఁ గూడక వనరెమను - పిలపించుచున్నది. నన్నును వస్తువునిజలవంతముగ ప్రాణమును బెట్టుకొనియున్నదనుటకు పను - నేను ప్రత్యభిజ్ఞాన గుణము యొక్క ఆమనశిరోరత్నము యొక్క సహపరిణామున. ఇచ్చుటచేత కొలఁదికి అనాది - సీతయొక్క వృత్త - అతీతార్థము యొక్క అభిధాన - చెప్పెదునందుఁగల కథలు - మాటలును ఒకింతఁ దడవు - ఆయనకు సమ్మతము యెవ్వఁడు పర్యంతము నడపెను

౩౨-వ. పదంపడి యిట్లనియె

తా॥ పిమ్మట ఆ హనుమంతుఁడు నేమమాట॥ భా॥ కీలాగము వాఁడు మఱియును త్రుని తోన నేమమాట॥

౩౩-ఆ-గీ, అంఘుమానసనీయ బలవిడిపింపుమా। యాపులబలు మేటివైనతడవ।

హోరంగలుషకలుషి తాత్మును బోధను। న్మదవిమూఢుదురమునను వధించి।

భా॥ అలఘుమానసనీయబల * సంబుద్ధి దపహారిని - అయాపులనపహరించిన వానికి ను బోధనుని - దుర్యోధనునికి వధించియాయాపులను పిడిపింపుమాయని యన్వయము॥ తా॥ అలఘుమాన * సంబుద్ధి మాయాపులబలు మేటి - మాయాపంతులలో శ్రేష్ఠుఁడయినవానికి పను బోధ - నుం చిబోధునాక నుల్ - ఓడించెదునట్టి మదముచేత విమూఢుఁడయిన వానికి తన పహారిని - సీతాపహారివైన రావణునికి వధించి నీయబలము పిడిపింపుము

౩౪-ఆ-గీ, ఏను మొకింత దడసినను గాన్యకఁ దప్పఁ। గాన వేగగదలి వాని గెలుము।

గర్వయుక్తదనుజకర్ణభీష్మస్వాన। గురుర ణాతిమహిమఁగరము మించి॥

తా॥ వేగఁ - ఉదయాననే కదలి గర్వయుక్తులయినదనుజులకు కర్ణభీష్మ - శ్రవణకఠోరమైన ఇష్వాస - వింటియొక్క గురురణ - అధికగుణధ్వనియొక్క - ॥ ని॥ గణో స్త్రీ యాధినాథ్వనౌయని - నానార్థరత్నమాల ✻ అతిమహిమ చేత వానికి రావణునికి గెలుము॥ భా॥ వేగఁగదలి - శీఘ్రముగాఁబోయి గర్వయుక్ - గర్వముతోఁ గూడిన తదనుజ - దుశ్శాసనుని యొక్క - యుక్కర్ణభీష్మ ఇష్వాసగురు - ద్రోణుని యొక్క - యారణాతిమహిమను మించి వానిదుర్యోధనుని గెలుము

౩౫-క- అకటభవన్మదు సేనా। దికమిపు డేమియుఁబురస్థితింబరఁగమిని

నొక్కయుంచుక యునుగుటి సే। యకము మ్మోయిఁ జెనకి తలఁకఁడతఁడు సెను మదిక్

భా॥ అకట భవద్గురు నీతండ్రియొక్క సేనాదికము - సేనమొదలైన చతురంగబలములు పురస్థితింబరఁగమిని - పట్టణములో లేక యుండుటచేత అతఁడు - దుర్యోధనుఁడు ఇమ్మోయిఁ జెనకి - ఈలాగు చెనకి యుక్క తలఁకఁడు॥ తా॥ అకట భవత్ - నీ యొక్క గురు - ఘనమైన - సేనాదికము పురస్థితింబరఁగమిని - ముందరఁగనిపింపకుండుటచేత ఇమ్మోయిఁ జెనకి - ఈలాగు ద్రోహము చేసియు

౩౬-ఆ-గీ, అనియతండు దీపితౌద్ధత్య భాషలు। వలుకఁ దనబలంబు కొలఁదిగాన

కధికమైతనర్పనాహ వ్యూత్సాహంబు। వూనె రాచపట్టి మేనువొంగ

తా॥ అని - అతఁడు - హనుమంతుఁడు పలుకఁగ నబలంబు కొలఁదికొనను - అడపినికి అధికమైతనర్ప రాచపట్టి - రాముఁడు అహవ్యూత్సాహంబును పూనెను॥ భా॥ అతఁడు - గొల్లవాఁడు పలుక బలంబు కొలఁదిగానక - బలాబలమింత లేక రాచపట్టి - ఉత్తరుఁడు పూనెను

౩౭-సీ॥ ఈనీరఁబురా పైనేగసనం భ్రమస్వాంతుఁడై తద్వేళ యంతనరయా। జోకమైవోర కెందచ్చుభలగ్నపాజి [illegible]

[illegible]

[illegible]

టరణ। సాధ్వసమశక్తికతమునసంశ్రయించె। దృష్టికరుఁడైనయొకవింత తేజనుమర। రిపులయాహస్థ్య సైన్యబల శ్రేణి మెఱయ॥ ❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋

భా॥ యంతను॥ ని॥ యంతాసూతః తుత్రాచసారథిః - అని - అ❋ అరయఁగా తత్ - ఆయుత్తరుని యొక్క శుభ - శ్రేయస్సనందుకలగ్న మైనమతిగలవాఁడు జిష్ణుఁడు దొరకెను మహనీయ మైన శుద్ధాంత - అంతఃపురమందు మంజు - మనోహరమైన లాస్యప్రవర్తన - నృత్తగీతాది ప్రచారములకు గురు భావ - గురువాటకు అర్హమైన తనువికారముగలవాని. పేడివానిననుట ఆనాకీశసంతతిని - అర్జునునికి తుత్ర్య - సారథియొక్క ఆచారమునకు కొని - చేకొని ఉత్తరుఁడు జయయాత్రఁగడ లెను అంతట ఆన్యపాలకుమారకుని - ఉత్తరునికి రిపుల - దుర్యోధనాదుల యొక్క బల శ్రేణి మెఱయఁగా సాధ్వస ముసంశ్రయించెను - పొందెను॥ రా॥ అంతనరయ - తెస్సగా విచారింపఁగా తత్ - ఆయాత్రకు శుభలగ్నము దొరకెను అతి జిష్ణుఁడు - జయశీలుఁడు ఆయుత్తరుఁడు - శ్రేష్ఠుఁడైన రాముఁడు యాత్రఁగడలెను మహనీయమైన శుద్ధాంత - సీతయొక్క యనుట. ఇందుకుఁ బ్రయోగము॥ శ్లో॥ కుందస్మితం కుటిలకుంతలమిందు చూడం భందశ్శిఖాభరణ చారుపదారవిందం - కందర్పదర్పకలికాంకురకాలమేఘమంతఃపురం పురరిపోరవలోకయామః - అని శ్రీ శంకరాచార్యుల శ్లోకము ❋ మంజులమైన యాస్యప్రవర్తన చేత గురు - పెద్దైన భావ - అభిప్రాయమునకు అర్హ - తగినట్టి తనువికారములగలవాని విరహమునఁ గృశత్వపాండుత్వములుగలవానిననుట తూ త్రాచాగమునకు - యుద్ధమునకు నానా - బహువిధమైన కీశసంతతిఁ గొని వానరసమూహమును జేర్చుకొని॥ ని॥ మర్కటో వానరః కీశః అని - అ❋ యాత్రసలుపు వానికి ఆన్యపాలకుమారకుని - రాముని గణము నకు సాధు - సమర్థమైన అసమశక్తికతమునకు ఒకవింత తేజము అమరరిపు - రాక్షసుల యొక్క లయ - సంహారమును - బోధకత్వవంతమైన జల శ్రేణి - సేనాసమూహము మెఱయఁగా తేజము సంశ్రయించెను

౩౭-సీ, అతనిసముద్వేగతత చేష్టమాన వానాకీశసంతతినలువు మెఱసి। పంతంబులాడియు నెంతయు నాత్మస్వ భావప్రభావసంప్రకటనోక్తి నలరించి యనుముదితాత్ముఁగావించుచు నారాచకోమరుని యంతఁగాఁగాగైకొని ప్రస్తుతఘనయుద్ధకార్యంబు నిజబాహుబలమున నిర్వహించు। పూని తో వీరరసలక్ష్మి వొనలనడచె। నాయనఘవర్తనుని శివాఖ్యతరునిహిత। మైననిజధర్మము ముజూపి యధికమోద। డహితుఁ జేయుచుఁ దత్పరిగ్రహము మెఱయ॥ ....

రా॥ అతనికి సముద్వేగ - సంతోష వేగముతోఁ గూడునటుగా తత్ చేష్టమాన - చేష్టింపుచున్న నానా కీశసంతతి - వానరసమూహము ఆరాచకోమరునికి యంతఁగాఁగ - నిరూఢుఁగా శివాఖ్యతరుని - మిక్కిలి శుభమైననామధేయము గలవానికి నిజధర్మము ను - మర్కటజాతిధర్మము చూపి తత్ - ఆరఘునాథుని యొక్క పరిగ్రహము మెఱయనడచెను. కడమసులభము॥ భా॥ అనని - ఉత్తరుని యొక్క సముద్వేగ - భయము యొక్క తత - ఘనమైన చేష్టమాన - మానుటకై ఆనాకీశసంతతి - ఇంద్రజుఁడు రాచకోమరుని యంతఁగాఁగ - సారథిగా ఆయనఘవర్తనుని - ఉత్తరునికి శివాఖ్యతరు - శమీవృక్షమందు నిహితమైన నిజధర్మము ను - గాండీవమును చూపి తత్పరిగ్రహము మెఱయ - అప్పుడు పుచ్చుకొనియనుట నడచెను. కడమసరి

౩౮-ఆ-గీ. రామవిభుఁడు జిష్ణుఁడీమాడ్కిఁ జనియను। సృతమనోరథహరికతినలరుచుఁ ద్వరితగతివిరోధివాహినీవరవిజృం। భణముగదమఁగానఁబడఁగడానె

భా॥ రామవిభుఁడు - రామనిశాంతివిభవముగలవాఁడు. సుందరకాంతిగలవాఁడు జిష్ణుఁడు - అర్జునుఁడు అనుసృత - అనుసరింపఁబడిన మనస్సుగల. మనస్సునకనుకూలమైనదనుట రథహరి - రథాశ్వగమనము చేత అలరుచు డాసె - చేరెను॥ రా॥ జిష్ణుఁడు - జయశీలుఁడు రామవిభుఁడు అనుసృత - అనుసరింపఁబడిన మనోరథములగల హరి - వానరుల యొక్క గతినలరుచు - త్వరితగతి విరోధియైన వాహినీవర - సముద్రుని యొక్క విజృంభణము అణఁగింపుట కానఁబడఁగ

౪౦-సీ. ఇట్లుసువ్యక్తిఁ బొల్పుగను నాతనిరాక సొల్పుమీఱఁగలంకఁ బుణ్యజనులు। పెనఁపిడిగాఁ డెయాన

దుండులకుఁ జేసి మగ్గయి నవ్వుచున్నాఁడు సముయ। రక్షోపహతి సేయ రామికానున్న టాని
యతియలాఘ్యునవగణించి। మఱికొంటిజయేమిమాటలు మనసా టిపరికింప నేరక జేయుచుండెద్దే
క। శాలియతఁడు యుద్ధకేళికాలంబని। నిజభుజబలలక్ష్మి నెగడఁబగఱనుక్కడంపవచ్చుచున్నా
ఁడుగాని యీ। తలఁపు వృథము గాదు తెలియుఁడనిరి॥ ❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋❋

టీ॥ ఇట్లు అతని రాకపొల్పు మీఱఁగ లంకఁ బుణ్యజనులు - లంకయందలి రాక్షసులు అనెడుమాటనిల్లి యిట్లు పుణ్యజనయని - అక్షసముయ సముయమునకు ఈ నరుఁడు వచ్చుచున్నాఁడు రక్షః - రాక్షసుల యొక్క ఉపహతి - సంహారమునకు యుద్ధకేళికాం - యుద్ధవిహారమునకు ఆలంబని - ఆధారమైన. కడమ సులభము॥ భా॥ ఇట్లు సుప్రకీర్ణబొల్పెసగు - వేషాంతరము లేక వ్యక్తముగాఁ బ్రకాశించెడి అతని - అర్జునుని యొక్క రాకపొల్పు విగాఱగ కలంకక - విచారము చేత పుణ్యజనులు - ద్రోణాదులు. అనెడు మాట ఈ నరుఁడు - అర్జునుఁడు సమయరక్షా - అజ్ఞాతవాసరక్షణము యొక్క యుద్ధకేళికి కాలంబని - సమయమని. కడమ సరి వ॥ ఇట్లంగున

౪౧-తే-గీ. మసగసలఁ బోరుసురు భీష్మముఖుల సఖుల। నాత్మసైన్యరక్ష శ్రేష్ఠులైనవా
రిఁ। జూచి యధిపతి యెక్కుడిసుస్థలనుచు। నడిగి వాగంములోఁ దగినంతఁ జెప్ప॥

భా॥ అధిపతి - దుర్యోధనుఁడు సైన్యరక్షా - సేనారక్షకులలో పల శ్రేష్ఠులైన. కడమ సరి సులభము॥ టీ॥ [illegible] - అనేకమైన భీష్మముఖుల - భయంకరముఖములు గలవారి రక్షః శ్రేష్ఠులైన - రాక్షసవరులైన లక్ష్మపతి - రావణుఁడు కడమ సరి

౪౨-వ. ఆకర్ణించి వెండియుం బలువురు పలు బెఱంగుల గుజగుజలాడు చందంబున భావించి యాపడ అనునిట్లనియె॥ రెంటికి సరి

౪౩-ఆ-గీ. ఎన్నఁగాన రాజ్యపేక్షితార్థము కాదె। నరుని రాక యిది మనంబులందుఁ।
దక్కఁగ తిగఁగొనుటడగ దేకిని నా। యుద్ధసిద్ధి యగుట కలరవలయు॥

టీ॥ నరాది - నరుల భక్షించెడి రాక్షసులకు అలగవలయు॥ భా॥ ఎన్నగానను - విచారించుకొనలేను ఆదియుందు - మనము వచ్చినప్పుడు అపేక్షితార్థము కాదె నరుని రాక - అర్జునుఁడు వచ్చుట. కడమ రెంటికిని సులభము

౪౪-తే-గీ. అసమయాత్మోన్నతిపిశాచి యన్న గొల్ప। బుద్ధి సెడి వచ్చుచున్నాఁడు పొడవడంగి।
పోఁగలాఁడిది గొఁదనపోతరమునఁ। గ్రమ్మఱంగానకితఁడు సభ్రాతృకముగ॥

భా॥ అసమయమందయిన యాత్మోత్కర్షయనెడి పిశాచి అన్న గొల్ప - ఒకవెఱఁగ రాకుండఁ జేయఁగా కానక - అడవికి సభ్రాతృకముగఁ బోఁగలాఁడు॥ టీ॥ అసమ - సరిలేని ఆత్మోద్ధతి పిశాచి పొడవడంగి - అడంగి యనుట సభ్రాతృకముగ తమ్మునితోఁ గూడ క్రమ్మఱంగానక - తిరిగిపోలేక పోఁగలాఁడు

౪౫-సీ. అనన ప్పుడెన్నిక నమరశత్రువిభీషణుఁడు భీష్ముఁడు శంకనులిమినైఁచి। పలుసుబంతము మీఱఁగలనికి నా
యితపడు వారమెల్లను బడుటగాని। మనకింక సమయమన్మాట లేదిది యెంచవలదు నీవజ్ఞాతవాసము చిత। మానుని
తిముగియించి యారాజికిన లమెదవా భీలరణతేజుఁడాతఁడతని। మాఱ్కొనుట భరంబు మహితనయాత్యాగ। మునఁ
జలింపక మనమునికి నిలుప। యత్నమాచరింపుము న్యులబుద్ధిచే। నరకు గొనక యునికి జాడగాదు॥ ❋❋❋❋❋❋

టీ॥ అనన ప్పుడు అమరశత్రుని - రావణుని విభీషణుఁడు భీష్ముఁడను శంక - భయంకరుఁడనెడిపేరును సులిమినైచి. మానిక పలుకు నన్ను మనకు సముయము - చావను అనుమాట లేదు ఎంచవలదు - నిశ్చయము నీవు అజ్ఞాతవా - [illegible] [illegible] జ్ఞాతా తు విదుకోపించుః - అని - అక్షసము చితమగు - ఈ చిత [illegible] [illegible] యాత్యాగమున - సీతను పిడుచుయుండు నవలింపక సీతను నిచ్చియనుట మన - మానము యొక్క [illegible] - బ్రహ్మజాడ గాదు॥

భా॥ అననప్పుడు [illegible] [illegible] భీష్ముఁడు [illegible] [illegible] జ్ఞాతవాసము [illegible] అజ్ఞాతవాసము [illegible] - [illegible]

నలముభంగినిక్షఅఖిల-భయంకరమైనక్షగణతేజుఁడు-యుద్ధప్రతాపముగలవాఁడుక్షనుహితమైనక్ష నయ-నీతియొక్క క్షఅత్యా
గమున-విడువకుండుటయందుక్షచలింపక-స్థితమైనవాఁడైక్షనునముక్షఅనికినిలువ-యుద్ధమునకునిలుచునట్టు క్ష ఆదరింపుము

౪౬-చ. తొలుతటనుండియాన్వలదుదుర్గయవైరమువానుమంచునిచ్చ్యుఁజేసినిల్లుగట్టు
కొనిచాటితినన్నుగణింపవైతివె। న్బలియునితోడిపోరిదియుపస్థితముయ్యెనగఁ
బుద్ధినా। పలుకేఁకనైనగైకొనుము పాయముగున్నురహంక్రియోద్ధత॥ ❋❋❋

ఉభయసమము వ-అనుటయునతనింగటాక్షించి

౪౭-తే-గీ. ఇనతనూభవుఁడధిపునకిచ్చకముగఁ। బలికె నెపుడును రిపుపక్షపాతభాష
లుడుగవైతివిన్నేమనియెడిదినిన్ను। నాప్తుఁడనియున్నదొరవెల్లియనుటగాక

భా॥ఇనతనూభవుఁడు-కర్ణుఁడు॥ రా॥ఇనతనూభవుఁడు-ప్రభుపుత్త్రుఁడు ఇంద్రజిత్తు.కడమ రెంటికిసరి।

౪౮-క. ఒకనరునివిక్రమముమా। టికిఁబొంగెదవింతకడుఁగడిందిగమన
రేం। లికకుఁగలయోధవీర। ప్రకరమునీకేలదృష్టిపట్టదు చెపుమా।

రా॥ఒకక్షనరుని-మనుష్యునియొక్క॥ భా॥ఒకనరుని-ఒకయర్జునునియొక్క.కడమసరి

౪౯-ఆ-గీ. ఇట్టిమాటలాడునట్టిమాన్యులనిండ్ల। కడనయుండిమనసుఁగార్యసిద్ధి।గ
లుగఁగోరుఁడనుటగాకటువంటిక। ర్జములకుఁబిలిపింపఁజను నెవారకు॥

రెంటికిసరి ౫౦-వ. అనవుడునతండతనినధిక్షేపించియధిపతికిట్లనియె

భా॥అతండు-భీష్ముఁడు॥ రా॥అతండు-విభీషణుఁడు

౫౧-ఆ-గీ. ఇట్టిపడుచుమాటలెడదఁగైకొనకనీ। వాత్మరక్షకొఱకునాశ్రయింపు।
గురుకృపాదులైనగుణములప్రోకల। రాజనందనులమహోజితుల।

రా॥గురుకృపాదులైన-అధికమైనదయమొదలుగాఁగల క్ష గుణములయొక్క-క్షప్రోకల- రాసులయినవారిని క్ష రా
జనందనుల-రామలక్ష్మణులనుక్షఆశ్రయింపుము॥ భా॥గురుకృపాదులైన- ద్రోణకృపులు మొదలయిన క్ష రాజనందనుల-
పలికనసంతోషకులుచువారినిక్షఆశ్రయింపు. వారుచెప్పినమాటవినుమనుట.కడమసులభము

౫౨-వ. వారలిట్టియవివేకివచనంబులకువశవగినైవగ్గిల్లనీయపరాధంబునంగ్రోధించివచ్చుచున్నవారమ్మహా
నుభావులుగావరేనిదత్త్రాత్యగ్నివ్యబాణధనంజయప్రతాపంబుశభవద్బలాంగంబులకుంగరంబుగిట్టాటువా
టిల్లెనవితలంచెదననిపలికి వెండియుంబెక్కుఁదెఱంగులబుద్ధిసెప్పెయప్పుడు॥ ❋❋❋❋❋❋❋❋❋❋❋❋

భా॥వాగలు-ద్రోణకృపాదులుక్షక్రోధించివచ్చుచున్నవారు-కోపముదెచ్చుకొంచున్నారనుటక్షతత్త్రాత్యక్ - ఆలాగు
ప్రసిద్ధమైనక్షదివ్యబాణ-పాశుపతాదిదివ్యాస్త్రములుగలక్షధనంజయు- అర్జునునియొక్క-క్షప్రతాపంబున॥ రా॥ క్ష వార
లు-రామలక్ష్మణులుక్షకావరేని-సహింపరేనిక్షదివ్యబాణములనెడిక్షధనంజయ - అగ్నియొక్క-క్షప్రతాపంబున - అధికమై
నసెగచేత.కడమసులభము.

౫౩-తే-గీ. అతనిబహుకర్ణపరుషవాక్యములనెడసి। యున్నతనుతాచలోత్సాహయుక్తధర్మ
గురునిరఘువీరవరుఁజేరికొలిచితత్కృ। పాదరముచెందనంచితామోదమొంది॥

రా॥అతని-రావణునియొక్క-క్ష బహు బహుళములైనక్షకర్ణపరుష-కర్ణకఠోరములయినక్షవాక్యములచేతక్షఎడసిక్షఉ
న్నత-ఘనమయినక్షనుత-స్తుతమయినక్షఅచల-చలింపనిక్ష ఉత్సాహముతోడక్షయుక్తు-కూడినవాని క్ష ధర్మగురుని-కోదండదీ
క్షాగురువైనవానిక్షరఘువీరవరునిఁ జేరికొలిచిక్షతత్ -ఆరఘునాథునియొక్క-క్షకృపచేతియాదరముక్షచెందక-తన్నుఁబొం
దఁగాక్షఅంచిత-ఒప్పుచున్నక్షఆమోదము-సంతోషమునుక్షఒందెను॥ భా॥అతని-దుర్యోధనునిక్షకర్ణునియొక్క-పరుషవాక్య
ములనెడసియున్నక్షతనుతా-లఘుత్వముచేతక్షచల-చలించినక్షఉత్సాహములోఁగూడినవానిక్షనిస్సుసిపర్ల్యముసిక్షధర్మ

గురుని-ద్రోణునిన్ చేరి కొలిచినన్-నరుఁడు-కృప-అశ్వత్థాముని యొక్క-ఆదరమును జెందెను-ద్రోణాచార్యుని గొల్చి యాశ్వత్థామకృపుని యాదరమును జెందెడి కొఱకు-అంచి-అంపి-అపక్షతా-తానును మోదమొందెను

వ. అంత భా॥ నరోద్యోగనాదుల యాలోచన సమయమునందు॥ రా॥ విభీషణుఁడు కొల్వవచ్చి సతత్వాత

౫౪-తే-గీ. మృకుతఁబని రామిగనితో సహా దివెనంప। వానరాదిత్యకులరాజవరసుతుండు
తన యెదుట గోత్రనరికట్టుకొని విడువని। వాహినుల తోఁ గుండియవడఁగలంగ

రా॥ గోత్రను॥ని॥ గోత్రాకుః పృథివీ పృథ్వీ-అని-అ॥ అరికట్టుకొని-ఆబలించుకొని విడువని-వాహినులతోన్-సము ద్రనిఁ పొదివెను॥ భా॥ ఆదిత్యకులరాజ-ఇంద్రుని యొక్క-వరసుతుండు-అర్జునుఁడు గోత్రను-గోసమూహమును ॥ ఇని త్రికట్యచశ్చకుల గోం ధేభ్యః క్రమాత్ తేన్యుస్సమూహార్థే-గవాంసమూహో గోత్రాః-అని ప్రక్రియ॥ ఈని-దుర్యోధనుని యొక్క-గుండియుకలంగ వాహినుల-సేనలను అంపవాన చేతఁబొదివెను వ॥ అప్పుడు

౫౫-క. అవిదితవిఘ్నవరవరా। స్త్రవిభగ్నాంగమ్ములగుచు రహితమహాగో
నివహతనాకులగతిఁ జెం। దె వెలయఁగఁదను గ్రకాండదృఢసత్వంబుల్

భా॥ అవి-ఆ సేనలు నివిదితవిఘ్న-ఖండింపఁబడని విఘ్నములు గల-వారింపఁగ నివనుట నర-అర్జునుని యొక్క వరాస్త్రముల చేత విభగ్న-విరిగిన-అంగములయి నతుర గాదులు కలవాచు నిరహిత-విడువఁబడిన మహత్-అధికమైన గోనివహములు గలవాట చేతనైత్-ఆయర్జునుని యొక్క ఉగ్రములయిన కాండ-బాణములను దృఢమైన సత్వమును ద్వంద్వమందు బహువచనము వెలయఁగా ఆకులమైన గతిని జెందెను

రా॥ అవిదిత-ఎఱుఁగఁబడని విఘ్నములు గల నరవర-రాముని యొక్క అస్త్రముల చేత విభగ్నాంగములగుచు తత్-ఆసముద్రుని యొక్క ఉగ్ర-భయంకరమయిన కాండ-ఉదకమందున్న॥ని॥ కాండో స్త్రీ దండ బాణార్వవర్గావసరవారిషు-అని-అ॥ దృఢములయిన సత్వంబులు-జంతువులు రహిత-విడువఁబడిన మహత్-ఘనమైన ఆ గోనివహంను-పాపసంఘము గలవాట చేత నాకుల-దేవతల యొక్క గతిఁ జెందెను దేవలోకమునకుఁబోయెననుట వ॥ తదనంతరంబ

౫౬-సీ. మఱియును దత చేష్టమానమునుబలాబ్ధి। యుసదృశాశ్చర్యవదాతిబహుల। హరివారణాధికపరిపూ
ర్ణనిజుత్ఖంబగుచుఁ బైఁబయిఁ జేర్చుపొగరుసూడి। యలుకహెచ్చగురుభీష్మాహిమకరసంతతులు
మొదల్గాఁగడుదుర్గమగతిఁ। దన గారువారిసత్వము లెల్లఁబొలియఁ దదంతర్గతక్ష్మాభృదవయవ
ములు। భేదిలనతండు దనదైన వెట్టిదంపు। టంపజడి పెంపు చూపి నేపణఁచెనతని। తీవ్రతకు నోడి
యంతనదీప్రభుండు। గళితధైర్యుండునతిభయాకులుఁడునగుచు॥ ❋❋❋❋❋❋❋❋❋❋❋

రా॥ మఱియును ఉద్ధత చేష్టమానక ఉరుబలముగల అబ్ధి-సముద్రుఁడు అసదృశమైన యాశ్చర్యమునకు పద-స్థానమైన అతిబహు-మిక్కిలియును చైనకల హరి-కరుల్లుగల వాః-ఉదకము యొక్క॥ని॥ వార్వారి-అని-అ॥ రణ-మోతల యొక్క॥ని॥ వేరణః-అని-అ॥ అధిక్యము చేతఁబరిపూర్ణమయిన దిజ్ముఖములు గలదియగుచు గురు-అధికమయిన భీష్మ-భయంకరములయిన అహి-సర్పములును మకర-మొసళ్లయొక్క సంతతులు మొదలుగాఁగఁదన రారునట్టి వారి సత్వములు-జలజంతువులు పొలియ-మడియునట్టుగా తత్-ఆసముద్రుని యొక్క అంతర్గతములయిన-క్ష్మాభృత్-మైనాకాది పర్వతముల యొక్క అవయవములు భేదిల అతండు-రాముఁడు పపణఁచెను అంత నదీప్రభుండు-సముద్రుఁడు. కాను పిందియని ముందరి పద్యమునకన్వయము. కడమ సులభము॥ భా॥ ఉద్ధతమానట్టుగా చేష్టమాన-వ్యాపింపుమన్న కురుబలాబ్ధి-అబ్ధిపట్టికురుబలముపదాతి-బంట్ల చేతను బహులములైన హరి-గుఱ్ఱముల చేతను వారణ-ఏనుఁగుల యొక్క ఆధిక్యము చేతను బరిపూర్ణ దిజ్ముఖంబగుచు గురు-భీష్మ-అహిమకరసంతతులు-ద్రోణభీష్మకర్ణులు మొదలుగా వారి సొక్క క్ష్మాభృత్-రాజుల యొక్క పపణఁచెను లంకకు దీప్ర-దీపింపని భా-కాంతిగలవాఁడు. భూవరుండని ముందరి పద్యమునకన్వయము. కడమ సరి

౫౭-ఆ-గీ. పురుషమూర్తితోఁడఁ బ్రోవైన దైన్యంబు। వోలె గానుపించి భూవరుండు
నీకసాధ్య మొకటి లేదన్న యారసి। బెట్టిదంపుగుండె బెదరఁ బాఱె

భా॥ పురుషమూర్తితోడఁ బ్రోవైన-పురుషాకృతియైన, దైన్యంబు పోలెం-అతిఖిన్నుఁడై యనుట, భూవరుండు-దుర్యోధనుఁడు, అనీక-యుద్ధము చేఁ, సాధ్య మొకటి లేదన్ని, గుండె బెదరఁ బాఱెను॥ రా॥ పురుషమూర్తితోడ - పురుషాకారముతోఁ గానుపించి సముద్రుఁడు నేనుమాట, భూవరుండు సంబుద్ధి, నీకు నసాధ్య మొకటి లేదన్ని-గుండె-తనగుండియ, బెదరఁ బాఱెను వ॥ దానం జేసి

౫౮-సీ. ఇదె నీకు శరణు సొచ్చెద శాంతుఁడవు గమ్ము వెదక నీ కెవ్వరు నెదురు లేర। పార్థ దర్పమున నీ పస గానక త్రైదిర్చిన వారిదోషంబు గని మెఫలము। నిరక్కఁ గాపు మరింతు నేను నోయఖండదయా సముద్రుఁడ నాయెడఁ గరుణ। నడవఁ గట్టి పగ లనడఁగించితే నేమి చెప్పన మోఘ వాంఛితుఁడ వగుదు। హరివి గాన నీవు నరవరాత్తుఁడ వేయని। యంత వినయభక్తులతిశయిల్లఁ। బాదపద్మములకుఁ బ్రణుతి గావించిన। నమ్మహాత్ముఁడతని నాదరించె॥ ❖❖❖❖❖❖

రా॥ ఎదురు లేరు, అపార్థమయిన దర్పము చేత, వారిదోషంబు-ఉదకదోషము, అఖండదయా*సంబుద్ధి, నేను సముద్రుండను నాయందు కరుణ నడవ- దయ ప్రవర్తిల్లఁగా, కట్టి పగ అను- క్రూర శత్రువులను అడఁగించితివేని, ఏమి చెప్ప, అమోఘ వాంఛితుఁడ వగుదువు-సిద్ధసంకల్పుండ వగుదువు • ఇంక నా కోరిక లెల్ల సిద్ధించు ననుట, అంతటైన॥ భా॥ అఖండదయాసముద్రుండ-పార్థ*సంబుద్ధులు, అని, యంత- సారథి - ఉత్తరుఁడు, ప్రణుతి గావించిన, అమ్మహాత్ముఁడు - అర్జునుఁడు, ఆదరించెను. కడమ సరి సులభము

౫౯-తే-గీ. తదభిమత పద్ధతిని వారితగణలీల। పెంపు మీఱంగ దక్షిణాభిముఖగమన।
మాచరించె మున్నెట్లట్ల హరివితతని। యంతయైనడపు చునిజావ్యాహ తేచ్ఛ॥

భా॥ వారిత-వారింపఁబడిన, తరణ-యుద్ధమందుఁగల, లీల-విలాసము, పెంపుమీఱఁగా, మున్నెట్లట్ల - మునుపటివలె, నిజావ్యాహతేచ్ఛ చేత, యంతయై-సారథియై, హరి-గుఱ్ఱముల యొక్క, వితతిని నడపుచు, దక్షిణాభిముఖగమన మాచరించెను. ఉత్తరమున నుండి దక్షిణమునకుఁ దిరిగె ననుట॥ రా॥ తత్ - ఆ సముద్రుని యొక్క, అభిమత పద్ధతిని. సేతువు గట్టియనుట, వారి-ఉదకముల యొక్క, తరణ-దాఁటుటయందుఁ గల, లీల, హరివితతిని - వానరసమూహమును - నియంతయై-నియామకుఁడై, నడపుచు, దక్షిణాభిముఖగమన మాచరించెను-లంక మీఁదికి గదలెను

౬౦-సీ. సముచిత సరణి నిట్లు సురవైరాటనగరిమ నశ్లాఘ్యంబు గాఁ గొని కడు। నెఱి నవిర్భవఁగ లంక నిర్ముక్త ధీరత నంద నభిద్యోతితాత్మ సత్త్వ। భావతఁ బరఁగు చుఁ బాండురాజసుతులా తత కీర్తి విభవుండు తద్విభుండు। తీర్ణాతికృచ్ఛ్ర మహార్ణవుండు గవిని వారిత రిపు దర్ప భారులైన। వారి నాప్తులఁ గడు నంత గారవించె। దశపురీ నాయకుండు నిజాస్థానమంట। పమున నలఘు ప్రగల్భ వాక్ప్రటితసత్త్వ। భావ వర్తనులై పేర్చు ప్రథిత బలుల॥ ❖❖❖❖❖❖❖❖❖

రా॥ అనుకూలైగ- దేవతలయందు వైరముగల రాక్షసుల యొక్క, అటనగరిమను- సంచారాధిక్యమును, అశ్లాఘ్యంబు గాఁ గొని- లెక్క సేయక, లంక, నిర్ముక్తధీరత నంద- తల్లడిల్లఁగా, అభిద్యోతిత- ప్రకాశింపుచున్న, పాండు- తెల్లనైన, రాజ- చంద్రుఁడు, సుతుల- లెస్సపోలిక గాఁగల, ఆతత కీర్తి విభవము గలవాఁడు, తద్విభుండు- రాముఁడు, తీర్ణ- దాఁటఁబడిన, అతికృచ్ఛ్ర- మిక్కిలి ఘోరమైన, మహార్ణవము గలవాఁడు, గాను, వినిశరాముఁడు సముద్రము దాఁటెనని వినియనుట, తత్పురీ-ఆ లంక యొక్క, నాయకుఁడు-రావణుఁడు, అలఘు ప్రగల్భవాక్కుల చేతఁ బ్రకటితములైన సత్త్వభావవర్తనలు గలవారై పేర్చునట్టి ప్రథితబలులను, ఆప్తులను గా॥ భా॥ సముచిత సరణి, విరాటనగరి- విరాటుని సంబంధమైన పట్టణమును, అశ్లాఘ్యంబు గాక, లంక - ఎవ్వరు తెలిసినారోయనెడు భయము చేత, నిర్ముక్త- విడువఁబడిన, ధీరత, నంద- ధైర్యము చేత, అందు-ఆ పట్టణమందు, అనభిద్యోతిత- ప్రకాశింపని, ఆత్మసత్త్వ భావతను-తమయొక్క-సత్త్వభావము గలవారౌట చేత, పరఁగుచు, పాండురాజసుతులు- ధర్మరాజాదులు, తద్విభుండు-ఆ పట్టణమునకు రాజైన విరటుఁడు, తీర్ణ-తరిం

బడిన అతిక్రూర-సుహాసము నేత్రశోభ గల వారును గాత్ర వాసిత-మిక్కిలి వాసించుబడిన దిక్కులు గల యీ-సర్వభాగ్యశాలులై సౌభాగ్యాతిశయము గలవారలైనను. భావము-ఇట్లు సిరాటులు నొప్పారు ముసు నిశ్చయము ... గుణకల్యాణ ... నిరుపమానమైన సౌందర్యము కోడనంబుగ బ్రకాశింపని ప్రభావము గలవారై యుండగియుండి పాండురాజసుతులా విరటుండను మహారాజులను సందర్శించిరను మహారాజులకు నొక్కపాణిగ్రహణము నమన్ సంభూషణ కోటల... ప్రగల్భ వాక్యముల చేత ప్రకటిత-ప్రకాశింపఁజేయబడిన ఆత్మ-తమయొక్క సద్భావవర్తనలు గలవారైరి గారవించెను

౬౧-వ. ఇట్లు వివిధసంభావనాసంతోషితస్వాంతులంగా వించి వారికి నవనవప్రాలంబున రెండికి సనసులభమను

౬౨-క. సమరాగమునసూన్వసీతిగావమునవచోగతులనరవరాత్మజుని ప్రసం
గముయితనకన్యనయయా। కీర్తిహితతనయనొసంగననుమతిదలిపెంగాక్

తాత్పర్యము రాక-సమానురాగముగలక్షూనసూన్వసీతి నర-అర్జునుని యొక్క పరాత్మజుని-అభిమన్యుని యొక్క ప్రసంగమయి-ప్రసంగము రాఁగాక నన్యము-ఉత్తరను నయముక్తి- భాగ్యసంగతి చేశ। ని॥ అయంత్య భావ ... విధి-అని-అతనిహితమైనక్షనయ-నీతిగలదానిక్షపను-ఈంగక్ష అనుమతించలిపెంగా. ముందటి పద్యము ...

రాక్షసమర-యుద్ధముయొక్కసంగమనసూన్వసీతిగవరాత్మజుని-రాముని యొక్క ప్రసంగము యుక్క ఆస్య-శత్రువైనక్షనయ-నీతిగల. నీతిపరుడు గను మున నయముక్తి చేతకును హితనయము. సీతనుక్ష ఒసంగను-విభీషణునకు అను-అనైడక్షమతి-బుద్ధి గలవాడని ఫలితముగానని యన్వయము. కడసురీ

౬౩-క. తనదుహితకార్యపక్షవ। ర్తనులగు వారుఁదనకోత్కటతమిగనియింపుల్
దనకారసుభద్రానం। దనవగణోత్సవమునడపఁదగుననిపలుకన్

తాక్ష తనదుహితకార్యపక్షవర్తనులయిన వారునక్షను-లెనైననక్షభద్ర-సుభముక్ష ఆనందము ... వైవాహికోత్సవము-యుద్ధక్రీడక్షనడపఁదగుననిపలుకఁగా*వృద్ధోత్సాహుఁడయ్యెనని ముందరిపద్యమున క్రియ। భావము తనహితకుశ్యఆర్యపక్షవర్తనులగు వారును-ఆ పాండవులునక్షకని-తెలిసిక్షసుభద్రానందన-అభిమన్యుని యొక్క వివాహోత్సవము వివాహము నడపఁదగు ననిక్షపలుక-చెప్పినందువల్ల. కుళకముగను కఁతనకునను మతిదగిర్వంగానని క్రిందటిపద్యమున కునన్వ

౬౪-తే.గీ. తద్విధానంబునవృద్ధోత్సాహుఁడయ్యెఁ। దనయకల్యాణవిధిప్రయత్నమునఁజేసి (యము
రయముతో వారునాత్మీయమయినమిత్ర। బంధుపరివారతతిఁగూర్చి ప్రౌఢిమెఱయ

తాక్షతద్విధానంబునకు-వివాహక్రియకునక్ష వృద్ధోత్సాహుఁడయ్యెను. తత్పురీనాయకుఁడని క్రిందటిపద్యమునఁగర్తృపదముక్ష వారును-పాండవులునుక్షమిత్రబంధుపరివారముల యొక్కక్షతతి-సమూహమునుక్షకూర్చి-పిలిపించి తనయ-కుమారుఁడైనయభిమన్యుని యొక్కక్షకల్యాణవిధినిక్ష అయముతో-శుభముతోక్ష చేసిరి। తాక్ష తద్విధానంబునకు-ఆ యుద్ధక్రియకున్క్షతనయొక్కక్షఅకల్యాణవిధి-మరదృష్టము యొక్కక్షప్రయత్నమునఁజేసివృద్ధోత్సాహుఁడయ్యెను. కడమసులభము

౬౫-వ. అంతఁ బ్రతిపక్షవిజయంబునకును దితసమయంబగుట భావించి రెండికిసని

౬౬-క. అతులితతేజుఁడువైవ। స్వతసంతతి రాజవరుఁడు చతురనయసమా
హృతఘనతరహరికుంజర। శతాంగవిస్ఫూర్తిశోభిసైన్యముతోడన్

తాక్ష వైవస్వతసంతతి-మనువంశమందుఁగలక్షరాజవరుఁడు-రాముఁడునక్షసమాహృత-కూర్పఁబడినక్ష ఘనతర-అత్యధికమైన ... వానర శ్రేష్ఠుల యొక్కక్ష అంగవిస్ఫూర్తిచేతక్షశోభి-ఒప్పుచున్నక్షసైన్యముతోడ. విడియుచున్న ... భావము వైవస్వతసంతతి-ధర్మజుఁడుక్షహరి-గుఱ్ఱముల యొక్కయుక్ష కుంజర-గజముల యొక్క ... శతాంగ-రథముల యొక్కయు ... అని-అట్టి విస్ఫూర్తిచేత. కడమసమము

౬౭ - క. నడచియుపప్లావ్యపురం। బుదగ్గతివనప్రదేశము।బలదళముక్
విడియించితనప్రతాపము। కడునఖిలదిగంచలములఁగ్రమ్ముకొనంగన్

భా॥ నడచి-కదలి॥ ఉపప్లావ్యపురంబు డగ్గరి॥ రా॥ ఉపప్లావ్య-పీడింపఁదగిన॥ పురంబు॥ కృ॥ ఉపప్లావ్య-మట్టుపను త్రిమ గలపురంబు. రెండర్థములను అంకనసుట. కడమసమము వ॥ అమ్మహానుభావుండప్పుడు

౬౮-క. నీతిమయుఁడనకుభూమిజ। నాతతపరివాదభరనిరాతంకాత్మున్
డై తిరుగవిడువకాజికిఁ। గౌతూహలియగువిపక్షుగర్వమువినిరోన్

రా॥ నీతిమయుని-నయమార్గమునకు॥ ఆతత-వ్యాపరించిన॥ పరివాదభర-అపవాదాతిశయమునందు॥ నిరాతంక-భయములేని॥ ఆత్మగలవాఁడై॥ భూమిజను-సీతను॥ తిరుగవిడువక॥ ఆజికి-యుద్ధమునకు॥ కౌతూహలియగు-వేడుకగల॥ విపక్షు-శత్రువైన రావణుని యొక్క॥ గర్వమును వినిరొను॥ భా॥ జనులచే॥ ఆతత-విస్తరింపఁబడిన॥ పరివాద॥ భూమిని విదురుఁగ విడువక॥ విపక్షు-దుర్యోధనుని యొక్క. కడమసమము

౬౯-చ. సదయతఁజేసిహింసలకుఁజాలక యింకనుఘంచిమాటఁదే। ర్చెదననిరాయభారమని
చెందగసంధివిధానచింతనం। గదురుచిరాభివర్ణ్యశమగౌరవకీర్తి జగంబునిండఁగో।
పిదనుతనీతిదక్షుహరివీరవరేణ్యువచోవిచక్షణుల్॥ ❖❖❖❖❖❖❖❖❖❖❖❖

భా॥ సంధివిధాన॥ చింతనను-చింతచేత॥ కమగుసాందేడియనుట॥ చిరాభివర్ణ్యమైనశమగౌరవము చేత॥ కీర్తిజగంబునిండ॥ హరిని-కృష్ణుని॥ రాయభారమని చెను॥ రా॥ చింతనున॥ అంగదుని॥ రుచిరమయినయభివర్ణ్యమైనశమగౌరవము చేతికీర్తి-ఇటువంటి కోపహీయంమనుదయిదలఁచుచున్నాఁడనెడుకీలి॥ హరివీరులలోనవరేణ్యుఁడైన వానిక॥ అని చెను

౭౦-తే.గీ. అతఁడునుచిరగతిక్షాంతివిరాజిమైచని ప్రభు। చరితదుర్ణయవ్యథమానకరిపురజను
లనిశమునుగుందువారింతదనమురాక। కొర్యమెంచియానీతికకరము మెచ్చ

రా॥ అతఁడును-అంగదుఁడును॥ వ్యథన॥ మానక-విడువక॥ అరిపుర-లంకయందున్న॥ జనులు మెచ్చ॥ ఇట్టుననిముందరిక్రియ॥ భా॥ అతఁడును-కృష్ణుఁడును॥ ప్రభుచరితదుర్ణయము చేత॥ వ్యథమాన-వ్యథపడుచున్న॥ కరిపురిమందలిజనులు మెచ్చు. కడమసమము

౭౧ - ఉ. సాధుకృతప్రవేశుఁడయిసాహసవత్తరచిత్తశత్రుడు। ర్యోధనునింద్రజిద్గురు
మహోత్సవాజ్జ్వలవై భవగర్వితున్బలో। త్సేధసముద్ధతుండగువిధింగృతదర్శ
నుఁడైనవానిమా। సాధిరుఁజూచియిట్టనుమహాసభలోజనులందఱున్వినన్॥

భా॥ సాధు-సత్పురుషులచేత॥ కృతప్రవేశుఁడయి॥ సాహసవత్తర-మిక్కిలినుద్ధతములైన॥ చిత్తశత్రువులుగలవాని॥ ఇంద్రజిత్-ఇంద్రుని గెల్చిన॥ గురు-అధికమైన॥ మహ-ఉత్సవములచే నైన॥ ఉజ్జ్వలవైభవము చేత॥ గర్వితుని-గర్వించినవాని॥ బలోత్సేధ-బలౌన్నత్యము చేత॥ ని॥ ఉత్సేధశ్శ్రయశ్చ॥ అని-అ❖ సముద్ధతునిదుర్యోధనునిజూచియిట్టనును॥ రా॥ సాధు-లెస్సగానట్టుగా॥ కృతప్రవేశుఁడయి॥ సాహసవత్తర-మిక్కిలిసాహసవంతమైన॥ చిత్తముగలశత్రువులను॥ దుర్యోధన-పోరశక్యముగాని వాని॥ ఇంద్రజిద్గురుని-రావణుని॥ ఇట్టను. కడమసులభము

౭౨-తే.గీ. శాంతిజయశోభిరాముఁడనంతబలుఁడు। ధర్మసూతియుప్పుడునునీదౌష్ట్యమాత్మ
నెన్ని దొంక్తినిసుఁదేవనన్నుఁబనిచె। పనుమునామాటదుర్మదావేశముడిగి

రా॥ శాంతిజయములచేత॥ శోభి-ఒప్పెడువాఁడు॥ రాముఁడు॥ ధర్మసూతి-ధర్మమునకుఁగారణమైనవాఁడు॥ భా॥ శాంతిజ-శాంతివలనఁబుట్టిన॥ యశః-కీర్తిచేత॥ అభిరాముఁడు॥ ధర్మసూతి-ధర్మజుఁడు. కడమసమము

౭౩-చ. నియతముగాఁగనీపిపుడునిన్నునునీవిభవంబునీమహా। న్వయమునుగాచికోవ
లసిననన్నగుడన్విడుమట్లపిక్రమ। క్రియమయినాయచేనపహరించినభూమిజ

నాపరాహ్న నిశ్చయుఁడవనన్న రేశ్వరుని శాసనమిట్టిదనీకుఁ జెప్పితిన్॥
భా॥ హాయ చేసవహరించిన హూనినిమునుఁడవిడుమువ॥ రాక్షసూమిజను సీతనుక్షనుగుడనిప్పుడుము

౨౪-క. భీమార్జున బాహుబలో। ద్దామత నీ వెఱిఁగినదియ గజ్జయశాలిన్।
దామిక్కిలి శౌర్యోన్నతి। చేమించిన మేటియతనిఁ జెనకి బ్రతికెదే॥

టీ॥ భీమ-భయంకరమైన॥ అరున-కార్తవీర్యార్జునుని యొక్క॥ బాహుబలోద్దామత-భుజబలిమి॥ నీ వెఱిఁగినదియ॥ ఆయనతో యుద్ధము చేసిన వాఁడవు గనుక॥ జజ్జయ-ఆకార్తవీర్యునిజయించుట చేత॥ శాలిన్ - ఒప్పెడు పరశురాముని॥ శౌర్యోన్నతి చే-బలిమి చేత॥ మించిన-జయించిన॥ మేటి రఘుపతి॥ అతనిఁ జెనకి బ్రతికెదే॥ భా॥ భీమ-భీముని యొక్కయు॥ అర్జునుని యొక్కయు॥ బాహుబలోద్దామత-బలిమి॥ నీ వెఱిఁగినదియ॥ ఘోషయాత్రా గోగ్రహణాదులయందు॥ తజ్జయ-ఆభీమార్జునులవల్లనైన జయములచేత॥ శాలిన్-ఒప్పెడువాని॥ తా- తాను॥ మిక్కిలియు శౌర్యోన్నతి చేతను॥ మించిన మేటి-అధికుఁడైన మేటి॥ అతని ధర్మరాజును॥ చెనకి బ్రతికెదే

౨౫-చ. వినుపలుమాటలేలయిల వేలుపుమూకలలోన నేనియు। న్వినుకకుపీఁగఁ బాఱకొక
వీరుఁడు సైఁపగలాఁడె యల్కఁ జూ। పినను లుఁడించుక తసము పేక్షితసంగర కేలి
